# బ్రహ్మాబాబా సమానంగా త్యాగం, తపస్సు మరియు సేవ యొక్క తరంగాలను విశ్వంలో వ్యాపింపచేయండి ..... 18-1-2000

ఈరోజు సమర్ధ బాప్‌దాదా తన యొక్క సమర్ధ పిల్లలను చూస్తున్నారు. ఈరోజు స్మృతి రోజు నుండి సమర్ధ రోజు. ఈరోజు పిల్లలకు సర్వశక్తులను అర్పణ చేసిన రోజు. ప్రపంచంలో అనేకరకాలైన అర్పణలు ఉంటాయి కానీ బ్రహ్మాబాబా శివబాబా ద్వారా లభించిన సర్వశక్తులను పిల్లలకు అర్పణ చేసారు. ఈవిధమైన అలౌకిక అర్పణ మరెవ్వరూ చేయలేరు. శివబాబా, బ్రహ్మాబాబాని సాకారంలో నిమిత్త చేసారు మరియు బ్రహ్మాబాబా పిల్లలకు నిమిత్తభవ! అనే వరదానానిచ్చి అర్పణ చేసారు. ఈ అర్పణ పిల్లలలో సహజంగా శక్తులను అనుభూతి చేయిస్తుంది. పురుషార్ధం ద్వారా శక్తులను పొందటం ఒకటి; కానీ ఇవి పరమాత్మ అర్పించటం ద్వారా లభించే శక్తులు. ఇవి ప్రభువు ఇచ్చినవి, ప్రభువు యొక్క వరదానం. ప్రభువు యొక్క వరదానం నడిపిస్తుంది. వరదానంలో పురుషార్ధం యొక్క శ్రమ ఉండదు కానీ సహజంగా మరియు స్వతహాగా నిమిత్తంగా చేసి నడిపిస్తుంది. ఇప్పుడు ఎదురుగా కొద్దిమందే ఉన్నారు కానీ బాప్‌దాదా ద్వారా, విశేషంగా బ్రహ్మాబాబా ద్వారా విశేష పిల్లలకు ఇవి లభించాయి. మరియు బాప్‌దాదా కూడా చూసారు - ఏ పిల్లలకైతే బాబా అర్పించారో ఆ పిల్లలందరు, (ఆదిరత్నాలు మరియు సేవకి నిమిత్తమైన పిల్లలు) లభించిన దానిని మంచిగా కార్యంలో ఉపయోగించారు. ఆ అర్పణ కారణంగానే ఈరోజు వరకు బ్రాహ్మణపరివారం రోజురోజుకి పెరుగుతున్నారు. పిల్లల విశేషత కారణంగా ఈ వృద్ధి జరగవలసిందే మరియు జరుగుతూ ఉంది కూడా!

నిమిత్తంగా అయినవారు మరియు సహయోగం ఇచ్చేవారు ఇద్దరి యొక్క రెండు విశేషతలను బాగా ఉండటం బాప్‌దాదా చూశారు. మొదటి విశేషత - స్థాపన యొక్క ఆదిరత్నాలు మరియు సేవారత్నాలు ఇద్దరిలో సంఘటన యొక్క ఐక్యత చాలా, చాలా బాగా ఉంది. ఎవరిలో కూడా ఎందుకు, ఏమిటి, ఎలా... అనేవి సంకల్పమాత్రంగా కూడా లేవు. రెండవ విశేషత - ఒకరు చెప్పటం రెండవ వారు అంగీకరించటం. ఈ ఎగ్రస్టా శక్తుల యొక్క అర్పణ విశేషత వాయుమండలంలో ఉంది; అందువలనే నిమిత్తమైన ఆత్మలకు బాబాయే బాబా కనిపిస్తూ ఉండేవారు.

ఇటువంటి సమయంలో బాప్‌దాదా నిమిత్తమైన పిల్లలకు మనస్సుతో ప్రేమనిస్తూ ఉన్నారు. బాబా యొక్క అద్భుతం అనేది సరే కానీ పిల్లల అద్భుతం కూడా తక్కువ కాదు. ఆ సమయం యొక్క సంఘటన మరియు మేమందరం ఒక్కటే అనే ఐక్యతయే ఈనాటికీ సేవను పెంచుతుంది. ఎందుకు? నిమిత్తమైన ఆత్మల పునాది గట్టిగా ఉంది. కనుక బాప్‌దాదా కూడా ఈరోజు పిల్లల యొక్క అద్భుతాన్ని గానం చేస్తున్నారు. పిల్లలు నలువైపుల నుండి ప్రేమ మాలలు వేసారు మరియు బాబా తన పిల్లల అద్భుతం యొక్క గుణగానం చేశారు. ఇంత సమయం నడవాల్సి ఉంటుంది అని అనుకున్నారా? ఎంత సమయం అయిపోయింది? అందరి నోటి నుండి, మనస్సు నుండి ఇప్పుడు నడవాలి, ఇప్పుడు నడవాలి... అనే వస్తుంది కానీ ఇప్పుడు అవ్యక్తరూపం యొక్క సేవ జరగాలి అని బాప్‌దాదాకి తెలుసు. సాకారంలో బ్రహ్మాబాబా ఉన్నప్పుడు ఇంత పెద్ద హాల్ తయారుచేసారా? బాబాకి అతిప్రియమైన డబల్‌విదేశీయులు వచ్చారా? విశేషంగా డబల్‌విదేశీయులకు అవ్యక్తపాలన ద్వారా అవ్యక్తజన్మ లభించవలసింది, ఇంతమంది పిల్లలు

Created by Universal Document Converter

రావలసిందే అందువలనే బ్రహ్మాబాబా కూడా తన సాకారశరీరాన్ని వదలవలసి వచ్చింది. మేము అవ్యక్తపాలనకి పాత్రులం అని డబల్‌విదేశీయులకు నషా ఉందా?

బ్రహ్మాబాబా యొక్క త్యాగం డ్రామాలో విశేషంగా నిర్ణయించబడి ఉంది. ఆది నుండి బ్రహ్మాబాబా యొక్క త్యాగం మరియు పిల్లలైన మీ యొక్క భాగ్యం నిర్ణయించబడి ఉంది. త్యాగంలో అందరికంటే మొదటి నెంబరు ఉదాహరణగా బ్రహ్మాబాబా అయ్యారు. అన్నీ లభిస్తున్నప్పటికీ త్యాగం చేయగలడాన్నే త్యాగం అని అంటారు. సమయానుసారం లేదా సమస్యల అనుసారం త్యాగం చేయడాన్ని శ్రేష్ఠ త్యాగం అని అనరు. ఆది నుండి చూడండి - తనువు, మనస్సు, ధనం, సంబంధాలు సర్వప్రాప్తులు ఉన్నప్పటికీ త్యాగం చేసారు. శరీరాన్ని కూడా త్యాగం చేసారు. అన్ని సాధనాలు ఉన్నప్పటికీ స్వయం పాతవాటిలోనే ఉన్నారు. సాధనాలు ప్రారంభమయినప్పటికీ సాధనలో స్థిరంగా ఉన్నారు. బ్రహ్మాబాబా యొక్క ఈ తపస్సు పిల్లలైన మీ భాగ్యంగా తయారు చేసింది. డ్రామానుసారం త్యాగానికి ఉదాహరణగా బ్రహ్మాబాబాయే నిమిత్తమయ్యారు. మరియు ఈ త్యాగమే సంకల్పశక్తి ద్వారా సేవ చేసే విశేష పాత్రనిచ్చింది. క్రొత్త, క్రొత్త పిల్లలు సంకల్పశక్తి ద్వారా తీవ్ర వృద్ధిని పొందుతూ ఉన్నారు. అయితే బ్రహ్మాబాబా త్యాగం యొక్క కథ విన్నారా! బ్రహ్మా యొక్క తపస్సుకి ఫలం పిల్లలైన మీకు లభిస్తుంది. తపస్సు యొక్క ప్రభావం ఈ మధువన భూమిలో నిండి ఉంది. బ్రహ్మాబాబాతో పాటు పిల్లలు కూడా ఉన్నారు, పిల్లల తపస్సు కూడా ఉంది కానీ నిమిత్తం అని బ్రహ్మాబాబానే అంటారు మధువన తపస్వీ భూమికి ఎవరు వచ్చినా ఇక్కడి వాయుమండలం మరియు తరంగాలు సహజయోగిగా చేసేస్తాయి, యోగం జోడించవలసిన శ్రమ అక్కర్లేదు, సహజంగానే కుదిరిపోతుంది మరియు ఎటువంటి ఆత్మలు వచ్చినా కానీ వారు ఏదోక అనుభవం చేసుకునే వెళ్తారు. జ్ఞానాన్ని అర్థం చేసుకోలేకపోయినా కానీ అలౌకిక ప్రేమ, శాంతిని అనుభవం చేసుకునే వెళ్తారు. ఏదో ఒకదానిని పరివర్తన చేసుకోవాలనే సంకల్పం చేసుకుని వెళ్తారు. బ్రహ్మా మరియు బ్రాహ్మణ పిల్లల తపస్సు యొక్క ప్రభావం ఇది. వెనువెంట సేవ యొక్క విధిలో కూడా రకరకాల సేవలను పిల్లల ద్వారా ప్రత్యక్షంలో చేయించి చూపారు. ఆ విధులనే ఇప్పుడు విస్తారంలోకి తీసుకువస్తున్నారు. బ్రహ్మాబాబా యొక్క త్యాగం, తపస్సు మరియు సేవ యొక్క ఫలం పిల్లలైన మీ అందరికీ ఎలాగైతే లభిస్తుందో అదేవిధంగా ప్రతి ఒక్కరు మీ యొక్క త్యాగం, తపస్సు మరియు సేవ యొక్క తరంగాలను విశ్వంలో వ్యాపింపచేయండి. విజ్ఞాన బలం తన ప్రభావాన్ని ప్రత్యక్షరూపంలో ఎలాగైతే చూపిస్తుందో, విజ్ఞానానికి కూడా రచయిత శాంతిశక్తి కనుక ఇప్పుడు శాంతిశక్తిని ప్రత్యక్షంగా చూపించే సమయం. శాంతిబలాన్ని తీవ్రవేగంతో వ్యాపింపచేయడానికి సాధనం- మనస్సు మరియు బుద్ధి యొక్క ఏకాగ్రత. ఈ ఏకాగ్రత యొక్క అభ్యాసం పెరగాలి. ఏకాగ్రత యొక్క శక్తుల ద్వారానే వాయుమండలాన్ని తయారు చేయగలరు. అలజడి కారణంగా శక్తిశాలి తరంగాలు తయారవ్వటంలేదు.

ఈరోజు బాప్‌దాదా చూస్తున్నారు - ఏకాగ్రతాశక్తి ఇప్పుడు ఎక్కువగా కావాలి. పిల్లలందరికీ ఒకే దృఢసంకల్పం ఉండాలి - ఇప్పుడు మన యొక్క సోదరీసోదరుల దు:ఖం యొక్క సంఘటనలు పరివర్తన అయిపోవాలని మనస్సు నుండి దయ రావాలి. విజ్ఞానశక్తి అలజడిని కలిగించగలుగుతున్నప్పుడు ఇంతమంది బ్రాహ్మణుల శాంతి శక్తి, దయాహృదయ భావన ద్వారా లేదా సంకల్పం ద్వారా అలజడిని పరివర్తన చేయగలమా! చేయాలి మరియు అవ్వవలసిందే కనుక

Created by Universal Document Converter

ఈ విషయంపై విశేష ధ్యాస పెట్టండి. మీరు గ్రేట్, గ్రేట్ గ్రాండ్ ఫాదర్ యొక్క పిల్లలు; ఇవన్నీ మీ శాఖలే, మీ పరివారమే, భక్తులకు మీరే ఇష్టదేవతలు! భక్తులకు మేమే ఇష్టదేవతలం అనే నషా ఉందా? మరయితే భక్తులు అరుస్తున్నారు, మీరు వింటున్నారా! ఓ ఇష్టదేవతలూ! అని వారు పిలుస్తున్నారు అయితే మీరు కేవలం వింటున్నారు అంతేనా, జవాబు ఇవ్వటం లేదా? బాప్‌దాదా చెప్తున్నారు - భక్తులకు ఇష్టదేవతలైన పిల్లలూ! ఇప్పుడు పిలుపు వినండి, జవాబు ఇవ్వండి కేవలం వినటమే కాదు. ఏమి జవాబు ఇస్తారు? పరివర్తన యొక్క వాయుమండలాన్ని తయారు చేయండి. మీ జవాబు వారికి లభించకపోతే వారు కూడా సోమరులు అయిపోతారు. అరుస్తారు మరలా నిశ్శబ్దం అయిపోతారు.

ప్రతి కార్యంలో బ్రహ్మాబాబా యొక్క ఉత్సాహాన్ని అయితే చూసారు కదా! తాళాలు కావాలి అని ఆదిలో ఉత్సాహం ఉండేది. అదేవిధంగా ఇప్పుడు కూడా బ్రహ్మాబాబా, శివబాబాతో చెప్తున్నారు - ఇప్పుడు ఇంటి తలుపుల తాళం ఇవ్వు అని. కానీ వెంట వెళ్ళేవారు కూడా తయారుగా ఉండాలి కదా! ఒంటరిగా ఏమి చేస్తారు! కనుక ఇప్పుడు వెంట వెళ్ళాలి కదా లేక వెనుక వెళ్ళాలా? వెంట వెళ్ళాలి కదా? కనుక బ్రహ్మాబాబా చెప్తున్నారు - బాబా కనుక తాళంచెవి ఇచ్చేస్తే పిల్లలు ఎవరెడీయేనా? అని పిల్లలను అడగండి అని. రెడీగా ఉన్నారా లేక ఎవరెడీగా ఉన్నారా? కేవలం రెడీగా కాదు, ఎవరెడీగా ఉండాలి. త్యాగం, తపస్సు, సేవ మూడు పేపర్స్ తయారయిపోయాయా? బ్రహ్మాబాబా నవ్వుకుంటున్నారు - ప్రేమతో చాలా కన్నీళ్ళు కారుస్తున్నారు; వాటిని ముత్యాలుగా బ్రహ్మాబాబా తన మనస్సులో దాచుకుంటున్నారు కూడా. కానీ అందరు ఎవరెడీగా ఎప్పుడు తయారవుతారు అనే సంకల్పం తప్పక నడుస్తుంది. తారీఖు చెప్పండి! మేము ఎవరెడీ అని మీరు అంటారు కానీ మీతో పాటు ఉన్నవారు కూడా తయారుచేయాలా లేక వారిని వదిలేసి వెళ్ళిపోతారా? బ్రహ్మాబాబా కూడా వదిలేసి వెళ్ళిపోయారు కదా అని మీరంటారు. కానీ ఆయన ఈ రచన రచించాల్సి ఉంది, తీవ్రవృద్ధికి భాద్యుడు బాబా. అయితే అందరు ఎవరెడీయేనా, కాదా? ఒకరు కాదు అందరు ఎవరెడీగా అవ్వాలి. అందరినీ వెంట తీసుకువెళ్ళాలి కదా లేక ఒకొక్కరుగా వెళ్తారా? అందరు ఎవరెడీయేనా? లేక అవుతారా చెప్పండి! తక్కువలో తక్కువ 9 లక్షల మంది వెంట వెళ్ళాలి కదా! లేకపోతే రాజ్యం ఎవరిపై చేస్తారు? మీ పై మీరు రాజ్యం చేస్తారా? కనుక ఎవరెడీగా అవ్వండి మరియు ఎవరెడీగా చేయండి - బ్రహ్మాబాబాకి పిల్లలందరిపై ఉన్న శుభభావన ఇదే.

ఈరోజు వతనంలో కూడా విశేషంగా ఆది రత్నాలు మరియు సేవ యొక్క ఆది రత్నాలు ప్రత్యక్షమయ్యారు. ఎడ్వాన్స్‌పార్టీవారు చెప్తున్నారు - మేము అయితే తయారు అని. ఏ విషయం కోసం తయారుగా ఉన్నారు? వారు అంటున్నారు - ప్రత్యక్షతా నగాఢా మ్రోగిస్తే మేమందరం ప్రత్యక్షమయ్యి కొత్త సృష్టి యొక్క రచనకి నిమిత్తంగా అవుతాము అని. కొత్త సృష్టి యొక్క రచన చేసేవారు రావాలి అని మేము ఆహ్వానిస్తున్నాం. ఇప్పుడు పని అంతా మీపైనే ఆధారపడి ఉంది. నగాఢా మ్రోగించండి. వచ్చేసారు, వచ్చేసారు... అని నగాఢా మ్రోగించండి. నగాఢా మ్రోగించడం వచ్చా? మ్రోగించాలి కదా! తారీఖు తీసుకుని రమ్మని బ్రహ్మాబాబా అంటున్నారు. తారీఖు నిర్ణయించకపోతే పనులు జరగవు అని మీరు కూడా అంటారు కదా. కనుక తారీఖు నిర్ణయించగలరా? మీరే నిర్ణయించండి, ఈరోజే నిర్ణయించండి అని బాబా అంటారు. కాన్ఫరెన్స్

Created by Universal Document Converter

యొక్క తారీఖుని నిర్ణయించారు కదా అలాగే దీని గురించి కూడా కాన్ఫరెన్స్ చేయండి. విదేశీయులు ఏమని భావిస్తున్నారు? తారీఖు నిర్ణయం కాగలదా? నిర్ణయిస్తారా, లేదా? మంచిది. జానకీదాదీ నుండి సలహా తీసుకుని చేయండి.

దేశ విదేశాల యొక్క నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క అతి సమీప, అతి ప్రియ మరియు అతీతమైన పిల్లలు, పిల్లలందరు సంలగ్నతలో నిమగ్నమై లవలీనస్వరూపంలో కూర్చుని ఉన్నట్లు బాప్‌దాదా చూశారు. వింటున్నారు మరియు కలయిక యొక్క ఊయలలో ఊగుతున్నారు. దూరంగా లేరు, నయనాల ఎదురుగా కూడా కాదు, నయనాలలోనే ఇమిడి ఉన్నారు.

ఇలా సమ్ముఖంలో కలయిక జరుపుకునే వారికి మరియు అవ్యక్తరూపంలో లవలీనమైన పిల్లలకు, సదా బాబా సమానంగా త్యాగం, తపస్సు మరియు సేవ యొక్క ప్రత్యక్షత చూపించే సుపుత్రులకు, సదా ఏకాగ్రతాశక్తి ద్వారా విశ్వపరివర్తన చేసే విశ్వపరివర్తకులకు, సదా బాబా సమానంగా తీవ్రపురుషార్థం ద్వారా ఎగిరేటువంటి డబల్‌లైట్ పిల్లలకు బాప్‌దాదా యొక్క చాలా, చాలా, చాలా ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మనస్సుని స్వచ్ఛంగా, బుద్ధిని స్పష్టంగా ఉంచుకుని డబల్‌లైట్ ఫరిస్తాస్థితినిఅనుభవం చేసుకోండి .... 15-2-2000

ఈరోజు బాప్‌దాదా తన యొక్క స్వరాజ్యాధికారి పిల్లలను చూస్తున్నారు. స్వరాజ్యం అనేది బ్రాహ్మణజీవితం యొక్క జన్మసిద్ధ అధికారం. బాప్‌దాదా ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మను స్వరాజ్య సింహాసనాధికారిగా చేసారు. స్వరాజ్యాధికారం జన్మతోనే ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మకి లభించింది. స్వరాజ్యస్థితి ఎంతగా తయారవుతుందో అంతగా స్వయంలో లైట్ (ప్రకాశం) మరియు మైట్ (శక్తి) యొక్క అనుభవం చేసుకుంటారు.

బాప్‌దాదా ప్రతి ఒక్కరి మస్తకంలో లైట్ (ప్రకాశ) కిరీటాన్ని చూస్తున్నారు. స్వయంగా ఎంతగా మైట్ ధారణ చేస్తారో అంతగానే నెంబర్‌వారీగా లైట్‌కిరీటం మెరుస్తూ ఉంటుంది. బాప్‌దాదా పిల్లలందరికీ సర్వశక్తులను అధికార రూపంలో ఇచ్చారు. ప్రతి ఒక్కరు మాస్టర్ సర్వశక్తివంతులే కానీ ధారణ చేయటంలో నెంబర్‌వారీగా అయిపోయారు. బాప్‌దాదా చూసారు - సర్వశక్తుల జ్ఞానం కూడా అందరిలో ఉంది, ధారణ కూడా ఉంది కానీ ఒక విషయంలో తేడా వచ్చేస్తుంది. ఏ బ్రాహ్మణాత్మనైనా అడిగినా ఒక్కొక్కశక్తి గురించి చాలా మంచిగా వర్ణన చేస్తారు, ప్రాప్తి గురించి కూడా చాలా బాగా వర్ణన చేస్తారు. కానీ తేడా ఏమిటంటే సమయానికి ఏ శక్తి అవసరమో ఆ సమయానికి ఆ శక్తిని కార్యంలో ఉపయోగించలేకపోతున్నారు. సమయం అయిపోయిన తర్వాత ఆ సమయంలో ఈ శక్తి అవసరం అని అనుకుంటున్నారు. బాప్‌దాదా పిల్లలకు చెప్తారు - సర్వశక్తుల వారసత్వం ఎంత శక్తిశాలి అంటే ఏ సమస్య మీ ముందు నిలవలేదు, సమస్య ముక్తులుగా కాగలరు. కేవలం సర్వశక్తులను ప్రత్యక్షంగా స్మృతిలో ఉంచుకోండి మరియు సమయానికి కార్యంలో

Created by Universal Document Converter

ఉపయోగించండి. దీనికొరకు మీ బుద్ధి లైన్‌ని స్పష్టంగా ఉంచుకోండి. బుద్ధి లైన్ ఎంత స్పష్టంగా మరియు స్వచ్ఛంగా ఉంటుందో అంతగా నిర్ణయశక్తి తీవ్రంగా ఉంటుంది కనుక ఏ సమయంలో ఏ శక్తి అవసరమో ఆ శక్తిని కార్యంలో ఉపయోగించగలరు. ఎందుకంటే సమయప్రమాణంగా ప్రతి ఒక బిడ్డను విఘ్నముక్తులుగా, సమస్య ముక్తులుగా, పురుషార్ధంలో శ్రమ ముక్తులుగా చూడాలనుకుంటున్నారు. అందరు తయారవ్వవలసిందే కానీ చాలాకాలం యొక్క ఈ అభ్యాసం అవసరం. బ్రహ్మాబాబా యొక్క విశేషసంస్కారం చూసారు కదా – " తక్షణ దానం – మహాపుణ్యం" . జీవితం యొక్క ప్రారంభం నుండి ప్రతి కార్యంలో తక్షణ దానం చేసారు మరియు తక్షణమే పని కూడా చేసారు. బ్రహ్మాబాబా యొక్క విశేషత – నిర్ణయశక్తి సదా తీవ్రంగా ఉండేది. బాప్‌దాదా ఫలితం చూశారు. అందరినీ వెంట తీసుకువెళ్ళవలసిందే. బాప్‌దాదా వెంట వెళ్ళేవారే కదా! లేక వెనుక వచ్చేవారా? వెంట వెళ్ళాలంటే బ్రహ్మాబాబాను అనుసరించండి. కర్మలో బ్రహ్మాబాబాను అనుసరించండి మరియు స్థితిలో నిరాకారి శివబాబాను అనుసరించాలి. అనుసరించడం వస్తుంది కదా? డబల్ విదేశీయులకు అనుసరించటం వస్తుందా? అనుసరించడం అయితే సహజమే కదా? అనుసరించాల్సినప్పుడు ఇక ఎందుకు, ఏమిటి, ఎలా.... ఇవన్నీ సమాప్తి అయిపోతాయి. ఎందుకు, ఏమిటి, ఎలా .... ఈ మాటలే వ్యర్ధ సంకల్పాలకు ఆధారమవుతాయి, ఇది అందరికీ అనుభవమే కదా! బాబాని అనుసరించటంలో ఈ మాటలన్నీ సమాప్తి అయిపోతాయి. ఎలా అని కాదు ఇలా అని బుద్ధి వెంటనే నిర్ణయిస్తుంది ఇలా చేయి, ఇలా నడు అని. కనుక ఈరోజు బాప్‌దాదా విశేషంగా పిల్లలందరికీ మొదటిసారి వచ్చినవారైనా, పాతవారైనా అందరికీ చేసే సైగ ఏమిటంటే మీ మనస్సును స్వచ్ఛంగా ఉంచుకోండి. చాలామంది మనస్సులో ఇప్పటికీ వ్యర్ధం మరియు అశుభం యొక్క చిన్న, పెద్ద మచ్చలు ఉన్నాయి. దీని కారణంగానే శ్రేష్ట పురుషార్ధం యొక్క తీవ్ర వేగంలో విఘ్నం వస్తుంది. బాప్‌దాదా సదా శ్రీమతం ఇస్తారు – మనస్సులో సదా ప్రతి ఆత్మ పట్ల శుభభావన మరియు శుభకామన ఉంచుకోండి; స్వచ్ఛమైన మనస్సు అంటే ఇదే, అపకారిపై కూడా ఉపకారి వృత్తి కలిగి ఉండటమే స్వచ్ఛమైన మనస్సు. స్వయం గురించి లేదా ఇతరుల గురించి వ్యర్ధసంకల్పాలు వస్తే అది స్వచ్ఛమైన మనస్సు కాదు. స్వచ్ఛమైన మనస్సు మరియు శుభ్రమైన, స్పష్టమైన బుద్ధి ఉండాలి. మీకు మీరు నిర్ణయించుకోండి, పరిశీలించుకోండి, సరిగానే ఉంది, మంచిగానే ఉన్నాను ఇలా పైపైకి పరిశీలించుకోవటం కాదు. ఆలోచించి చూడండి – మనస్సు మరియు బుద్ధి స్పష్టంగా మరియు శ్రేష్టంగా ఉన్నాయా! అప్పుడే డబల్‌లైట్ స్థితి తయారవుతుంది. బాబా సమాన స్థితిని తయారు చేసుకునేటందుకు సహజమైన సాధనం ఇదే. మరియు ఈ అభ్యాసం అంతిమంలో కాదు, చాలాకాలంగా అవసరం. అయితే పరిశీలించుకోవటం వస్తుందా? స్వయాన్ని పరిశీలించుకోవాలి, ఇతరులను పరిశీలించటం కాదు. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా నవ్వు వచ్చే ఒక విషయం చెప్పారు – కొంతమంది పిల్లలకు దూరదృష్టి ఎక్కువగా, దగ్గర దృష్టి తక్కువగా ఉంది! అందువలన ఇతరులను నిర్ణయించటంలో చాలా తెలివైనవారిగా ఉంటున్నారు కానీ స్వయాన్ని పరిశీలించుకోవటంలో బలహీనం అవ్వకూడదు.

బాప్‌దాదా గతంలో కూడా చెప్పారు – నేను బ్రహ్మాకుమారీ లేదా బ్రహ్మాకుమారులం అని ఇప్పుడు పక్కా అయిపోయింది నడుస్తూ, తిరుగుతూ, మేము బ్రహ్మాకుమారీలం, కుమారులం బ్రాహ్మణాత్మలం అని అనుకుంటారు. అదేవిధంగా "నేను ఫరిస్తాను" అనే ఈ స్మృతిని స్వరూప

Created by Universal Document Converter

మరియు సహజ సంస్కారంగా చేసుకోండి. అమృతవేళ లేస్తూనే; నేను ఫరిస్తాను, పరమాత్మ శ్రీమతానుసారం క్రిందకి ఈ సాకార తనువులోకి వచ్చాను, అందరికీ సందేశం ఇవ్వటానికి మరియు శ్రేష్ఠకర్మ చేయడానికి వచ్చాను అని పక్కా చేసుకోండి. కార్యం పూర్తి అవ్వగానే మీ శాంతి స్థితిలో స్థితులైపోండి, ఉన్నత స్థితిలోకి వెళ్ళిపోండి ఒకరినొకరు ఫరిస్తా స్వరూపంలో చూడండి. మీ వృత్తి ఇతరులను కూడా నెమ్మదినెమ్మదిగా ఫరిస్తాగా చేసేస్తుంది. మీ దృష్టి ఇతరులపై కూడా ప్రభావం వేస్తుంది. మేము ఫరిస్తాలము అనేది పక్కాగా ఉందా? పక్కా ఫరిస్తాయేనా? ఫరిస్తా భవ! అనే వరదానం అందరికీ లభించిందా? ఒక సెకనులో ఫరిస్తా అంటే డబల్‌లైట్ అవ్వగలుగుతున్నారా? ఒక సెకనులో అవ్వాలి, ఒక నిమిషంలో లేదా పది సెకనులలో కాదు, ఆలోచించగానే ఒక సెకనులో స్వరూపంగా అయిపోవాలి; ఈవిధమైన అభ్యాసం ఉందా? ఎవరైతే ఒక సెకనులో కాగలరో, రెండు సెకనుల్లో కూడా కాదు, ఒక సెకనులో కాగల వారు ఒక చేతితో చప్పట్లు కొట్టండి. తయారుకాగలరా? మామూలుగా చేయి ఎత్తటం కాదు. డబల్ విదేశీయులు ఎత్తడం లేదు. సమయం పడుతుందా ఏమిటి? మంచిది, ఒక సెకనులో కాదు కానీ కొద్ది సమయం పడుతుంది అనేవారు చేతులు ఎత్తండి! (చాలామంది ఎత్తారు) మంచిది, కానీ అంతిమ ఘడియ యొక్క పేపర్ ఒక్క సెకనులోనే వస్తుంది, అప్పుడేమి చేస్తారు? అకస్మాత్తుగా వస్తుంది మరియు ఒక సెకనులో వస్తుంది. చేయి ఎత్తారు, ఏమీ పర్వాలేదు. అసలైతే అనుభవం చేసుకున్నారు, ఇది కూడా చాలా మంచిది. కానీ ఈ అభ్యాసం చేయవలసిందే. చేయాలి అని అనటం కాదు చేయవలసిందే. ఈ అభ్యాసం చాలా, చాలా, చాలా అవసరం. అయినప్పటికీ బాప్‌దాదా కొంచెం సమయం ఇస్తున్నారు. ఎంత సమయం కావాలి? 2000 సం॥రం వరకు కావాలా? 21వ శతాబ్దంలో అయితే మీరందరు ప్రతిజ్ఞ చేసారు- దండోరా వేస్తాం అని, గుర్తు ఉందా? స్వర్ణిమ ప్రపంచం వస్తుంది లేక ఆవిధమైన వాతావరణం తయారు చేస్తాము అని ప్రతిజ్ఞ చేశారు కదా! ఇంత వరకు అయితే స్వయంపై ధ్యాస పెట్టగల సమయం చాలా ఉంది. ధ్యాస పెట్టుకోగలరు కూడా కాదు, పెట్టుకోవలసిందే. దేహాభిమానంలోకి రావడానికి ఎంత సమయం పడుతుంది? రెండు సెకనులు పడుతుందా? వద్దనుకున్నా కానీ దేహాభిమానంలోకి వచ్చేస్తున్నారు, రావడానికి ఎంత సమయం పడుతుంది? ఒక సెకనా లేక అంత కంటే కూడా తక్కువా? దేహాభిమానంలోకి వచ్చేశాం అనేది కూడా తెలియదు అదేవిధంగా ఏదైనా కానీ, ఏమి చేస్తున్నా కానీ నేను ఆత్మాభిమాని స్థితిలో, శక్తిశాలి స్థితిలో సహజంగా స్థితులు అయిపోయాను అనేది కూడా మీకు తెలియకూడదు. ఫరిస్తాస్థితి కూడా స్వతహాగా ఉండాలి. మీ సంస్కారాన్ని ఫరిస్తాగా ఎంతగా చేసుకుంటారో అంతగా ఆ సంస్కారం స్థితిని కూడా సహజం చేసేస్తుంది.అయితే బాప్‌దాదా ఎంత సమయం తర్వాత అడగాలి! ఎంత సమయం కావాలి. జయంతి (అక్కయ్య) చెప్పండి - ఎంత సమయం కావాలి? విదేశాల తరుపున మీరు చెప్పండి, విదేశీయులకు ఎంత సమయం కావాలి? జానకీ (దాదీ) చెప్పండి, (ఈరోజుకి ఈరోజే అయిపోతుంది, రేపు కాదు అని దాదీ చెప్పారు) ఈరోజుకి ఈరోజే అంటే ఇప్పుడు అందరూ ఫరిస్తా అయిపోయారా? అయిపోతాం అని అనకండి. అయిపోతారు సరే, కానీ ఎప్పుడవుతారు? ఈరోజు బాప్‌దాదా, బ్రహ్మాబాబా యొక్క ఏ సంస్కారం గురించి చెప్పారు - తక్షణ దానం మహాపుణ్యం గురించి చెప్పారు. ప్రతి బిడ్డతో బాప్‌దాదాకి ప్రేమ ఉంది. ఒక్క బిడ్డ కూడా తక్కువగా ఉండకూడదు అని అనుకుంటారు. నెంబర్‌వారీగా ఎందుకు, అందరూ నెంబర్‌వన్ అయిపోతే ఎంత బాగుంటుంది అని అనుకుంటారు. మంచిది.

Created by Universal Document Converter

దేశ, విదేశాలలో నలువైపుల సాకార రూపంలో లేదా సూక్ష్మ రూపంలో కలయిక జరుపుకునే స్వరాజ్యాధికారి ఆత్మలందరికీ, సదా ఈ శ్రేష్ఠ అధికారాన్ని స్వయం యొక్క ముఖం మరియు నడవడిక ద్వారా ప్రత్యక్షం చేసే విశేషాత్మలకు, ప్రతి అడుగులో సదా బాప్‌దాదాని అనుసరించేవారికి, సదా మనస్సుని స్వచ్ఛంగా మరియు బుద్ధిని స్పష్టంగా ఉంచుకునే స్వతహా తీవ్రపురుషార్ధి ఆత్మలకు, సదా వెంట ఉండే మరియు వెంట వెళ్ళే డబల్‌లైట్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## జన్మదినం యొక్క విశేషబహుమతి - శుభభావం మరియు ప్రేమభావాన్నిప్రత్యక్షం చేసి క్రోధం అనే మహాశత్రువుపై విజయీగా అవ్వండి ..... 3-3-2000

ఈరోజు బాప్‌దాదా తన యొక్క జన్మ సహచరులను, వెనువెంట సేవాసహచరులను చూసి సంతోషిస్తున్నారు. ఈరోజు మీ అందరికీ కూడా బాప్‌దాదా యొక్క అలౌకికజన్మ యొక్క, వెనువెంట జన్మ సహచరుల జన్మదినం గురించి సంతోషంగా ఉంది. ఎందుకు? ఈవిధమైన అతీత మరియు ప్రియమైన అలౌకికజన్మ మరెవ్వరికీ ఉండదు. తండ్రి యొక్క జన్మదినం మరియు పిల్లల యొక్క జన్మదినం ఒకటే అనే విషయం ఎప్పుడూ విని ఉండరు. ఇటువంటి అతీత మరియు ప్రియమైన అలౌకిక వజ్రతుల్యమైన జన్మదినాన్ని మీరు ఈరోజు జరుపుకుంటున్నారు. వెనువెంట అందరికీ ఈ అతీత మరియు ప్రియమైనస్థితి స్మృతిలో ఉంది - ఈ అలౌకిక జన్మ ఎంత విచిత్రమైనది అంటే స్వయం భగవంతుడైన తండ్రి, పిల్లల యొక్క జన్మదినాన్ని జరుపుతున్నారు. పరమాత్మ తన పిల్లల యొక్క, శ్రేష్ఠాత్మల యొక్క జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. మనల్ని పుట్టించినవాడు భగవంతుడు, పరమాత్మ అని కేవలం అనడానికి మాత్రం అంటారు కానీ దాని గురించి తెలియదు మరియు ఆ స్మృతిలో నడవరు. కానీ మేమందరం పరమాత్మ వంశీయులం, బ్రహ్మావంశీయులం అని అనుభవంతో చెప్తారు. పరమాత్మ మన యొక్క జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. మనం పరమాత్మ యొక్క జన్మదినాన్ని జరుపుకుంటున్నాము.

ఈరోజు అన్నివైపుల నుండి అందరూ ఇక్కడికి వచ్చారు, ఎందువలన? శుభాకాంక్షలు ఇవ్వడానికి మరియు శుశుభాకాంక్షలు తీసుకోవడానికి. కనుక బాప్‌దాదా విశేషంగా తన జన్మ సహచరులకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. సేవాసహచరులకు కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. శుభాకాంక్షలతో పాటు పరమ ప్రేమ యొక్క ముత్యాలు, వజ్రాలు, రత్నాల వర్షాన్ని కురిపిస్తున్నారు. ప్రేమ యొక్క ముత్యాలు చూసారు కదా! తెలుసు కదా? బంగారు పుష్పాల వర్షాన్ని అందరూ కురిపిస్తారు కానీ బాప్‌దాదా మీ అందరికీ పరమప్రేమ, అలౌకిక స్నేహం యొక్క ముత్యాల వర్షాన్ని కురిపిస్తున్నారు. కేవలం శుభాకాంక్షలే కాదు, కోటానుకోట్ల రెట్లు మనస్పూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. మీరందరు కూడా మనస్సుతో శుభాకాంక్షలు ఇస్తున్నారు కదా అవి కూడా బాబా దగ్గరికి చేరుకుంటున్నాయి. ఈరోజు జరుపుకునే రోజు, శుభాకాంక్షల రోజు. జరుపుకునే సమయంలో

Created by Universal Document Converter

ఏమి చేస్తారు? బ్యాండ్ మ్రోగిస్తారు కదా. బాప్‌దాదా పిల్లలందరి మనస్సు యొక్క సంతోష బాజాలు, పాటలు వింటున్నారు. భక్తులు పిలుస్తూ ఉంటారు, పిల్లలైన మీరు బాబా ప్రేమలో లీనమైపోయారు. లీనం అవ్వటం వస్తుంది కదా? ఇలా లీనం అవ్వటమే సమానంగా తయారుచేస్తుంది.

బాప్‌దాదా పిల్లలను తన నుండి వేరుచేయలేరు. పిల్లలు కూడా వేరవ్వాలి అని అనుకోవటం లేదు కానీ అప్పుడప్పుడు మాయ యొక్క ఆట ఆడటంలో కొద్దిగా దూరం అయిపోతున్నారు. పిల్లలైన మీకు నేను తోడు అని బాప్‌దాదా చెప్తున్నారు కానీ పిల్లలు తుంటరిగా ఉంటారు కదా! పిల్లలు అలా ఉండటంలేదు కానీ మాయ తుంటరిగా తయారుచేసేస్తుంది. కనుక తోడు నుండి వేరు చేస్తుంది. అయినా కానీ బాబా తోడుగా అయ్యి సమీపంగా తీసుకువస్తున్నారు. బాప్‌దాదా పిల్లలందరినీ అడుగుతున్నారు - ప్రతి ఒక్కరు జీవితంలో ఏమి కావాలని కోరుకుంటారు? విదేశీయులు రెండు విషయాలను చాలా ఇష్టపడతారు. ఆ రెండు మాటలు ఏమిటి? చెప్పండి కంపేనియన్ (తోడు) మరియు కంపెనీ (సాంగత్యం) ఈ రెండూ ఇష్టం. ఇష్టమైతే చేయి ఎత్తండి! భారతవాసీయులకు ఇష్టమేనా? తోడు కూడా అవసరం మరియు సాంగత్యం కూడా అవసరం. తోడు లేకుండా ఉండలేరు మరియు సాంగత్యం లేకుండా కూడా ఉండలేరు. మంచిగా ఉన్నారు కదా? టీచర్స్ మంచిగా ఉన్నారా? మీ అందరికీ ఏమి లభించింది? తోడు లభించింది? లభించిందా లేక లేదా? చెప్పండి. (లభించింది) సాంగత్యం లభించిందా? (లభించింది) ఇటువంటి తోడు మరియు సాంగత్యం కల్పమంతటిలో ఎప్పుడైనా లభించిందా? కల్పపూర్వం లభించిందా? బాబా ఎంత మంచి తోడు అంటే ఎప్పుడూ వేరవ్వరు, మీరు ఎంత తుంటరి అయినా కానీ మరలా కూడా తోడుగానే అవుతారు. మరియు మీ మనస్సులో ఉన్న సర్వ ప్రాప్తులను పూరిస్తారు. ఏదైనా అప్రాప్తి ఉందా? అప్రాప్తి లేదు అని మర్యాదాపూర్వకంగా చెప్తున్నారా లేక మనస్సుతో చెప్తున్నారా?

పొందవలసినదంతా పొందాము అని పాడుతున్నారా లేక ఇంకా పొందాలా? పొందేశారా? ఇప్పుడిక పొందవలసినది ఏమీ లేదా లేక కొన్ని కొన్ని ఆశలు మిగిలిపోయాయా? ఆశలన్నీ పూర్తి అయిపోయాయా? ఉండి పోయాయా? ఉండిపోయినవి అని బాప్‌దాదా అంటున్నారు. (బాబాని ప్రత్యక్షం చేయాలనే ఆశ మిగిలిపోయింది) ఇది అయితే బాబా యొక్క ఆశ, బాబా వచ్చారు అనే సందేశం నుండి ఎవరూ వంచితంగా ఉండకూడదు. బాప్‌దాదా యొక్క విశేష ఆశ ఏమిటంటే - మా సదాకాలిక తండ్రి వచ్చారు అని కనీసం అందరికీ తెలియాలి. పిల్లల యొక్క హద్దు యొక్క ఆశలన్నీ పూర్తి అయిపోయాయి, ప్రేమ గురించి ఆశ ఉంది. వేదికపైకి రావాలనే ఆశ ఉందా? (ఇప్పుడైతే బాబా యే స్వయంగా అందరి దగ్గరకి వస్తున్నారు కదా) అంటే ఈ ఆశ కూడా పూర్తయిపోయిందా? అంటే సంతుష్ట ఆత్మలు. శుభాకాంక్షలు, పిల్లలందరు తెలివైనవారు. ఎలాంటి సమయమో అలాంటి స్వరూపం తయారుచేసుకోవాలని తెలుసు. బాప్‌దాదా కూడా డ్రామా యొక్క బంధనలో ఉన్నారు కదా! పిల్లలందరు సమయం అనుసరించి సంతుష్టంగా ఉంటున్నారు మరియు సదా సంతుష్ట మణియై మెరుస్తున్నారు. ఎందుకు? పొందవలసినదంతా పొందాము అని మీరే అంటున్నారు కదా! బ్రహ్మాబాబా యొక్క ఆది అనుభవం యొక్క మాట ఇది. బ్రహ్మాబాబా మాటయే బ్రాహ్మణాత్మలందరి మాట. కనుక బాప్‌దాదా పిల్లలందరికీ రివైజ్ చేయించేది ఏమిటంటే సదా బాబా యొక్క సాంగత్యంలో ఉండండి. బాబా సర్వసంబంధాల యొక్క అనుభవం చేయించారు.

Created by Universal Document Converter

బాబాయే సర్వసంబంధాలు అని కూడా అంటున్నారు. బాబాయే సర్వసంబంధీ అయినప్పుడు ఏవిధమైన సమయమో ఆవిధమైన సంబంధాన్ని కార్యంలో ఎందుకు ఉపయోగించటంలేదు! మరియు ఈ సర్వసంబంధాలే సమయాను సారంగా అనుభవం చేసుకుంటూ ఉంటే తోడు మరియు సాంగత్యం కూడా లభిస్తుంది ఇక ఏ సహాయోగుల వైపు మనస్సు, బుద్ధి వెళ్ళదు. బాప్‌దాదా ఆఫర్ చేస్తున్నారు-సర్వసంబంధాలను ఆఫర్ చేస్తున్నారు కనుక సర్వసంబంధాల సుఖాన్ని పొందండి. సంబంధాలను కార్యంలో ఉపయోగించండి.

బాప్‌దాదా చూస్తున్నారు - కొంతమంది పిల్లలు కొన్ని, కొన్ని సమయాలలో తమని తాము ఒంటరిగా లేదా కొద్దిగా నీరసంగా అనుభవం చేసుకుంటున్నారు. ఇంత శ్రేష్ట సాంగత్యం, తోడు లభిస్తున్నప్పటికీ ఎందుకు ఉపయోగించుకోవటం లేదు? అని బాప్‌దాదాకి దయ వస్తుంది. మరలా ఏమంటున్నారు? ఎందుకు, ఎందుకు అని అంటున్నారు. ఎందుకు అని అనకండి అని బాబా చెప్పారు. ఎందుకు (వై) అనేది అశుభం కనుక ఎగరాలి (ఫ్లై) అనేది శుభం. ఎందుకు, ఎందుకు అని ఎప్పుడూ అనకూడదు, బాబాని తోడుగా చేసుకుని బాబాతో పాటు ఎగరండి. అప్పుడు చాలా మజా వస్తుంది. తోడు మరియు సాంగత్యాన్ని రోజంతటిలో ఉపయోగించుకోండి. ఇటువంటి సాంగత్యం మరలా దొరకుతుందా? బాప్‌దాదా ఇంతవరకు కూడా చెప్తున్నారు -ఒకవేళ మీరు బుద్ధితో మరియు శరీరంతో రెండు రకాలుగా అలసి పోయినప్పటికీ మీ తోడు అయిన బాబా రెండు రకాలుగా కూడా మాలిష్ చేయడానికి తయారుగా ఉంటారు. అప్పుడిక హద్దులోని మనోరంజనం అవసరం ఉండదు, ఇలా ఉపయోగించుకోవటం వస్తుందా? లేక బాబా ఉన్నతోన్నతమైన తండ్రి, టీచర్, సద్గురువు.... ఇలా అనుకుంటున్నారా. ఇవే కాదు, సర్వసంబంధాలు ఉన్నాయి. డబల్ విదేశీయులూ! అర్థమైందా!

మంచిది! అందరూ పుట్టినరోజు జరుపుకోవడానికి వచ్చారు కదా! జరుపుకోవాలి కదా! మంచిది. పుట్టినరోజున ఎవరు పుట్టినరోజు జరుపుకుంటున్నారో వారికి బహుమతి ఇస్తారా, ఇవ్వరా? (ఇస్తాం) ఈరోజు మీరందరు బాబా పుట్టినరోజు జరుపుకోవడానికి వచ్చారు. పేరు శివరాత్రి కనుక విశేషంగా బాబా జన్మదినం జరుపుకోవడానికి వచ్చారు కదా! ఈరోజు జన్మదిన కానుక ఏమి ఇచ్చారు? లేక క్రొవ్వొత్తులు వెలిగించి, కేక్ కట్ చేసి ఇలా జరుపుకుంటారు అంతేనా? ఈరోజు ఏమి బహుమతి ఇచ్చారు? లేక రేపు ఇస్తారా? చిన్నదైనా కానీ, పెద్దదైనా కానీ బహుమతి అయితే ఇస్తారు కదా! అయితే ఏమి ఇచ్చారు? ఆలోచిస్తున్నారు. ఇవ్వాలా? మరి ఇవ్వటానికి తయారేనా? బాప్‌దాదా ఏది చెప్తారో అది ఇస్తారా? లేక మీకు ఇష్టమైనది ఇస్తారా? ఏమి చేస్తారు? (బాప్‌దాదా చెప్పింది ఇస్తాము) చూస్కోండి, కొద్దిగా ధైర్యం పెట్టుకోవలసి ఉంటుంది. ఉందా ధైర్యం? మధువనం వారికి ధైర్యం ఉందా? డబల్ విదేశీయులకి ధైర్యం ఉందా? చేతులైతే చాలా బాగా ఎత్తుతున్నారు. మంచిది శక్తులలో, పాండవులలో ధైర్యం ఉందా? భారతవాసీయులలో ఉందా? చాలా మంచిది. బాబాకి ఇక్కడే శుభాకాంక్షలు లభించాయి. అయితే చెప్పనా, ఇది అయితే కొంచెం ఆలోచించాలి అని అనరు కదా? చేస్తాం, చూస్తాం అనకూడదు. ఎక్కువమందిలో బాప్‌దాదా ఒక విషయాన్ని చూశారు. తక్కువమందిలో కాదు, ఎక్కువమందిలో. ఏమి చూసారు? ఏదైనా పరిస్థితి ఎదురుగా వస్తే ఎక్కువమందిలో ఒకటి, రెండు, మూడు అనగానే క్రోధం యొక్క అంశం, వద్దనుకున్నా కానీ ప్రత్యక్షమైపోతుంది. కొందరిలో క్రోధం మహాభూతం రూపంలో ఉంటుంది,

Created by Universal Document Converter

కొందరిలో ఆవేశం రూపంలో ఉంటుంది, మరికొందరిలో క్రోధం యొక్క మూడవరూపం చిటపటల రూపంలో ఉంటుంది. చిటపటలు అంటే తెలుసా? ఇది కూడా క్రోధం యొక్క అంశమే, కానీ తేలికైనది. ఈ మూడవ రూపం తేలికైనది. మొదట రూపం చాలా తీవ్రంగా, రెండవది కొంచెం తక్కువగా ఉంటుంది. ఈరోజుల్లో అందరి భాష చాలా రాయల్ అయిపోయింది. రాయల్ రూపంలో ఏమంటారు? విషయమే అలాంటిది కనుక ఆవేశం అయితే వస్తుంది. అయితే బాబా ఈరోజు అందరి నుండి ఒక బహుమతి తీసుకోవాలని అనుకుంటున్నారు. క్రోధాన్ని వదిలేయండి కానీ క్రోధం యొక్క అంశం కూడా ఉండకూడదు. క్రోధంలోకి వచ్చి అకళ్యాణం చేస్తున్నారు. ఎందుకంటే క్రోధం అనేది ఇద్దరి మధ్యలో వస్తుంది. ఒక్కరిలోనే రాదు. ఇద్దరి మధ్యలో వస్తుంది కనుక కనిపిస్తుంది. మనస్సులోనైనా ఎవరి పట్ల అయినా కానీ ఈర్ష్య భావం యొక్క అంశం ఉన్నా కానీ ఆ ఆత్మ పట్ల మనస్సులో ఆవేశం తప్పక వస్తుంది. అకళ్యాణానికి కారణం అయిన ఈ విషయం బాప్‌దాదాకి ఇష్టమనిపించటం లేదు. అందువలన క్రోధ భావం అంశమాత్రంగా కూడా ఉత్పన్నం కాకూడదు. ఎలా అయితే కామం మహాశత్రువు అని బ్రహ్మాచర్యవ్రతంపై ధ్యాస పెడుతున్నారో అలాగే క్రోధం కూడా మహాశత్రువు. ప్రేమ భావం, శుభభావం ఉత్పవం అవ్వదు. మరలా మూడ్ ఆఫ్ అయిపోతున్నారు, ఆ ఆత్మ నుండి దూరం అయిపోతారు. ఎదురుగా రారు మరియు మాట్లాడరు, వారి విషయాలను ఖండిస్తూ ఉంటారు, ముందుకి వెళ్ళనివ్వరు. ఇవన్నీ బయటివారికి కూడా తెలిసిపోతాయి. ఈరోజు వీరి ఆరోగ్యం బాగా లేదు అంతే మరేమీ లేదు అని అంటారు కానీ వారికి కూడా తెలిసిపోతాయి. అయితే పుట్టినరోజుకి ఈ బహుమతి ఇవ్వగలరా? ప్రయత్నిస్తాం అనేవారు చేతులు ఎత్తండి! బహుమతి ఇవ్వడానికి ప్రయత్నిస్తాము, ఆలోచిస్తాము అనేవారు చేతులు ఎత్తండి! సత్యమైన మనస్సుకి బాబా రాజీ అవుతారు. (కొంతమంది అన్నయ్యలు, అక్కయ్యలు నిలబడ్డారు) నెమ్మది నెమ్మదిగా లేస్తున్నారు. సత్యం చెప్పినందుకు శుభాకాంక్షలు. ప్రయత్నిస్తాం అని చెప్పిన వారు ప్రయత్నించండి కానీ ఆ ప్రయత్నానికి కూడా ఎంత సమయం కావాలి? ఒక నెల కావాలా? 6 నెలలు కావాలా? ఎంత కావాలి? వదిలేస్తారా లేక వదిలేసే లక్ష్యం లేనేలేదా? ప్రయత్నిస్తాం అని అనినవారు మరలా ఒకసారి లేచి నిల్చోండి! ప్రయత్నించి రెండు మూడు నెలల్లో వదిలేస్తాం అనేవారు కూర్చోండి. 6 నెలలు కావాలి అనేవారు, 6 నెలలు పూర్తిగా పట్టినా కానీ క్రోదాన్ని తగ్గించుకోవాలి, ఈ విషయం వదిలిపెట్టకూడదు. ఎందుకంటే ఇది చాలా అవసరం. క్రోధం ద్వారా అకళ్యాణం జరుగుతుంది, నోటితో మాట్లాడక పోయినా కానీ ముఖం చెప్పేస్తుంది. కనుక ధైర్యం పెట్టుకున్న వారందరిపై బాప్‌దాదా జ్ఞానము, ప్రేమ, సుఖం, శాంతి యొక్క ముత్యాల వర్షం కురిపిస్తున్నారు.

బహుమతి ఇచ్చిన దానికి బదులుగా బాప్‌దాదా మీకు ఇచ్చే విశేష వరదానం ఏమిటంటే ఎప్పుడైనా పొరపాటున లేదా అనుకోకుండా క్రోధం వచ్చేస్తే మనస్సుతో "మధురమైన బాబా" అని అనండి. ధైర్యం ఉన్న పిల్లలకు బాబా నుండి ఎగ్రస్ట్రా సహాయం తప్పకుండా లభిస్తుంది. "మధురమైన బాబా" అని అనాలి. కేవలం బాబా అని అనటం కాదు, మధురమైన బాబా అని అనాలి. అప్పుడు సహాయం తప్పకుండా లభిస్తుంది. ఎందుకంటే లక్ష్యం పెట్టుకున్నారు కదా! కనుక లక్ష్యంతో లక్షణాలు రావలసిందే. మధువనం వారు చేతులు ఎత్తండి! మంచిది! చేయవలసిందే కదా? (అలాగే అవ్వాలి) శుభాకాంక్షలు. చాలా మంచిది! ఈరోజు విశేషంగా మధువనం వారికి

Created by Universal Document Converter

టోలీ ఇస్తాను. చాలా శ్రమ చేస్తున్నారు. క్రోధం గురించి ఇవ్వటంలేదు. చేసే శ్రమ గురించి ఇస్తున్నాను. చేతులెత్తారు కదా అని టోలీ పెట్టడం లేదు, చాలా శ్రమ చేస్తున్నారు కనుక టోలీ ఇస్తున్నాను. సేవ ద్వారా సర్వులనీ సంతుష్టం చేయటంలో మధువనం ఉదాహరణ. అందువలన ఈరోజు నోటిని మధరం చేస్తున్నాను. మీరందరు వారి నోటి యొక్క మధురత చూసి నోటిని మధురంగా చేసుకోవాలి. సంతోషమే కదా! ఈరోజులలో మీరు ప్రోగ్రామ్ తయారు చేస్తున్నారు కదా! (శాంతి సంస్కారం) ఇది కూడా సంస్కారం కదా! మొదటి నెంబర్ సంస్కారం ఇదే. బ్రాహ్మణకులం యొక్క సభ్యత, బాప్‌దాదా చూసారు - దాదీ మీకు బహుమతిగా చిన్న సంచిని ఇస్తారు, దానిపై "తక్కువ మాట్లాడండి, నెమ్మదిగా మాట్లాడండి,మధురంగా మాట్లాడండి." అని వ్రాసి ఉంటుంది. అలాగే ఈరోజు బాప్‌దాదా ఈ బహుమతి ఇస్తున్నారు. చిన్న సంచి ఇవ్వటంలేదు. ఈ మాటను వరదానంగా ఇస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణుల ముఖం మరియు నడవడికలో బ్రాహ్మణ సంస్కారం ప్రత్యక్షం అవ్వాలి. ప్రోగ్రామ్ తయారుచేస్తున్నారు, ఉపన్యాసం చెప్తున్నారు కానీ మొదట స్వయంలో ఈ సభ్యత అవసరం. ప్రతి ఒక్కరు నవ్వుతూ ప్రతి ఒక్కరి సంపర్కంలోకి రావాలి. కొందరితో ఒక విధంగా, కొందరితో ఒకవిధంగా కాదు. ఎవరినో చూసి మీ సంస్కృతిని వదిలేయకండి, జరిగిపోయిన విషయాలు మరచిపోండి. కొత్త సంస్కారాలను, సభ్యతను మీ జీవితంలో చూపించండి. ఇప్పుడు చూపించాలి. సరేనా! (అందరూ అలాగే అని అన్నారు) విదేశం యొక్క టీచర్స్, భారతదేశం యొక్క టీచర్స్ మంచిగా ఉన్నారు కదా! డబల్‌విదేశీయులు మంచిగా ఉన్నారా? ఇది చాలా మంచిది. డబల్‌విదేశీయులు అలాగే అనటంలో చాలా మంచిగా ఉన్నారు. భారత వాసీయులకు అయితే " అలాగే " అని అనటం ఒక మర్యాద. సర్వాత్మలతో అలాగే అని అనండి. మాయను మాత్రం కాదు, కాదు అనండి. మంచిది! అందరు పుట్టినరోజు జరుపుకున్నారా? బహుమతి ఇచ్చారు. బహుమతి తీసుకున్నారు. మంచిది. మీతో పాటు మిగతా ప్రాంతాలలో కూడా సభలు ఉన్నాయి. అక్కడక్కడ చిన్నసభలు, అక్కడక్కడ పెద్ద సభలు; అందరూ వింటున్నారు మరియు చూస్తున్నారు. వారందరికీ కూడా బాప్‌దాదా చెప్తున్నారు - ఈరోజు మీరందరు కూడా బహుమతి ఇచ్చారా లేక లేదా? అందరు అలాగే బాబా అంటున్నారు. దూరంగా కూర్చుని కూడా ఎదురుగా కూర్చుని ఉన్నట్లు వింటున్నారు. ఎందుకంటే సైన్స్ వారు ఇంత శ్రమ చేస్తున్నారు. చాలా శ్రమ చేస్తున్నారు కదా! అందరికంటే ఎక్కువ లాభం బ్రాహ్మణులకు లభించాలి కదా! సంగమయుగం ప్రారంభం అయినప్పటి నుండే ఈ సైన్స్ సాధనాలు కూడా పెరుగుతున్నాయి. సత్యయుగంలో దేవతారూపంలో ఉన్న మీకు ఈ విజ్ఞానం సేవ చేస్తుంది. కానీ సంగమయుగంలో కూడా సైన్స్ సాధనాలు బ్రాహ్మణులైన మీకు లభిస్తున్నాయి. మరియు సేవలో, బాబా ప్రత్యక్షతలో కూడా ఈ సైన్స్ సాధనాలు చాలా విశాలరూపంతో సహయోగి అవుతాయి. అందువలన సైన్స్‌కి నిమిత్తమైన పిల్లలకు కూడా బాప్‌దాదా శ్రమకి శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాప్‌దాదా చూసారు - మధువనంలో దేశ, విదేశాలనుండి చాలా అందమైన కార్డులు, ఉత్తరాలు మరియు కొంతమంది ద్వారా ప్రియస్మృతుల సందేశాన్ని పంపించారు. బాప్‌దాదా వారికి కూడా విశేషమైన ప్రియస్మృతులు మరియు పుట్టినరోజు యొక్క కోటాను - కోటాను - కోటాను - కోటానుకోట్ల రెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. పిల్లలందరు బాప్‌దాదా నయనాల ఎదురుగా వస్తున్నారు. మీరయితే గ్రీటింగ్ కార్డ్ పంపించారు కానీ బాప్‌దాదా అయితే మిమ్మల్ని నయనాలతో చూస్తున్నారు. చాలా స్నేహంతో

Created by Universal Document Converter

పంపిస్తారు కనుక బాప్‌దాదా కూడా అదే స్నేహంతో స్వీకరించారు. కొంతమంది తమ స్థితి గురించి కూడా వ్రాసారు అటువంటి వారికి బాబా చెప్తున్నారు - ఎగరండి మరియు ఎగిరింప చేయండి. ఎగరడం ద్వారా అన్ని విషయాలు కింద ఉండి పోతాయి, మరియు మీరు సదా ఉన్నతన్నత మైన బాబాతో పాటు ఉన్నతంగా ఉంటారు. సెకనులో స్టాప్ చేయాలి మరియు శక్తులు, గుణాల యొక్క స్టాక్ ప్రత్యక్షం చేయండి.

**నలువైపుల ఉన్న సర్వ శ్రేష్ఠ బ్రాహ్మణాత్మలకు, సదా బాబా యొక్క సాంగత్యంలో ఉండే వారికి, బాబాని తోడుగా చేసుకునే స్నేహి ఆత్మలకు, సదా బాబా యొక్క గుణాల సాగరంలో లీనమైపోయే బాప్‌సమాన శ్రేష్టాత్మలకు, సదా సెకనులో బిందువు పెట్టే మాస్టర్ బిందుస్వరూప ఆత్మలకు, బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు చాలా - చాలా శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. నమస్తే అయితే బాప్‌దాదా ప్రతి సమయం ప్రతి బిడ్డకి చేస్తారు అదేవిధంగా ఈరోజు కూడా నమస్తే.**

## నిర్మాణం మరియు నిర్మాణత యొక్క సమానత ద్వారా ఆశీర్వాదాల యొక్క ఖాతా జమ చేసుకోండి ..... 19-3-2000

ఈరోజు బాప్‌దాదా తన యొక్క పవిత్ర మరియు సంతోష హంసల సభలోకి వచ్చారు. నలువైపుల పవిత్రహంసలు కనిపిస్తున్నాయి. పవిత్ర హంసల విశేషతలు అందరికీ బాగా తెలుసు కదా! సదా పవిత్ర, సంతోష హంసలు అంటే స్వచ్ఛమైనవారు మరియు సత్యమైన హృదయం గల వారు. పవిత్రహంసలకు స్వచ్ఛమైన మరియు సత్యమైన హృదయం ఉంటుంది కనుక వారి యొక్క ప్రతి శుభ ఆశ తప్పక పూర్తి అవుతుంది. సదా తృప్తి ఆత్మగా ఉంటారు. శ్రేష్ఠ సంకల్పం చేయగానే పూర్తి అయిపోతుంది. శ్రమించవలసిన అవసరం ఉండదు. ఎందుకు? బాప్‌దాదాకి అందరికంటే ప్రియమైనవారు, అందరి కంటే సమీపమైన వారు ఎవరు అంటే స్వచ్ఛమైన మనస్సు గలవారు. స్వచ్ఛమైన హృదయం గలవారు సదా బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనాధికారిగా ఉంటారు. వారి యొక్క సర్వ శ్రేష్ఠ సంకల్పాలు పూర్తి అవుతాయి కనుక వృత్తిలో, దృష్టిలో, మాటలో, సంబంధ సంపర్కంలో సరళంగా మరియు స్పష్టంగా మరియు అన్నీ సమానంగా కనిపిస్తాయి. సరళతకు గుర్తు ఏమిటంటే హృదయం, బుద్ధి మరియు మాట సమానంగా ఉంటాయి. హృదయంలో ఒకటి, మాటలో ఒకటి ఉండటం సరళతకి గుర్తు కాదు. సరళ స్వభావం గల వారు సదా నిర్మానచిత్‌లుగా, నిరహంకారిగా, నిస్వార్థిగా ఉంటారు. పవిత్ర హంసల యొక్క విశేషత ఏమిటంటే సరళచిత్, సరళ వాణి, సరళ వృత్తి మరియు సరళ దృష్టి.

బాప్‌దాదా ఈ సంవత్సరం పిల్లలందరి నడవడిక మరియు ముఖంలో రెండు విశేషతలను చూడాలనుకుంటున్నారు. ఇప్పుడు ఏమి చేయాలి? అని అందరూ అడుగుతున్నారు కదా! ఈ సీజన్ సమాప్తి అయిపోయిన తర్వాత విశేషంగా ఏమి చేయాలి? ఇక ముందు ఏమి జరగాలి అని

Created by Universal Document Converter

అందరూ అనుకుంటున్నారు కదా! ఎక్కువమంది సేవాక్షేత్రంలో శక్తిననుసరించి చాలా మంచి ప్రగతి చేశారు, ముందుకి వెళ్ళారు. ఈ ఉన్నతి గురించి బాప్‌దాదా శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు – చాలా మంచిది, చాలా మంచిది, చాలా మంచిది. వెనువెంట ఫలితంలో ఒక విషయాన్ని చూశారు, అది ఏమిటో చెప్పనా? టీచర్స్ చెప్పండి – చెప్పనా? డబల్ విదేశీయులూ చెప్పనా? పాండవులూ! చెప్పనా? చేతులెత్తితేనే చెప్తాను లేకపోతే చెప్పను. (అందరూ చేతులెత్తారు) చాలా మంచిది. ఏ ఒక్క విషయాన్ని చూశారు? ఎందుకంటే ఈరోజు వతనంలో బాప్‌దాదాలు ఇద్దరికీ పరస్పరంలో ఆత్మిక సంభాషణ జరిగింది. ఇద్దరూ ఏవిధంగా ఆత్మిక సంభాషణ చేస్తారు? పరస్పరం ఆత్మికంగా ఎలా సంబాషిస్తారు? ఈ ప్రపంచంలో మీరు ఏకపాత్రాభినయం (ఇద్దరి సంభాషణను ఒకరే పలకటం) చేసి చూపిస్తారు కదా, చాలా బాగా చేస్తారు. మీ యొక్క సాకార లోకంలో ఒకే ఆత్మ రెండు పాత్రలను అభినయిస్తుంది. అదేవిధంగా బాప్‌దాదాలు రెండు ఆత్మలు కానీ శరీరం ఒకటే. తేడా ఉంది కదా! ఇది చాలా మజా విషయం.

అయితే ఈరోజు వతనంలో బాప్‌దాదాలకి ఏ విషయం గురించి ఆత్మిక సంభాషణ జరిగింది? బ్రహ్మాబాబాకి ఏ ఉల్లాసం ఉంటుందో మీ అందరికీ తెలుసు. బాగా తెలుసు కదా? త్వరత్వరగా జరిగిపోవాలి అని బ్రహ్మాబాబాకి ఉల్లాసంగా ఉంది. శివబాబా బ్రహ్మాబాబాతో అన్నారు – వినాశనం లేదా పరివర్తన అవ్వడానికి ఒకసారి చప్పట్లు కొట్టడం ద్వారా కూడా కాదు, చిటికె వేస్తే చాలు. కానీ ముందు మీరు 108 మాల కాదు కానీ కనీసం సగం మాలను అయినా తయారు చేసి ఇవ్వండి. అప్పుడు బ్రహ్మాబాబా ఏమి సమాధానం చెప్పి ఉంటారు? చెప్పండి. (తయారవుతూ ఉంది అని చెప్పి ఉంటారు) మంచిది, అంటే సగం మాల కూడా తయారు కాలేదన్నమాట. పూర్తి మాల అనే విషయం వదిలేయండి, సగం మాల అయినా తయారయ్యిందా? (అందరూ నవ్వుతున్నారు) నవ్వుతున్నారంటే ఏదో ఉంది. సగం మాల తయారైపోయింది అనేవారు చేయి ఎత్తండి. తయారైపోయిందా? చాలా తక్కువమంది ఉన్నారు. తయారవుతూ ఉంది అని భావించేవారు చేతులెత్తండి. తయారవుతూ ఉంది అని ఎక్కువమంది అంటున్నారు, తయారైపోయింది అని తక్కువ మంది చెప్తున్నారు. తయారైపోయింది అని చెప్పిన వారందరి పేర్లు రాసివ్వండి అని బాప్‌దాదా అంటున్నారు. మంచి విషయం కదా! ఆ పేర్లను బాప్‌దాదాయే చూస్తారు, మరెవ్వరూ చూడరు, మూసి ఉంచుతారు. ఎందుకంటే ఇటువంటి మంచి ఆశారత్నాలు ఎవరెవరు? అని బాప్‌దాదా చూస్తారు. బాప్‌దాదా కూడా మాల పూర్తి అయిపోవాలనే అనుకుంటున్నారు. కనుక వీరి పేరు అడిగి తీస్కోండి, వీరిని ఫోటో తీయండి అయితే బ్రహ్మాబాబా ఏమి జవాబు ఇచ్చి ఉంటారు? మీరందరు మంచి, మంచి జవాబులు చెప్పారు. బ్రహ్మాబాబా అన్నారు – నీవు చిటికె వేయటమే ఆలస్యం వారు తయారైపోతారు. మంచి విషయమే కదా! అప్పుడు శివబాబా అన్నారు – మంచిది, అయితే మాల అంతా తయారేనా? సగం మాల గురించి అయితే జవాబు చెప్పారు, కానీ నేను అడుగుతున్నది పూర్తి మాల గురించి. దాని కోసం కొంచెం సమయం కావాలని చెప్పారు. ఇలా ఆత్మిక సంభాషణ జరిగింది. కొంచెం సమయం ఎందుకు కావాలి? ఆత్మిక సంభాషణలో ప్రశ్నోత్తరాలే ఉంటాయి కదా! కొంచెం సమయం ఎందుకు కావాలి? సగం మాల తయారవ్వకుండా ఆగిపోవడానికి గల విశేష కారణం ఏమిటి? అప్పుడు బ్రహ్మాబాబా నలువైపుల ఉన్న పిల్లలందరినీ, ప్రతి ప్రదేశాన్ని ప్రత్యక్షం చేసి చూస్తే, మీకు జోన్లు ఉంటాయి కదా, అలా ఒక్కొక్క జోన్ని

Created by Universal Document Converter

చూడలేదు ఎందుకంటే జోన్ అంటే చాలా చాలా పెద్దవి ఉంటాయి కనుక ఒకొక్క పట్టణాన్ని ప్రత్యక్షం చేస్తూ, అందరి ముఖాలను చూస్తూ వెళ్ళారు. అలా చూస్తూ చూస్తూ ఇప్పుడు పిల్లలందరు త్వరత్వరగా ఒక విశేషతను ధారణ చేస్తే మాల తయారైపోతుంది అని బ్రహ్మాబాబా అన్నారు. ఆ విశేషత ఏమిటి? అది ఏమిటంటే సేవను ఎంత ఉన్నతి చేశారో, సేవ చేస్తూ ముందుకి వెళ్ళారో, చాలా మంచిగా ముందుకి వెళ్ళారు కానీ ఒక విషయం యొక్క సమానత తక్కువగా ఉంది. అది ఏమిటంటే నిర్మాణం చేయటంలో మంచిగా ముందుకి వెళ్ళిపోయారు కానీ నిర్మాణంతో పాటు నిర్మానం ఉండాలి. అది నిర్మాణం, ఇది నిర్మానం (గౌరవాన్ని ఆశించకపోవటం) ఒక అక్షరమే తేడా. కానీ నిర్మాణం మరియు నిర్మానం రెండింటి సమానతలో కూడా తేడా ఉంది. సేవా ఉన్నతిలో నిర్మానతకి బదులు అక్కడక్కడ, అప్పుడప్పుడు స్వ అభిమానం కూడా కలిసిపోతుంది. సేవలో ఎంతగా ముందుకి వెళ్తున్నారో అంతగా వృత్తిలో, దృష్టిలో, మాటలో, నడవడికలో నిర్మానత కనిపించాలి. ఈ సమానత ఇప్పుడు చాలా అవసరం. సంబంధ సంపర్కాల వారి నుండి ఏవైతే ఆశీర్వాదాలు లభించాలో అవి ఇప్పటి వరకు లభించలేదు. పురుషార్ధం ఎంతగా చేసినా కానీ, పురుషార్ధం మంచిగా ఉన్నా కానీ పురుషార్ధంతో పాటు ఆశీర్వాదాల ఖాతా జమ అవ్వకపోతే దాత స్థితి, దయా హృదయం యొక్క స్థితి అనుభవం అవ్వవు. కనుక స్వ పురుషార్ధం మరియు వెనువెంట బాప్‌దాదా యొక్క, పరివారంలో చిన్నవారి, పెద్దవారి యొక్క ఆశీర్వాదాలు కూడా లభించాలి. ఆశీర్వాదాలు పొందటం అంటే పుణ్యఖాతాను జమ చేసుకోవటం. దీనికి కూడా అదనపు మార్కులు వస్తాయి. సేవ ఎంతైనా చేయండి, సంలగ్నతతో సేవలో ముందుకి వెళ్ళండి కానీ సేవతో పాటు నిర్మానత మరియు కలుపుగోలు స్వభావం వీటి ద్వారా పుణ్యఖాతాను జమ చేసుకోవటం చాలా చాలా అవసరం. బాప్‌దాదా పిల్లలందరిలో ఈ విశేషతను చూడాలనుకుంటున్నారు. ఆ తర్వాత, నేను చాలా చేశాను, నేను ఇది చేశాను, అది చేశాను కానీ వెనుక నెంబరు ఎందుకు వచ్చింది? అని అనకండి. అందువలన బాప్‌దాదా ముందుగానే సైగ చేస్తున్నారు – వర్తమాన సమయంలో ఈ పుణ్యఖాతాను చాలా చాలా జమ చేస్కోండి. వీరు ఇలాగే ఉంటారు, వీరు మారరు అని అనకండి. ప్రకృతిని మార్చగలుగుతున్నప్పుడు, ప్రకృతిని సర్దుకోగలుగుతున్నప్పుడు బ్రాహ్మణాత్మను సర్దుకోలేరా? వ్యతిరేకతను సర్దుకోండి. నిర్మాణం మరియు నిర్మానం యొక్క సమానత ఇదే. విన్నారా!

చివర్లో హోమ్‌వర్క్ ఇస్తారు కదా, హోమ్‌వర్క్ ఏదొకటి లభిస్తుంది కదా! రాబోయే సీజన్‌కి బాప్‌దాదా వస్తారు కానీ... ఒక షరతు. సాకారపాత్ర కూడా నడిచింది, ఇంత సమయం అవ్యక్త పాత్ర కూడా నడిచింది, ఇంత సమయం అవ్యక్త పాత్ర కూడా నడుస్తుంది అని కలలో కూడా లేదు. కానీ రెండు పాత్రలు డ్రామానుసారం నడిచాయి. ఇప్పుడు ఏదో ఒక షరతు పెట్టాలా, వద్దా! మీ సలహా ఏమిటి? ఇలా నడుస్తూనే ఉంటుందా? ఎందుకు? ఈరోజు వతనంలో ప్రోగ్రామ్ గురించి కూడా అడిగారు. బాప్‌దాదాల యొక్క ఆత్మిక సంభాషణలో ఈ విషయం కూడా వచ్చింది – డ్రామాలో ఈ పాత్ర ఎంత వరకు? ఏదైనా తారీఖు ఉందా? (డెహ్రాడన్ ప్రేమ్ అక్కయ్యతో) ఎప్పటివరకో జాతకం చెప్పండి? ఎప్పటి వరకు అనే ప్రశ్న వచ్చిందిప్పుడు. కానీ... 6 నెలలు అయితే ఉంది కదా! 6 నెలల తరువాతే మరలా సీజన్ ప్రారంభమవుతుంది. కనుక బాప్‌దాదా ఫలితం చూడాలనుకుంటున్నారు. హృదయం స్వచ్ఛంగా ఉండాలి, హృదయంలో ఏవిధమైన

Created by Universal Document Converter

పాత సంస్కారం యొక్క అభిమానం మరియు అవమానం అనుభూతి యొక్క మచ్చ ఉండకూడదు. బాప్‌దాదా దగ్గర కూడా మనస్సు యొక్క చిత్రాలు తీసే యంత్రం ఉంది. ఇక్కడ ఎక్స్‌రేలో స్థూలమైన హృదయం కనిపిస్తుంది కదా! వతనంలో అయితే హృదయం యొక్క చిత్రం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఏరకమైన చిన్న, పెద్ద మచ్చలు, బలహీనత అన్నీ స్పష్టంగా కనిపిస్తాయి. ఈరోజు హోలీ జరుపుకోవడానికి వచ్చారు కదా! చివరి మిలనం కనుక మొదట హోమ్‌వర్క్ ఏమిటో చెప్పాను, కానీ హోలీ యొక్క అర్ధాన్ని ఇతరులకు కూడా చెప్తారు కదా –హోలీ అంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించటం.

హోలీ జరుపుకోవడం అంటే మనస్సులో చిన్న, పెద్ద మచ్చలు ఏవీ ఉండకూడదు. పూర్తి స్వచ్ఛమైన హృదయం ఉండాలి. సర్వ ప్రాప్తి సంపన్నంగా ఉండాలి, బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు – బాప్‌దాదాకి పిల్లలంటే ప్రేమ అందువలన ఒక విషయం మంచిగా అనిపించడం లేదు. అది ఏమిటంటే చాలా శ్రమ చేస్తున్నారు. హృదయం స్వచ్ఛంగా అయిపోతే శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. మీ మనస్సులో మనోభిరాముడు నిండి ఉంటారు మరియు మనోభిరాముని మనస్సులో మీరు నిండి ఉంటారు. హృదయంలో బాబా నిండి ఉన్నారా! సూక్ష్మరూపంలో అయినా, రాయల్ రూపంలో అయినా, పెద్ద రూపంలో అయినా, ఏ రూపంలోను మాయ రాలేదు. స్వప్నమాత్రంగా లేదా సంకల్పమాత్రంగా కూడా మాయ రాలేదు.అప్పుడు శ్రమ ముక్తులు అయిపోతారు కదా! బాప్‌దాదా మనస్సులో కూడా శ్రమ నుండి ముక్తిలవ్వాలి అని కోరుకుంటున్నారు. శ్రమముక్తులే జీవన్ముక్తి స్థితిని అనుభవం చేసుకోగలరు. హోలీ జరుపుకోవడం అంటే శ్రమ నుండి ముక్తులుగా, జీవన్ముక్తి స్థితి యొక్క అనుభూతితో ఉండడం. ఇప్పుడు బాబా మనసా శక్తి ద్వారా సేవని శక్తిశాలీగా చేయాలనుకుంటున్నారు. వాణి ద్వారా సేవ అయితే నడుస్తుంది మరియు నడుస్తూనే ఉంటుంది కానీ దీనిలో సమయం పడుతుంది. సమయం తక్కువగా ఉంది, ఇప్పుడు సేవ ఎక్కువగా ఉంది, ఫలితం మీరందరు చెప్పారు, ఇప్పటి వరకు 108 మాల కూడా తయారు చేయలేకపోయారు. 16000, 9 లక్షలు అయితే చాలా దూరంగా ఉన్నాయి. దీనికొరకు తీవ్రమైన విధి కావాలి, మొదట మీ మనస్సును శ్రేష్టంగా, స్వచ్ఛంగా తయారు చేసుకోండి, ఒక సెకండు కూడా వ్యర్ధంగా వెళ్లకూడదు. ఇప్పటి వరకు ఎక్కువమందిలో వ్యర్ధ సంకల్పాల యొక్క శాతం మిగిలిపోయింది. అశుద్ధత లేదు కానీ వ్యర్ధం ఉంది. అందువలన మనసా సేవ తీవ్ర వేగంగా అవ్వడం లేదు. ఇప్పుడు హోలీ జరుపుకోవడం అంటే మనస్సును వ్యర్ధం నుండి హోలీగా చేసుకోవాలి. హోలీ జరుపుకున్నారా? జరుపుకోవడం అంటే తయారవ్వడం. ప్రపంచం వారు అయితే రకరకాల రంగులతో హోలీ జరుపుకుంటారు. కానీ బాప్‌దాదా పిల్లలందరిపై దివ్య గుణాల యొక్క, దివ్య శక్తుల యొక్క, జ్ఞాన గులాబి యొక్క రంగు వేస్తున్నారు.ఈరోజు వతనం యొక్క మరో సమాచారం కూడా ఉంది. 1.. ఆత్మిక సంభాషణ గురించి చెప్పాను. ఇక 2. మీ యొక్క మంచి, మంచి సేవా సహయోగులు ఎవరైతే ఎడ్వాన్స్ పార్టీలోకి వెళ్లారో వారికి ఈరోజు వతనంలో హోలీ జరుపుకునే రోజు, మీ అందరికీ కూడా ఏదో సందర్భంలో వారు మీకు జ్ఞాపకం వస్తారు కదా! మీ దాదీలు, స్నేహితులు, పాండవుల యొక్క స్మృతి వస్తుంది కదా! ఎడ్వాన్స్ పార్టీ వారి గ్రూప్ చాలా పెద్దది అయిపోయింది.పేర్లు తీస్తే చాలా ఉంటాయి. ఈరోజు వతనంలో అన్ని రకాల ఆత్మలు హోలీ జరుపుకోవడానికి వచ్చారు. అందరు తమ, తమ పురుషార్ధం యొక్క

Created by Universal Document Converter

ప్రాలబ్ధాన్ని అనుసరించి రకరకాల పాత్రలను అభినయిస్తున్నారు. ఎడ్వాన్స్ పార్టీ యొక్క పాత్ర ఇప్పటి వరకు గుప్తంగా ఉంది, వారు ఏమి చేస్తున్నారు? అని మీరు అనుకుంటున్నారు కదా!

సంపూర్ణంగా అయి దివ్య జన్మ ద్వారా కొత్త సృష్టికి నిమిత్తం అవ్వండి అని వారు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నారు. అందరు తమ పాత్రతో ఆనందంగా ఉన్నారు. మేము సంగమయుగం నుండి వచ్చాము అని మాత్రం స్మృతిలేదు. దివ్యత, పవిత్రత, పరమాత్మ యొక్క సంలగ్నత ఉంటుంది కానీ జ్ఞానం పూర్తిగా ప్రత్యక్షంగా ఉండదు. అతీత స్థితిలో ఉంటారు కానీ ఒకవేళ జ్ఞానం కనుక ప్రత్యక్షం అయిపోతే అందరు పరుగు పెట్టుకుని మధువనానికి వచ్చేస్తారు కదా! వీరి పాత్ర అతీతమైనది, జ్ఞానం యొక్క శక్తి ఉంటుంది, శక్తి తక్కువ అవ్వలేదు. నిరంతరం మర్యాదాపూర్వక ఇంటి వాతావరణం, తల్లి, తండ్రుల నుండి సంతుష్టత మరియు స్థూల సాధనాలన్నీ కూడా వారికి ప్రాప్తించాయి. మర్యాదలో చాలా పక్కాగా ఉంటారు. నెంబరువారీగా ఉంటారు కానీ విశేషాత్మలు పక్కాగా ఉన్నారు. మా పూర్వ జన్మ లేదా పునర్జన్మ గొప్పగా ఉండి ఉంటుంది మరియు ఉంటుంది అని అనుకుంటారు. ఎక్కువమంది యొక్క ముఖ కవళికలు కూడా రాయల్ ఫ్యామిలీ యొక్క తృప్తి ఆత్మలుగా, సంపన్న ఆత్మలుగా, హర్షిత ఆత్మలుగా మరియు దివ్య గుణాలతో సంపన్న ఆత్మలుగా కనిపిస్తాయి. ఇదీ వీరి చరిత్ర. కానీ వతనంలో ఏమి జరిగింది? హోలీ ఎలా జరుపుకున్నారు? మీరు చూసే ఉంటారు, హోలీలో రకరకాల రంగులను పళ్లాలతో నింపి ఉంచుతారు. అలాగే వతనంలో కూడా చాలా ప్రకాశవంతమైన రంగుల వజ్రాలు మెరుస్తూ ఉన్నాయి, కానీ అవి బరువుగా లేవు, రంగుపొడిని చేతిలోకి తీసుకుంటే అది తేలిగ్గా ఉంటుంది కదా అదేవిధంగా అనేక రంగురంగుల వజ్రాలు పళ్లాలలో నిండి ఉన్నాయి. వారందరు వచ్చినప్పుడు వతనంలో ఏ స్వరూపంలో ఉంటారో తెలుసా? తేలికైన ప్రకాశమయ శరీరంతో మెరుస్తూ ఉంటారు. బాప్‌దాదా అందరినీ తమ తమ సంగమయుగి శరీరంలోకి ప్రత్యక్షం చేసారు. అలా వారు సంగమయుగి శరీరంలోకి ప్రవేశించగానే ఒకరినొకరు కలుసుకోవటం ప్రారంభించారు. ఎడ్వాన్స్ పార్టీ యొక్క జన్మలోని విషయాలు మరిచిపోయారు, సంగమయుగి విషయాలలోకి వచ్చేసారు. ఇలా పరస్పరం సంగమయుగీ విషయాలు చెప్పుకుంటూ ఉంటే ఎంత సంతోషంలోకి వచ్చేస్తారో తెలుసు కదా! చాలా సంతోషంలో ఒకరికొకరు చర్చించు కుంటున్నారు. వీరు చాలా మజాలోకి వచ్చేసారు, సరే కలుసు కోనివ్వండి అని బాప్‌దాదా చూసి అనుకున్నారు.పరస్పరంలో తమ జీవిత కథలను ఒకరికొకరు చెప్పుకుంటున్నారు. బాబా ఇలా చెప్పారు, బాబా నాకు ఇంత ప్రేమ ఇచ్చారు. శిక్షణ నిచ్చారు, బాబా ఇలా చెప్పారు, ఇలా బాబా – బాబా, బాబా – బాబా.... ఇదే మాట్లాడుకుంటున్నారు. కొంచెం సమయం తర్వాత ఏమైంది? అందరి సంస్కారాల గురించి మీకు తెలుసు కదా? ఈ గ్రూప్‌లో అందరికంటే రమణీయమైన వారు ఎవరు? (దీదీ మరియు చంద్రమణి దాదీ) దీదీ మొదట లేచారు. చంద్రమణి దాదీ యొక్క చేయి పట్టుకున్నారు మరియు రాస్ (నృత్యం) చేయడం ప్రారంభించారు. దీదీ ఇక్కడ ఉండేటప్పుడు నషాలోకి వెళ్ళిపోయే వారు కదా అదేవిధంగా అక్కడ కూడా బాగా నషాగా నాట్యం చేయడం ప్రారంభించారు. మమ్మాని మధ్యలో ఉంచారు, అందరు సర్కిల్‌గా నిలుచున్నారు. ఇలా అందరు కలసి దాగుడుమూతల ఆట ఆడుకున్నారు. వారిని చూసి చూసి బాప్‌దాదా నవ్వుకున్నారు. హోలీ జరుపుకోవడానికి వచ్చారు కనుక ఆడుకుంటారులే అనుకున్నారు. కొంచెం సమయం తర్వాత అందరు బాప్‌దాదా యొక్క చేతులలో ఇమిడిపోయారు.

Created by Universal Document Converter

అందరూ ఒక్కసారిగా లవలీనం అయిపోయారు. తర్వాత బాప్‌దాదా అందరిపై రంగురంగుల వజ్రాలను వేశారు. అవి ఒక పొడివలె ఉన్నాయి కానీ చాలా మెరుపు ఉంది. దానిని బాప్‌దాదా అందరిపై చల్లారు. ప్రకాశమయ శరీరం కదా, దానిపై రకరకాల రంగుల వజ్రాలు పడగానే అందరు అలంకరించబడినట్లు మెరవడం ప్రారంభించారు. ఎరుపు, పసుపు, ఆకుపచ్చ..... ఇలా ఏడు రంగులు ఉంటాయి అని చెప్తారు కదా! అలా ఏడు రంగులూ ఉన్నాయి. అందరు ఎంత మంచిగా మెరుస్తున్నారంటే సత్యయుగంలో కూడా ఇలాంటి దుస్తులు ఉండవు. ఒకరిపై ఒకరు కూడా చల్లుకోవటం కూడా ప్రారంభించారు, రమణీయ అక్కయ్యలు కూడా చాలామంది ఉన్నారు కదా! చాలా, చాలా మజా చేసుకున్నారు. మజా తర్వాత ఏమవుతుంది? బాప్‌దాదా ముందుగానే అందరికీ భోగ్ తినిపించారు, మీరయితే రేపు  భోగ్ చేస్తారు కదా! కానీ బాప్‌దాదా మధువనం యొక్క, సంగమయుగం యొక్క రకరకాలైన భోగ్ ముందుగానే అందరికీ తినిపించారు. మరియు హోలీకి విశేష బోగ్ ఏమిటి? (జిలేబీ) మీరయితే గులాబీ పూలను కూడా పెడతారు కదా! వెరైటీ సంగమయుగీ భోగ్ తినిపించాను, మీ కంటే ముందు వీరికి తినిపించాను, మీకు రేపు లభిస్తుంది, మంచిది! మొత్తానికి చాలా మంచిగా  జరుపుకున్నారు, నాట్యం చేసారు, పాడారు, అందరు కలసి ఓహో బాబా! మధురమైన బాబా!! అని పాటలు పాడారు. నాట్యం  చేసారు, పాడారు, తిన్నారు ఇక చివర్లో  ఏమి ఉంటుంది? శుభాకాంక్షలు మరియు వీడ్కోలు, మీరందరు కూడా జరుపుకున్నారా లేక కేవలం విన్నారా? కానీ మొదట ఫరిస్తా అయ్యి ప్రకాశమయ శరీరం గల వారిగా అవ్వండి. అవ్వగలరా? లేదా? పెద్ద శరీరమా? కాదు కదా!  సెకనులో మెరుస్తూ ఉంటే డబల్‌లైట్ స్వరూపంగా అయిపోండి, అవ్వగలరా? పూర్తి ఫరిస్తాగా అయిపోవాలి, (బాప్‌దాదా అందరిచే డ్రిల్ చేయించారు ) ఇప్పుడు మీపై రకరకాల రంగుల మెరిసే వజ్రాలను సూక్ష్మ శరీరంపై వేసుకోండి. మరియు సదా దివ్యగుణాల యొక్క రంగు, శక్తుల యొక్క రంగు, జ్ఞానం యొక్క రంగులో సదా రంగరించుకోండి. అన్నింటి కంటే ఉన్నతమైన రంగు- బాప్‌దాదా సాంగత్యం యొక్క రంగు, ఈ రంగుని సదా రంగరించుకోండి. ఈవిధంగా అమరంగా అవ్వండి, మంచిది!

ఈవిధంగా దేశవిదేశాలలో ఉన్న ఫరిస్తా స్వరూప పిల్లలకు, సదా స్వచ్ఛమైన హృదయం, ప్రాప్తి సంపన్న పిల్లలకు, సత్యమైన హోలీ జరుపుకోవడం అంటే అర్ధ సహితంగా చిత్రాన్ని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చే పిల్లలకు, సదా నిర్మాణం మరియు నిర్మానం యొక్క సమానత ఉంచుకునే పిల్లలకు, సదా ఆశీర్వాదాల పుణ్యఖాతా జమచేసుకునే పిల్లలకు చాలా, చాలా కోటానుకోట్ల రెట్లు ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

## మనస్సుని సరిగా ఉంచుకునేటందుకు మధ్యమధ్యలో అయిదు సెకనులు అయినా తీసి మనస్సుతో వ్యాయామం చేయండి ... 30-3-2000

ఈరోజు దూరదేశీ బాప్‌దాదా సాకార ప్రపంచంలోని రకరకాల దేశవాసీ పిల్లలను కలుసుకునేందుకు వచ్చారు. బాప్‌దాదా రకరకాల దేశవాసీయులను ఒకే దేశవాసిగా చూస్తున్నారు. ఎవరు, ఎక్కడి నుండి వచ్చినా కానీ అందరు మొదట ఒక దేశం నుండే వచ్చారు కనుక మీ అనాది దేశం స్మృతి ఉంది కదా? ప్రియం అనిపిస్తుంది కదా! బాబాతోపాటు మీ అనాది దేశం కూడా ప్రియంగా అనిపిస్తుంది కదా! బాప్‌దాదా ఈరోజు పిల్లలందరి యొక్క అయిదు స్వరూపాలను చూస్తున్నారు. ఆ పంచ స్వరూపాలు ఏమిటో తెలుసా? తెలుసు కదా! పంచముఖీ బ్రహ్మకి పూజ కూడా జరుగుతుంది కదా? కనుక బాప్‌దాదా పిల్లలందరి యొక్క అయిదు స్వరూపాలను చూస్తున్నారు.

మొదటిది - అనాది జ్యోతిబిందు స్వరూపం. మీ స్వరూపం స్మృతి ఉంది కదా! మర్చిపోవడం లేదు కదా? రెండవది - ఆది దేవతా స్వరూపం, దేవతా స్వరూపంలోకి చేరుకున్నారా? మూడవది - మధ్యలో పూజ్య స్వరూపం, ఇది కూడా స్మృతి ఉందా? మీ అందరికీ పూజ జరుగుతుందా లేక భారతవాసీయులకే జరుగుతుందా? మీకు పూజ జరుగుతుందా? కుమారులు చెప్పండి - మీకు పూజ జరుగుతుందా? మూడవది - పూజ్య స్వరూపం, నాలుగు -సంగమయుగి బ్రాహ్మణ స్వరూపం. మరియు చివర్లో ఫరిస్తా స్వరూపం, ఐదు స్వరూపాలు స్మృతి వచ్చేశాయా? ఒక సెకనులో స్వయంలో అయిదు స్వరూపాలను అనుభవం చేసుకోగలరా? ఒకటి, రెండు. మూడు, నాలుగు, అయిదు.... ఇలా వ్యాయామం చేయగలరా? ఈ ఐదు స్వరూపాలు ఎంత ప్రియమైనవి? ఎప్పుడు కావాలంటే, ఏ స్వరూపంలో కావాలంటే ఆ స్థితిని ఆలోచించగానే అనుభవం చేసుకోవాలి, ఇదే మనస్సు యొక్క ఆత్మిక వ్యాయామం. ఈరోజులలో అందరూ ఏమి చేస్తున్నారు? ఎక్సర్‌సైజ్ చేస్తున్నారు కదా? ఆదిలో మీ ప్రపంచంలో అంటే సత్యయుగంలో నడుస్తూ, తిరుగుతూ వ్యాయామం అయిపోతుంది. నిలబడి వన్, టూ, త్రీ అనే వ్యాయామం అయితే ఉండదు. ఇప్పుడు అంతిమంలో కూడా బాప్‌దాదా మనస్సు యొక్క వ్యాయామాన్ని చేయిస్తున్నారు. స్థూల వ్యాయామం ద్వారా తనువు కూడా చక్కగా ఉంటుంది కదా! అదేవిధంగా నడుస్తూ, తిరుగుతూ మనస్సుతో ఈ వ్యాయామం చేస్తూ ఉండండి. దీనికొరకు సమయం అవసరం లేదు. ఎప్పుడైనా కానీ అయిదు సెకండులు అయితే తీయగలరు కదా? లేదా? అయిదు సెకండుల సమయాన్ని కూడా తీయలేనంత బిజీగా ఎవరైనా ఉన్నారా? ఉన్నారా ఎవరైనా? ఉంటే చేయి ఎత్తండి! ఏమి చేయము, సమయం దొరకటం లేదు అని చెప్పరు కదా? ఇలా అనరు కదా? సమయం లభిస్తుందా? మధ్యమధ్యలో ఈ వ్యాయామాన్ని చేయండి.

ఏ కార్యంలో ఉన్నా అయిదు సెకనులు మనస్సు యొక్క ఈ ఎక్సర్‌సైజ్ చేయండి, అప్పుడు మనస్సు సదా చక్కగా, సరిగ్గా ఉంటుంది. ప్రతి గంటకి అయిదు సెకండులు ఈ వ్యాయామం చేయండి అని బాప్‌దాదా చెప్తున్నారు, చేయగలరా? చేయగలం అని అందరూ అంటున్నారు. గుర్తు ఉంచుకోండి, ఓం శాంతి భవనాన్ని స్మృతి ఉంచుకోండి, మర్చిపోకండి, మనస్సు యొక్క రకరకాల ఫిర్యాదులు ఉంటాయి కదా! మనస్సు నిలబడటం లేదు ఏమి చేయము, మనస్సుని

Created by Universal Document Converter

భారం చేసేసుకుంటున్నారు, మొదట్లో పావు, సేరు... ఇలా కొలతలు ఉండేవి, ఇప్పుడు అవి లేవు, అదేవిధంగా మనస్సుని బారంగా చేసేసుకుంటున్నారు కనుక ఈ ఎక్సర్‌సైజ్ చేస్తూ ఉంటే పూర్తిగా తేలిక అయిపోతారు, అభ్యాసం అయిపోతుంది, బ్రాహ్మణులు అనే మాట గుర్తు రాగానే బ్రాహ్మణ జీవితం యొక్క అనుభవంలోకి వచ్చేయండి. ఫరిస్తా అని అనగానే ఫరిస్తా అయిపోండి. కష్టమా? కాదా? కుమారులు చెప్పండి – కొంచెం కష్టమా? కొద్దిగా కష్టం ఉందా? మీరు ఫరిస్తాయేనా, కాదా? మీరేనా లేక ఇంకొకరా? ఎన్నిసార్లు ఫరిస్తా అయ్యారు? లెక్కలేనన్నిసార్లు అయ్యారా, మీరే అయ్యారా! మంచిది! లెక్కలేనన్నిసార్లు జరిగిన విషయాన్ని మరలా చేయటం కష్టం అనిపిస్తుందా? అప్పుడప్పుడు అనిపిస్తుందా? ఇప్పుడు ఈ అభ్యాసం చేయాలి. ఎక్కడ ఉన్నా కానీ అయిదు సెకనులు మనస్సుని తిప్పండి, చుట్టు తిరగండి. చుట్టు తిరగటం ఇష్ట మనిపిస్తుంది కదా! టీచర్స్ మంచిగా ఉన్నారు కదా? రౌండ్ వేయటం వచ్చు కదా? రౌండ్ వేయండి మరలా కర్మలో నిమగ్నం అయిపోండి. ప్రతి గంట రౌండ్ వేసి మరలా కర్మలో నిమగ్నం అయిపోండి. ఎందుకంటే పని అయితే వదలలేరు కదా! భాధ్యత అయితే నిర్వర్తించాలి కానీ అయిదు సెకనులు, నిమిషాలు కూడా కాదు, సెకనులు కూడా తీయలేరా? తీయగలరా? యునైటెడ్ నేషనల్ ఆఫీస్‌లో తీయగలరా? మాస్టర్ సర్వశక్తివంతులు. మాస్టర్ సర్వశక్తివంతులు చేయలేనిది ఏముంది!

బాప్‌దాదాకి పిల్లల యొక్క ఒక విషయం చూసి మధురాతి మధుర నవ్వు వస్తుంది. ఏ విషయం గురించి? ప్రతిజ్ఞ చేస్తున్నారు, కరపత్రాలు ముద్రిస్తున్నారు, ఉపన్యాసం చెప్తున్నారు, కోర్స్ చెప్తున్నారు. వాటిలో ఏమి చెప్తారు? విశ్వపరివర్తన చేస్తాం అని అందరు చెప్తారు కదా! లేదా? అందరు అంటున్నారా లేక కేవలం ఉపన్యాసం చెప్పేవారే చెప్తున్నారా? ఒకవైపు మేము విశ్వపరివర్తన చేస్తాం, మాస్టర్ సర్వశక్తివంతులం అని చెప్తున్నారు మరియు రెండవవైపు మనస్సు నాది అని అంటున్నారు మనస్సుకి యజమానులు, మాస్టర్ సర్వశక్తివంతులు అయ్యి ఉండి కూడా మరలా కష్టం అంటున్నారంటే నవ్వు రాదా! నవ్వు వస్తుంది కదా! నా మనస్సు అంగీకరించడంలేదు అని ఏ సమయంలో అనుకుంటారో ఆ సమయంలో మీ గురించి మీరు నవ్వుకోండి. మనస్సులో ఏదైనా విషయం వస్తే అది మూడు రకాల రేఖల మాదిరిగా ఉండటం బాప్‌దాదా చూసారు. 1. నీటిపై రేఖ, నీటిపై రేఖ (గీత) గీసి చూసారా? గీత గీయగానే వెంటనే చెరిగిపోతుంది. గీస్తున్నారు కదా! 2. కాగితం పై కానీ, పలక పై కానీ రేఖ గీయటం, మరియు 3. అన్నింటికంటే పెద్ద రేఖ – రాయిపై గీత గీయటం. ఈ గీత చెరగటం చాలా కష్టం. బాప్‌దాదా చూస్తున్నారు – కొన్నిసార్లు పిల్లలు తమ మనస్సులో; రాయిపై గీత వలె పక్కాగా గీసేసుకుంటున్నారు. దానిని చెరుపుతున్నా కానీ చెరగటం లేదు. ఇలాంటి గీత మంచిదేనా? ఇప్పటి నుండి చేయము, ఇప్పటి నుండి జరగదు అని ఎన్ని సార్లు ప్రతిజ్ఞ చేశారు కానీ మరలా మరలా పరవశం అయిపోతున్నారు. అందువలన బాప్‌దాదాకి పిల్లలపై అసహ్యం రావటం లేదు కానీ దయ వస్తుంది. పరవశం అయిపోతున్నారు. వశం అయిన వారిపై దయ వస్తుంది కదా! బాప్‌దాదా ఇలా దయాభావంతో పిల్లలను చూసినప్పుడు డ్రామా యొక్క పరదాపై ఏమి వస్తుంది? ఎప్పటివరకు? అని వస్తుంది. దీనికి సమాధానం మీరే చెప్పండి. ఎప్పటి వరకు? ఎప్పటికి ఇది సమాప్తం అవుతుందో కుమారులు చెప్పగలరా? కుమారులు చాలా ప్లాన్స్ తయారుచేస్తున్నారు కదా? ఎప్పటివరకో చెప్పగలరా? చివరికి ఇది ఎంతవరకు? చెప్పండి! ఎప్పటి వరకో జవాబు చెప్పగలరా? టీచర్లు చెప్పండి?

Created by Universal Document Converter

(సంగమయుగం ఉన్నంతవరకు కొద్దికొద్దిగా ఉంటుంది) సంగమయుగం కూడా ఎప్పటివరకు ఉంటుంది? (ఫరిస్తా అయ్యేంతవరకు ఉంటుంది) అది కూడా ఎప్పటివరకు? (బాబా చెప్పాలి) ఫరిస్తాగా అవ్వాల్సింది మీరా లేక బాబాయా? కనుక దీనికి జవాబు ఆలోచించండి. బాబా అయితే ఇప్పుడే అంటారు, అయితే తయారేనా? సగం మాలలో కూడా చేతులు ఎత్తలేదు.

బాప్‌దాదా సదా పిల్లలను సంపన్న స్వరూపంలో చూడాలని అనుకుంటున్నారు. బాబాయే నా ప్రపంచం అని అంటారు కదా! ఇలా అందరూ అంటారు కదా! మరో ప్రపంచం ఏదైనా ఉందా? బాబాయే ప్రపంచం (సంసారం) అయితే మిగిలింది ఏమిటి? సంస్కారాలను పరివర్తన చేసుకునే విషయం మిగిలి ఉంది. బ్రాహ్మణుల జీవితంలో ఎక్కువగా విఘ్నరూపంగా అయేయది-సంస్కారం. అది మీ సంస్కారం అయినా లేదా ఇతరుల సంస్కారం అయినా కావచ్చు. జ్ఞానం అందరిలో ఉంది, సర్వశక్తులు అందరి దగ్గర ఉన్నాయి కానీ కారణం ఏమిటి? ఏ సమయంలో ఏ శక్తిని కార్యంలో ఉపయోగించాలో ఆ సమయంలో ఆ శక్తి ప్రత్యక్షం అవ్వడానికి బదులు కొంచెంసమయం తర్వాత ప్రత్యక్షం అవుతుంది. ఆ తర్వాత ఇలా అనకుండా ఇలా అంటే బావుండేది, ఇలా చేయకుండా ఇలా చేస్తే బావుండేది అనుకుంటున్నారు.. కానీ గడిచిపోయిన సమయం వెళ్ళిపోతుంది కదా!ఇది సహనశక్తి, ఇది నిర్ణయశక్తి అని ఆలోచిస్తున్నారు కూడా కానీ దానిని ఉపయోగించాలి కదా! కానీ కొద్ది సమయం యొక్క తేడా వచ్చేస్తుంది మరియు మరో విషయం ఏమిటి? ఒకసారి సమయానికి శక్తి కార్యంలోకి రాలేదు మరియు తర్వాత ఇది చేయకూడదు, ఇలా చేయాలి అని అనుభవం చేసుకుంటున్నారు కానీ ఆ తెలివి తర్వాత వస్తుంది. ఆ పొరపాటుని ఒకసారి అనుభవం చేసుకున్న తర్వాత ఇక ముందు కోసం అనుభవీ అయ్యి దానిని మంచిగా అనుభవం చేసుకుని మరలా ఇక రెండవసారి చేయకూడదు. అప్పుడు కూడా ఉన్నతి జరుగుతుంది.ఆ సమయంలో ఇది తప్పు, ఇది ఒప్పు అని అనుభవం అవుతుంది కానీ అదే పొరపాటు మరలా చేయకూడదు. దీనికొరకు మీకు మీరు మంచిగా అనుభవం చేసుకోవాలి.(పశ్చాత్తాపం) దానిలో కూడా అంతగా పూర్తిశాతం పాస్ అవ్వటంలేదు. మాయ చాలా చతురమైనది. మీలో సహనశక్తి లోపంగా ఉంది అనుకోండి ఆ సహనశక్తిని ఉపయోగించ వలసిన విషయమే మీకు వస్తుంది. ఒకసారి మీరు అనుభవం చేసుకున్నారు కానీ రెండవసారి మాయ రూపాన్ని మార్చుకుని ఇంకో రూపంలో మీ దగ్గరికి వస్తుంది. అదే విషయం ఉంటుంది కానీ రూపం మారుతుంది. ఈ రోజుల్లో ప్రపంచంలో పాత వస్తువులకు మెరుగు పెట్టి క్రొత్తవాటి కంటే క్రొత్తగా కనిపించేలా చేస్తున్నారు కదా! అదేవిధంగా మాయ కూడా ఇలా మెరుగు పెట్టుకుని వస్తుంది కానీ ఆ విషయం యొక్క రహస్యం అదే ఉంటుంది. ఒకవేళ మీలో ఈర్ష్య ఉంది అనుకోండి ఆ ఈర్ష్య కూడా రకరకాల రూపాలలో ఉంటుంది. ఒకే రూపంలో ఉండదు. బీజం ఈర్ష్యయే ఉంటుంది కానీ మరో రూపంలో వస్తుంది. అదే రూపంలో రాదు.అప్పుడు మీరు మొదట్లో ఆ విషయము, ఇప్పుడు ఈ విషయము. బీజం అదే కానీ రూపం మారుతుంది అంతే. దీనికొరకు ఏ శక్తి కావాలి? పరిశీలనా శక్తి కావాలి. అందువలనే బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - రెండు విషయాలపై ధ్యాస పెట్టుకోండి 1. సత్యమైన మనస్సు మరియు 2. స్వచ్ఛత. లోపల ఉంచుకోకండి, లోపల పెట్టుకోవడం ద్వారా గాలి బుడగ వలె నిండిపోతుంది, అది చివరికి ఏమౌతుంది? పేలిపోతుంది కదా! కనుక ఆత్మలు ముందు కొద్దిగా సంకోచించినా

Created by Universal Document Converter

కానీ, నన్ను ఏ దృష్టితో చూస్తారో అని కొద్దిగా సిగ్గు అనిపించవచ్చు కానీ సత్యమైన మనస్సుతో, అనుభూతితో (పశ్చాత్తాపం) బాప్‌దాదా ముందు చెప్పండి. పొరపాటు అయిపోయింది అని చెప్పేశాను, అవును నా వలన పొరపాటు జరిగింది, ఇలా ఏదో ఆజ్ఞాపించినట్లు చెప్పటం కాదు. అనుభూతి శక్తితో, సత్యమైన మనస్సుతో బాబాకి చెప్పండి. బుద్ధితో కాదు, మనస్సుతో చెప్పండి. మనస్సుతో బాబా ముందు పశ్చాత్తాప పడితే మనస్సు ఖాళీ అయిపోతుంది, మురికి సమాప్తి అయిపోతుంది. విషయాలు పెద్దవేమీ కాదు, చిన్నవే కానీ మీ మనస్సులో ఇలాంటి చిన్న చిన్న విషయాలు ప్రోగవుతూ ఉంటే వాటితో మీ మనస్సు నిండిపోతుంది. ఇక ఖాళీ ఉండదు కదా! మనస్సు ఖాళీగా లేకపోతే మనోభిరాముడు ఎక్కడ కూర్చుంటారు! కూర్చోవడానికి స్థలం ఉండాలి కదా! కనుక సత్యమైన మనస్సుకి యజమాని రాజీ అవుతారు. నేను ఎలా ఉన్నా, ఏవిధంగా ఉన్నా నీవాడిని అని అంటారు. నెంబర్‌వారీగా ఉండవలసిందే అని బాప్‌దాదాకి కూడా తెలుసు. అందువలన బాప్‌దాదా ఆ దృష్టితో మిమ్మల్ని చూడరు. కానీ సత్యమైన మనస్సు ఉండాలి మరియు రెండవది - బుద్ధి లైన్ సదా క్లియర్‌గా ఉండాలి, లైన్‌లో భంగపాటు ఉండకూడదు, కట్ అవ్వకూడదు. బాప్‌దాదా ఒక్కొక్కసారి అదనపు శక్తినివ్వాలి, ఆశీర్వాదాలు ఇవ్వాలి, సహాయం ఇవ్వాలి అనుకుంటారు కానీ ఒకవేళ లైన్‌లో భంగపాటు ఉంటే అది లభించదు. లైన్ స్పష్టంగా, స్వచ్ఛంగా లేకుండా కట్ అయిపోతూ ఉంటే బాబా నుండి లభించవలసిన ప్రాప్తి లభించదు. కొంత మంది పిల్లలు అంటున్నారు, కొంతమంది అనటం లేదు కానీ అనుకుంటున్నారు - కొన్ని కొన్ని ఆత్మలకు చాలా సహయోగం లభిస్తుంది, బ్రాహ్మణుల సహయోగం కూడా లభిస్తుంది, పెద్దవారి సహయోగం కూడా లభిస్తుంది, బాప్‌దాదా సహయోగం కూడా లభిస్తుంది కానీ మాకు తక్కువ లభిస్తుంది అంటున్నారు. కారణం ఏమిటి? బాబా అయితే దాత, సాగరుడు ఎవరు ఎంత తీసుకోవాలనుకుంటే అంత తీసుకోవచ్చు. బాబా ఖజానాకి తాళం లేదు, కాపలాదారి ఎవరూ లేరు. బాబా అనగానే అన్నీ హాజరైపోతాయి. బాబా అనండి మరియు తీసుకోండి, దాత కదా! దాత కూడా మరియు సాగరుడు కూడా! ఇక ఏమి లోటు ఉంటుంది? కానీ ఈ రెండు విషయాలు ఉండాలి-సత్యమైన మనస్సు, స్వచ్ఛమైన హృదయం. చతురత చూపించకండి, చాలా చతురత చూపిస్తున్నారు. రకరకాల చతురత చూపిస్తున్నారు. కనుక సత్యమైన మనస్సు, స్వచ్ఛమైన హృదయం ఉండాలి మరియు బుద్ధి లైన్ సదా స్పష్టంగా మరియు స్వచ్ఛంగా ఉండాలి. ఈనాటి విజ్ఞాన సాధనాలలో కూడా కొంచెం అయినా డిస్టర్బెన్స్ ఉంటే క్లియర్‌గా పనిచేయవు కదా. కనుక దీనిని తప్పకుండా చేయండి.

మరో విశేష విషయం ఏమిటంటే ఈ సీజన్‌లో ఇది చివరి మిలనం కనుక చెప్తున్నాను. డబల్ విదేశీయులకే కాదు అందరికీ చెప్తున్నాను. చివరి మిలనంలో మీరే ఎదురుగా కూర్చున్నారు కనుక మీకే చెప్పవలసి వస్తుంది. బాప్‌దాదా చూసారు - సంస్కారం అనేది ఎవరిది వారికి ఉంటుంది కానీ ఒక సంస్కారం అందరికీ ఉండాలి. సర్వులకు స్నేహిగా మరియు సర్వ విషయాలలో, సంబంధంలో సఫలత పొందాలంటే, మనసులో విజయీగా మరియు మాటలో మధురత ఇవన్నీ రావాలంటే మీకు సహజ సంస్కారం (ఈజీ నేచర్) ఉండాలి. సోమరితన సంస్కారం ఉండకూడదు. సోమరితనం అనేది వేరే విషయం. సహజ సంస్కారం అంటే ఎటువంటి సమయం, ఎటువంటి వ్యక్తి, ఎటువంటి పరిస్థితియో పరిశీలిస్తూ స్వయాన్ని సహజంగా ఉంచుకోవాలి. సహజ సంస్కారం

Created by Universal Document Converter

అంటే కలుపుగోలు స్వభావం. ఉద్యోగుల వలె అధికారికంగా (అఫీషియల్) ఉండే బిగువు సంస్కారం ఉండకూడదు, అధికారికంగా ఉండటం మంచిదే కానీ అతిగా ఉండకూడదు. సమయాన్ని బట్టి అధికారికంగా ఉండటం అనేది ఒకొక్కసారి గుణంగా లేదా విశేషతగా అనిపించదు. చిన్నవారైనా, పెద్దవారైనా కానీ సమయానికి మిమ్మల్ని మీరు మలుచుకోగలిగి ఉండాలి, కలుపుకోగలిగి ఉండాలి. పెద్దవారితో పెద్దరికంగా, చిన్నవారితో చిన్నవారిగా నడవగలిగి ఉండాలి. మనతో పాటు ఉన్నవారితో కలిసిపోయి నడవగలగాలి, పెద్దవారి పట్ల గౌరవంగా నడవగల్గాలి. ఈ విధంగా మిమ్మల్ని మీరు సహజంగా మలుచుకోగలిగి ఉండాలి. శరీరం కూడా సహజంగా ఉంటే ఎలా కావాలంటే అలా మలుచుకోగలరు, బిగువుగా ఉంటే మలుచుకోలేరు. అలాగని సోమరితనంగా ఉండకూడదు, సహజంగా ఉండాలి. ఎక్కడైనా కానీ సహజంగా అవ్వాలనుకుని సోమరిగా కాకూడదు. బాప్‌దాదా సహజంగా ఉండమని చెప్పారు కదా, అందువలన మేము సహజం అయిపోయాం అని అనకూడదు. సహజ సంస్కారం అంటే ఎటువంటి సమయమో ఆవిధంగా మీ స్వరూపాన్ని తయారు చేసుకోగలిగి ఉండాలి.

సదా స్వయాన్ని బాబా సమానంగా చేసుకునే నలువైపుల వారికి, సదా బాబా యొక్క నయనాలకు, మనస్సుకు, మస్తకానికి సమీపంగా ఉండేవారికి, సదా ఒకే బాబా యొక్క ప్రపంచంలో ఉండేవారికి, సదా ప్రతి అడుగులో బాబాను అనుసరించేవారికి, సదా విజయీలం, విజయీ అవుతాం మరియు విజయీగా ఉంటాము అనే నిశ్చయం మరియు నషాలో ఉండేవారికి, అతి శ్రేష్ట గారభ పిల్లలకు, ప్రియాతి ప్రియమైన పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంపూర్ణత యొక్క సమీపత ద్వారా ప్రత్యక్షత యొక్క శ్రేష్ట సమయాన్ని సమీపంగా తీసుకురండి ..... 11-11-2000

ఈరోజు బాప్‌దాదా తన యొక్క పవిత్రమైన, ఉన్నతమైన, అదృష్టవంతమైన, మధురమైన పిల్లలను చూస్తున్నారు. మొత్తం విశ్వంలో సమయం అనుసరించి పవిత్ర ఆత్మలు వస్తూ ఉన్నారు. మీరు కూడా పవిత్ర ఆత్మలే కానీ శ్రేష్ట ఆత్మలైన మీరు ప్రకృతిజీత్ అయ్యి, ప్రకృతిని కూడా సత్వప్రధానంగా, పవిత్రంగా తయారుచేస్తున్నారు. మీ యొక్క పవిత్రతా శక్తి ప్రకృతిని కూడా సతోప్రధాన పవిత్రంగా తయారు చేస్తుంది. అందువలనే ఆత్మలైన మీ అందరికీ ప్రకృతి యొక్క శరీరం కూడా పవిత్రమైనది ప్రాప్తిస్తుంది. మీ యొక్క పవిత్రతా శక్తి విశ్వంలో జడమైనవాటిని, చైతన్యమైనవాటిని అన్నింటినీ పవిత్రంగా చేస్తుంది. అందువలన మీకు శరీరం కూడా పవిత్రమైనది లభిస్తుంది. ఆత్మ కూడా పవిత్రమైనది, శరీరం కూడా పవిత్రమైనది మరియు ప్రకృతి యొక్క సాధనాలు కూడా సతోప్రధానంగా పావనంగా ఉంటాయి. కనుక విశ్వంలోకెల్లా పవిత్ర ఆత్మలు మీరు. పవిత్రమైనవారేనా? మిమ్మల్ని మీరు విశ్వంలోకెల్లా పవిత్ర ఆత్మలుగా భావిస్తున్నారా? ఉన్నతమైన వారు కూడా. ఎందుకు ఉన్నతమైనవారు? ఎందుకంటే ఉన్నతోన్నతమైన భగవంతుడిని

Created by Universal Document Converter

గ్రహించారు. ఉన్నతోన్నతమైన బాబా ద్వారా ఉన్నతోన్నత ఆత్మలుగా అయ్యారు. సాధారణ వృత్తి, దృష్టి, స్మృతి, కృతి అన్నీ మారిపోయి శ్రేష్ఠ స్మృతి స్వరూపం, శ్రేష్ఠ వృత్తి, శ్రేష్ఠ దృష్టి తయారయ్యాయి. ఎవరినైనా కలుసుకున్నప్పుడు ఏ వృత్తితో కలుసుకుంటున్నారు? సోదరులు అనే వృత్తితో, ఆత్మిక దృష్టితో, కళ్యాణ భావనతో, ప్రభు పరివారం అనే భావంతో కలుసుకుంటున్నారు. కనుక ఉన్నతమైన వారు అయ్యారు కదా? మారిపోయారు కదా! మరియు అదృష్టవంతులుగా ఎవరు తయారుచేశారు? మీ అదృష్ట రేఖను ఏ జ్యోతిష్యులు గీయలేదు; స్వయంగా భాగ్యవిధాత మీ అదృష్ట రేఖను గీసారు. మరియు ఎంత పెద్ద గ్యారంటీ ఇచ్చారు? అదృష్ట రేఖ 21 జన్మలు అవినాశిగా ఉండే గ్యారంటీ తీసుకున్నారు. ఒక జన్మకి కాదు, 21 జన్మలలో ఎప్పుడూ దు:ఖం, అశాంతి యొక్క అనుభూతి ఉండదు, సదా సుఖీగా ఉంటారు. జీవితంలో మూడు విషయాలు అవసరం - ఆరోగ్యం, సంపద మరియు సంతోషం. ఈ మూడూ అందరికీ బాబా ద్వారా వారసత్వ రూపంలో లభించాయి. 21 జన్మలకు గ్యారంటీ ఉంది కదా? అందరు గ్యారంటీ తీసుకున్నారా? వెనుక ఉన్నవారికి గ్యారంటీ లభించిందా? అందరు చేతులు ఎత్తుతున్నారు, చాలా మంచిది, పిల్లలుగా అవ్వటం అంటే తండ్రి ద్వారా వారసత్వం లభించటం. పిల్లలుగా అవ్వలేదా? అవుతున్నారా? పిల్లలుగా అవుతున్నారా లేక అయిపోయారా? పిల్లలుగా అవ్వటం అనేది ఉండదు. జన్మ తీసుకోగానే పిల్లలు అయిపోతారు, జన్మిస్తూనే తండ్రి యొక్క వారసత్వానికి అధికారి అయిపోయారు. బాబా ద్వారా ఇటువంటి శ్రేష్ఠభాగ్యాన్ని ఇప్పుడు పొందారు. మరియు మీరు ధనవంతులు కూడా! మీరు బ్రాహ్మణాత్మలు, క్షత్రియులు కాదు, బ్రాహ్మణులు. బ్రాహ్మణాత్మ నిశ్చయంతో అనుభవం ఏమి చేసుకుంటుందంటే నేను ఫలానా అని కాదు, నేను శ్రేష్ఠాత్మను. ప్రపంచలోకెల్లా ధనవంతమైన ఆత్మను. బ్రాహ్మణులు అంటే విశ్వంలోకెల్లా ధనవంతమైవారు ఎందుకంటే బ్రాహ్మణాత్మకు పరమాత్మ స్మృతి ద్వారా ప్రతి అడుగులో కోటానుకోట్ల సంపాదన అవుతుంది. మరయితే రోజంతటిలో ఎన్ని అడుగులు వేస్తారు? ఆలోచించండి, ప్రతి అడుగులో కోటానుకోట్లు అంటే రోజంతటిలో ఎన్ని కోట్లు అవుతాయి? బాబా ద్వారా ఇటువంటి ఆత్మలుగా తయారయ్యారు. బ్రాహ్మణాత్మనైన నేను ఎవరు? అని స్మృతి ఉండటమే భాగ్యం.

ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి మస్తకంలో మెరిసే భాగ్య సితారను చూస్తున్నారు. మీరు కూడా మీ భాగ్య సితారను చూసుకుంటున్నారా? బాప్‌దాదా పిల్లలను చూసి సంతోషపడతారా లేక పిల్లలు బాబాని చూసి సంతోషపడతారా? ఎవరు సంతోషపడతారు? బాబాయా లేదా పిల్లలా? ఎవరు? (పిల్లలు) బాబా సంతోషపడరా? పిల్లలు బాబాని చూసి సంతోషపడతారు మరియు పిల్లలను చూసి బాబా సంతోషపడతారు. ఇద్దరూ సంతోషపడతారు ఎందుకంటే పరమాత్మ యొక్క ఈ కలయిక, ఈ పరమాత్మ ప్రేమ, ఈ పరమాత్మ వారసత్వం, ఈ పరమాత్మ ప్రాప్తులు ఇప్పుడే లభిస్తాయి అని పిల్లలకు తెలుసు. ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. అవునా?

బాప్‌దాదా ఇప్పుడు కేవలం ఒక విషయం పిల్లలకు రివైజ్ చేయిస్తున్నారు - అది ఏ విషయం అయి ఉంటుంది? అర్థం చేసేసుకున్నారు! బాప్‌దాదా రివైజ్ చేయించేది ఏమిటంటే ఇప్పుడు శ్రేష్ఠ సమయాన్ని సమీపంగా తీసుకురండి. ఇది విశ్వాత్మల పిలుపు. సమీపంగా తీసుకువచ్చేవారు ఎవరు? ఇది విశ్వమంతటి పిలుపు కానీ సమీపంగా తీసుకువచ్చేవారు ఎవరు? మీరేనా లేక మరెవరైనా ఉన్నారా? మీరందరే కదా? [illegible] శ్రేష్ఠ సమయాన్ని సమీపంగా

Created by Universal Document Converter

తీసుకువచ్చేవారు మీరందరేనా? మీరే అయితే చేతులు ఎత్తండి! మంచిది, మరో విషయం కూడా ఉంది, అది కూడా అర్థమైపోయింది అందుకే నవ్వుతున్నారు కదా? మంచిది, దానికి తారీఖు ఏమిటి? తారీఖు నిర్ణయించండి. ఇప్పుడు విదేశీయుల అవకాశం, తారీఖు నిర్ణయించుకున్నారు కదా! ఈ తారీఖు అయితే నిర్ణయించారు. సమయాన్ని సమీపంగా తీసుకురావలసిన ఓ ఆత్మలూ ! దీనికి తారీఖు ఏది? కనిపిస్తుందా? మొదట మీ దృష్టిలోకి వస్తేనే అప్పుడు విశ్వంలోకి వస్తుంది. అమృతవేళ విశ్వం అంతా తిరిగినప్పుడు అన్నింటిని చూసి-చూసి, విని-విని బాప్‌దాదాకి దయ వస్తుంది. ఆనందంలో కూడా ఉన్నారు కానీ ఆనందంతో పాటు అయోమయంలో కూడా ఉన్నారు. కనుక బాప్‌దాదా అడుగుతున్నారు - దాత యొక్క సంతానం అయిన ఓ మాస్టర్ దాతలూ! మాస్టర్ దాతస్థితి యొక్క మీ పాత్రను తీవ్రవేగంతో విశ్వం ముందు ఎప్పుడు ప్రత్యక్షం చేస్తారు? ఇంకా ఇప్పుడు కూడా పరదా లోపల తయారవుతూ ఉన్నారా? తయారీలు చేస్తున్నారా? విశ్వపరివర్తనకు నిమిత్తమైన ఆత్మలూ! ఇప్పుడు విశ్వాత్మలపై దయ చూపించండి. ఇది జరగవలసిందే, నిశ్చితం అయిపోయింది మరియు జరగవలసింది కూడా నిమిత్తాత్మలైన మీ ద్వారానే. కానీ ఇక ఆలస్యం ఏ విషయంలో? బాప్‌దాదా ఈ మహోత్సవాన్ని చూడాలను కుంటున్నారు-ప్రతి ఒక బ్రాహ్మణాత్మ మనస్సులో సంపన్నం మరియు సంపూర్ణత యొక్క జెండా ఎగురుతూ కనిపించాలి. ఎప్పుడైతే ప్రతి బ్రాహ్మణాత్మ మనస్సులో సంపూర్ణత అనే జెండా ఎగురవేస్తారో అప్పుడే విశ్వంలో బాబా ప్రత్యక్షత యొక్క జెండా ఎగురవేస్తారు. ఈ జెండా పండుగని బాప్‌దాదా చూడాలను కుంటున్నారు. శివరాత్రికి శివఅవతరణ యొక్క జెండా ఎగురవేస్తారు కదా అదేవిధంగా ఇప్పుడు శివశక్తి పాండవుల అవతరణ యొక్క సూక్తి పెట్టాలి. శివశక్తులే వెలసెను... అనే పాట పెట్టుకుంటారు కదా! అదేవిధంగా ఇప్పుడు శివునితో పాటు శక్తులు, పాండవులు ప్రత్యక్షమయ్యారు అనే పాట పాడాలి. ఎంత వరకు పరదాలో ఉంటారు? పరదాలో ఉండటం మంచిగా అనిపిస్తుందా? కొద్దికొద్దిగా ఇష్టం అనిపిస్తుందా? వెనుక ఉన్నవారికి పరదా ఇష్టమనిపిస్తుందా? ఇష్టమనిపించటంలేదా? అయితే పరదాను తొలగించేవారు ఎవరు? బాబా తొలగిస్తారా? ఎవరు తొలగిస్తారు? తొలగించేవారు కూడా మీరేనా లేక డ్రామా తొలగిస్తుందా? డ్రామా తొలగిస్తుందా లేక మీరు తొలగిస్తారా? మీరు తొలగించేటట్లు అయితే ఇక ఆలస్యం ఎందుకు? అంటే పరదాలో ఉండటం మంచిగా అనిపిస్తున్నట్లు అర్థమవుతుంది కదా? బాప్‌దాదాకి ఇప్పుడు ఒకే శ్రేష్ఠ ఆశ ఉంది - అందరు ఓహో! ఓహో!! వచ్చేసారు, వచ్చేసారు, వచ్చేసారు అనే పాట పాడాలి. ఇది జరుగుతుందా? చూడండి దాదీలూ! అందరూ జరుగుతుంది అని చెప్తున్నారు కానీ ఎందుకు జరగటంలేదు? కారణం ఏమిటి? అందరూ చెప్పినా కానీ ఎందుకు జరగటం లేదు? (అందరు సంపన్నంగా అవ్వలేదు) ఎందుకు అవ్వలేదు? తారీఖు చెప్పండి. (తారీఖు అయితే బాబా చెప్పాలి) బాప్‌దాదా యొక్క మహామంత్రం జ్ఞాపకం ఉందా? బాప్‌దాదా ఏమి చెప్తారు? ఎప్పుడో కాదు, ఇప్పుడే అంటారు. (అంతిమ తారీఖు మీరే చెప్పండి బాబా అని దాదీజీ అన్నారు) బాప్‌దాదా చెప్పిన తారీఖుకి మిమ్మల్ని మీరు మలుచుకుని తయారైపోతారా? మాట నెరవేరుస్తారా? పాండవులు నెరవేరుస్తారా? పక్కాయేనా? ఒకవేళ తారుమారు చేస్తే ఏమి చేయాలి? (మీరు తారీఖు చెప్తే ఎవరూ తారుమారు చేయరు) శుభాకాంక్షలు, మంచిది. ఇప్పుడు తారీఖు చెప్తున్నాను చూసుకోండి. చూడండి, బాప్‌దాదా దయాహృదయులు కనుక తారీఖు చెప్తున్నారు. ధ్యాసతో వినండి. బాప్‌దాదా పిల్లలందరిపై శ్రేష్ఠ భావన లేదా ఆశ

Created by Universal Document Converter

పెట్టుకుంటున్నారు.–తక్కువలో తక్కువ 6 నెలల్లో, 6 నెలలు ఎప్పటికి పూర్తి అవుతాయి? (మే నెలకి) మే నెలలో నేను,నేను (మై, మై) అనేది సమాప్తం అయిపోవాలి. బాప్‌దాదా మరలా అవకాశం ఇస్తున్నారు – తక్కువలో తక్కువ 6 నెలల్లో అయిపోవాలి. బాప్‌దాదా ఇంతకుముందు కూడా చెప్పారు మరియు ఇంతకు ముందు సీజన్‌లో పని ఇచ్చారు, అదైతే మర్చిపోయి ఉంటారు. తక్కువలో తక్కువ 6 నెలల్లో స్వయాన్ని జీవన్ముక్తస్థితి యొక్క అనుభవంలోకి తీసుకురండి. సత్యయుగీ సృష్టి యొక్క జీవన్ముక్తి కాదు, సంగమయుగి జీవన్ముక్తస్థితి పొందాలి. ఏ రకమైన విఘ్నం, పరిస్థితులు, సాధనాలు, నేను మరియు నాది, దేహాభిమానపు నేను, నాది, సేవలో నేను, నాది వీటన్నింటి ప్రభావం నుండి ముక్తులవ్వాలి. అవి వస్తాయి కానీ మీరు వాటి ప్రభావం నుండి ముక్తిగా ఉండండి. నేనయితే ముక అవ్వాలనుకున్నాను కానీ ఈ విఘ్నం వచ్చేసింది, ఈ విషయం చాలా పెద్దది, చిన్న విషయం అయితే వెళ్ళిపోతుంది, కానీ ఇది చాలా పెద్ద విషయం, ఇది చాలా పెద్ద పరీక్ష, పెద్ద విఘ్నం, పెద్ద పరిస్థితి అని అంటున్నారు. కానీ ఎంత పెద్ద పరిస్థితి అయినా, విఘ్నం అయినా, సాధనాల యొక్క ఆకర్షణ మిమ్మల్ని ఎదుర్కొన్నా; అవి ఎదుర్కొంటాయి, ఈ విషయం ముందుగానే చెప్తున్నాను. అయినా కానీ తక్కువలో తక్కువ 6 నెలలలో 75% ముక్తి అవ్వగలరా! 100% అని బాప్‌దాదా చెప్పటంలేదు. 75% అంటే మూడు వంతులు చేరుకున్నప్పుడు చివరకు చేరుకుంటారు కదా! కనుక 6 నెలల్లో, ఒక నెల కాదు, 6నెలలు అంటే అర్ధసంవత్సరం ఇస్తున్నాను. ఈ తారీఖు నిర్ణయించగలరా? బాబా నీవే నిర్ణయించు అని దాదీలు అన్నారు. దాదీల ఆజ్ఞ అంగీకరించాలి కదా! ఫలితం చూసి బాప్‌దాదా స్వతహాగానే ఆకర్షణలోకి వస్తారు, చెప్పవలసిన అవసరం కూడా ఉండదు. 6 నెలల్లో 75% తయారవ్వాలి. 100% అని చెప్పటంలేదు. దాని కొరకు మరలా సమయం ఇస్తాను. దీనిలో ఎవరెడీ అవ్వాలి. ఎవరెడీ కాదు, 6 నెలల్లో రెడీ అవ్వాలి. ఇష్టమేనా? ఏమౌతుందో తెలియదు అని కొద్దిగా ధైర్యం తక్కువ ఉందా? సింహం కూడా వస్తుంది, పిల్లి కూడా వస్తుంది, అన్నీ వస్తాయి అంటే విఘ్నాలు కూడా వస్తాయి, పరిస్థితులు కూడా వస్తాయి. సాధనాలు కూడా పెరుగుతాయి కానీ సాధనాల ప్రభావం నుండి కూడా ముక్తిగా ఉండాలి. ఇష్టమైతే చేతులు ఎత్తండి! టి.విలో చూపించండి. మంచిగా చేతులు ఎత్తండి! క్రిందికి దించవద్దు. దృశ్యం బావుంది. మంచిది, ముందుగానే శుభాకాంక్షలు.

మేము చాలా చనిపోవల్సి వస్తుంది అని అనకండి. చనిపోండి లేదా జీవించండి కానీ తయారవ్వవలసిందే. ఇలా చనిపోవటం అనేది మధురమైనది. ఇలా చనిపోవటంలో దు:ఖం ఉండదు, అనేకుల కళ్యాణం కోసం చనిపోవటం ఇది. అందువలన ఇలా చనిపోవటంలోనే ఆనందం ఉంది. దు:ఖం లేదు, సుఖం ఉంది. ఇలా అయిపోయింది, దీని వలన అయిపోయింది.... ఇలాంటి ఏ సాకులు చెప్పకండి. ఇలాంటి ఏ సాకులు సాగవు. సాకులు చెప్తారా! చెప్పరు కదా? ఎగిరే కళ యొక్క ఆట ఆడండి, మరే ఆట ఆడకండి. పడిపోయే కళలోకి వెళ్ళే ఆట, సాకులు చెప్పే ఆట, బలహీనత యొక్క ఆట... ఇవన్నీ సమాప్తం అయిపోవాలి. సరేనా! అందరి ముఖాలు వికసించి ఉన్నాయి. మరలా 6 నెలల తర్వాత కలుసుకోవడానికి వచ్చినప్పుడు ముఖం ఏవిధంగా ఉంటుందో! అప్పుడు కూడా ఫోటో తీస్తారు. డబల్‌విదేశీయులు వచ్చారు కదా అంటే డబల్ ప్రతిజ్ఞ చేసే రోజు వచ్చింది. ఇతరులెవ్వరినీ చూడకూడదు, తండ్రిని చూడండి, బ్రహ్మా తల్లిని చూడండి. ఇతరులు చేసినా, చేయకపోయినా; అందరూ చేస్తారు కానీ మార్పు కూడా దయాభావన

Created by Universal Document Converter

పెట్టుకోండి. బలహీనులకు శుభ భావనతో శక్తినివ్వాలి, బలహీనత చూడకూడదు. ఇటువంటి ఆత్మలను మీ ధైర్యం అనే చేతితో లేవనెత్తాలి, వృద్ధి చేయాలి. ధైర్యం అనే చేతిని సదా స్వయానికి, ఇతరులకు ఇస్తూ ఉండాలి. ధైర్యమనే చేయి చాలా శక్తివంతమైనది. బాప్‌దాదా యొక్క వరదానం - పిల్లల ధైర్యం యొక్క ఒక అడుగు, బాబా యొక్క వేలరెట్లు సహాయం. నిస్వార్ధ పురుషార్ధంలో మొదట నేను అనుకోవాలి. నిస్వార్ధ పురుషార్ధం చేయాలి, స్వార్ధపురుషార్ధం కాదు. నిస్వార్ధ పురుషార్ధం ఎవరు చేస్తారో వారే బ్రహ్మాబాబా సమానం.

బ్రహ్మాబాబాపై ప్రేమ ఉంది కదా! కనుకనే బ్రహ్మాకుమారీ, బ్రహ్మా కుమారులు అని పిలుచుకుంటున్నారు కదా! సెకనులో జీవన్ముక్తి యొక్క వారసత్వం తీసుకోండి అని ప్రతిజ్ఞ చేస్తున్నారు కదా! ఇప్పుడు సెకనులో మిమ్మల్ని మీరు ముక్తి చేసుకునే ధ్యాస పెట్టుకోండి. ఇప్పుడు సమయాన్ని సమీపంగా తీసుకురండి. మీ సంపూర్ణత యొక్క సమీపత శ్రేష్ఠ సమయాన్ని సమీపంగా తీసుకువస్తుంది. యజమానులు కదా! రాజులు కదా! స్వరాజ్యాధికారులేనా? అయితే ఆజ్ఞాపించండి. రాజు ఆజ్ఞ చేస్తాడు కదా! అవును, కాదు, ఇది చేయకూడదు, ఇది చేయాలి... ఇలా ఆజ్ఞాపించండి. మనస్సు అనేది ముఖ్యమంత్రి. కనుక ఓ రాజా! నీ మనస్సు అనే మంత్రిని సెకనులో ఆజ్ఞాపించి, అశరీరి, విదేహి స్థితిలో స్థితులు చేయగలుగుతున్నారా? ఒక సెకనులో ఆర్డర్ చేయండి. మంచిది.

**సదా లవలీన మరియు అదృష్టవంత ఆత్మలకు, బాప్‌దాదా ద్వారా ప్రాప్తించే సర్వప్రాప్తుల యొక్క అనుభవీ ఆత్మలకు, స్వరాజ్యాధికారియై అధికారం ద్వారా స్వరాజ్యం చేసే శక్తిశాలి ఆత్మలకు, సదా జీవన్ముక్తిస్థితి యొక్క అనుభవీ ఉన్నత ఆత్మలకు, భాగ్యవిధాత ద్వారా శ్రేష్ఠ భాగ్యరేఖ ద్వారా అదృష్టవంతులైన ఆత్మలకు, సదా పవిత్ర దృష్టి, వృత్తి ద్వారా స్వపరివర్తన, విశ్వపరివర్తన చేసే పవిత్ర ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బాబా సమానంగా అయ్యేటందుకు రెండు విషయాలను దృఢంగా ఉంచుకోండి - స్వమానంలో ఉండాలి మరియు సర్వులకి గౌరవం ఇవ్వాలి ..... 25-11-2000

ఈరోజు బాప్‌దాదా తన యొక్క ప్రియాతిప్రియమైన, మధురాతి మధురమైన చిన్న బ్రాహ్మణ పరివారం అనండి, బ్రాహ్మణ ప్రపంచం అనండి, దానినే చూస్తున్నారు. ఈ చిన్న ప్రపంచం ఎంత అతీతమైనది మరియు ప్రియమైనది కూడా! ఎందుకు ప్రియమైనది? ఎందుకంటే ఈ బ్రాహ్మణ ప్రపంచంలో ప్రతి ఆత్మ విశేషాత్మ. చూడడానికి అతి సాధారణ ఆత్మలుగా కనిపిస్తారు కానీ ప్రతి బ్రాహ్మణాత్మకి ఉన్న అన్నింటికంటే ఉన్నతోన్నతమైన విశేషత ఏమిటంటే పరమాత్మను తమ దివ్యబుద్ధి ద్వారా గ్రహించారు. 90 సంవత్సరాల వృద్ధులైనా, అనారోగ్యంతో ఉన్నా కానీ పరమాత్మను గ్రహించే దివ్యబుద్ధి, దివ్యనేత్రం బ్రాహ్మణాత్మలకు తప్ప ప్రసిద్ధమైన అతి విశేష వ్యక్తులకు కూడా లేదు. ఈ మాతలందరు ఇక్కడికి ఎందుకు వచ్చారు? కాళ్ళతో నడవగలిగినా, నడవలేకపోయినా వచ్చారు. బాబాని గ్రహించారు కనుకనే వచ్చారు. ఇలా పరమాత్మను గ్రహించే నేత్రం, గ్రహించే

Created by Universal Document Converter

బుద్ధి మీకు తప్ప మరెవరికీ ప్రాప్తించలేదు. మేము చూసాము, మేము తెలుసుకున్నాము అని మాతలందరు పాట పాడుతున్నారు కదా! మాతలకు ఈ నషా ఉంది. చేతులు ఊపుతున్నారు, చాలా మంచిది. పాండవులకు నషా ఉందా? ఒకరికంటే ఒకరు ముందు కదా! శక్తులలో లోపం లేదు, పాండవులలో లోపం లేదు. ఈ చిన్న ప్రపంచం ఎంత ప్రియమైనది! అని బాప్‌దాదాకి ఆనందంగా ఉంది. పరస్పరం కలుసుకున్నప్పుడు కూడా ఎంత ప్రియమైన ఆత్మలుగా అనిపిస్తారు!

బాప్‌దాదా దేశ - విదేశాల యొక్క సర్వాత్మల మనస్సుల నుండి బాబా! మధురమైన బాబా! మేము తెలుసుకున్నాము! మేము చూసాము! అనే పాటను వింటున్నారు. ఈ పాట పాడుతూ, పాడుతూ నలువైపుల పిల్లలు ఒకవైపు సంతోషంలో, రెండవవైపు స్నేహ సాగరంలో ఇమిడి ఉన్నారు. నలువైపుల ఉన్న పిల్లలు ఇక్కడ సాకారంలో లేరు కానీ మనస్సు ద్వారా, దృష్టి ద్వారా బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు మరియు బాప్‌దాదా కూడా సాకారంలో దూరంగా కూర్చున్న పిల్లలను సన్ముఖంగానే చూస్తున్నారు. దేశమైనా, విదేశమైనా చేరడానికి బాప్‌దాదాకి ఎంత సమయం పడుతుంది? బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలకు జవాబుగా కోటానుకోట్లు, మిలియన్లు కంటే ఎక్కువ ప్రియస్మృతులు ఇస్తున్నారు. నలువైపుల ఉన్న పిల్లలను చూసి అందరి మనస్సులో ఒకే సంకల్పాన్ని చూస్తున్నారు, నయనాలతో అందరూ చెప్పేది ఏమిటంటే మాకు పరమాత్మ 6 నెలలకి హోమ్‌వర్క్ ఇచ్చారు అని స్మృతి ఉంది. మీ అందరికి కూడా గుర్తు ఉంది కదా? మర్చిపోలేదు కదా? పాండవులకు గుర్తు ఉందా?బాగా గుర్తు ఉందా? బాప్‌దాదా మాటిమాటికి ఎందుకు గుర్తు చేస్తున్నారు? కారణం ఏమిటి? సమయాన్ని చూస్తున్నారు మరియు బ్రాహ్మణ ఆత్మలు స్వయాన్ని కూడా చూసుకుంటున్నారు. మనస్సు యవ్వనంగా అవుతూ ఉంది మరియు తనువు వృద్ధాప్యానికి చేరుతుంది. సమయం మరియు ఆత్మల యొక్క పిలుపు బాగా వినిపిస్తుందా! బాప్‌దాదా చూస్తున్నారు - ఆత్మల యొక్క పిలుపు పెరిగిపోతూ ఉంది - ఓ సుఖదేవా! ఓ శాంతిదేవా! ఓ సచ్చిదానందా! మాకు కూడా కొద్దిగా సహాయం చేయండి అని పిలుస్తున్నారు. పిలిచేవారిలైన్ ఎంత పెద్దగా ఉందో ఆలోచించండి, త్వరత్వరగా బాబా యొక్క ప్రత్యక్షత జరగాలి అని మీరందరు కూడా అనుకుంటున్నారు కానీ ప్రత్యక్షత దేని కారణంగా ఆగి ఉంది? మేము బాబా సమానంగా అవ్వాలి అని మీరందరు కూడా ఇదే సంకల్పం చేస్తున్నారు మరియు మనస్సులో కోరుకుంటున్నారు, నోటితో చెప్తున్నారు కూడా. అవ్వాలి కదా? మంచిది, మరయితే ఎందుకు అవ్వటం లేదు? బాబా సమానంగా తయారవ్వమని బాప్‌దాదా చెప్పారు. ఇక మరలా ఎలా తయారవ్వాలి, ఏమి తయారవ్వాలి అనే ఈ రెండు ప్రశ్నలు రాకూడదు. ఏమి తయారవ్వాలి అంటే సమాధానం ఉంది కదా - బాబా సమానంగా తయారవ్వాలి. ఎలా తయారవ్వాలి అంటే దానికి సమాధానం తండ్రిని అనుసరించండి. తల్లితండ్రుల అడుగు జాడల్లో నడవాలి. తండ్రి నిరాకారుడు, సాకారంగా బ్రహ్మా తల్లి. మరయితే అనుసరించటం కూడా రావటం లేదా? అనుసరించటం అనేది అంధులు కూడా చేయగలరు. చూశారా వారిని! కర్ర పట్టుకుని ఆ శబ్దం ఆధారంగా, కర్రని అనుసరిస్తూ ఎక్కడెక్కడికో వెళ్ళిపోతారు. మీరు మాస్టర్ సర్వశక్తివంతులు, త్రినేత్రులు, త్రికాలదర్శులు. అనుసరించటం మీకు ఏమి కష్టం! మీకు ఇది గొప్ప విషయమా; చెప్పండి, గొప్ప విషయమా? గొప్ప విషయం కాదు కానీ గొప్ప విషయం అయిపోతుంది. బాప్‌దాదా చుట్టు తిరిగి ప్రతి ప్రాంతానికి వస్తారు. సెంటర్‌కి వస్తారు మరియు ప్రవృతికి (కుటుంబ నివాసం) కూడా వస్తారు. ప్రతి ఒక్క సెంటర్‌లో,

Created by Universal Document Converter

ప్రతి ఒక్క ప్రవృతి స్థానంలో అక్కడ ఇక్కడ బ్రహ్మాబాబా చిత్రాలు చాలా పెట్టి ఉన్నాయి. అవ్యక్త బాబా యొక్క చిత్రాలైనా లేదా బ్రహ్మాబాబా యొక్క చిత్రాలైనా నలువైపుల చిత్రాలే చిత్రాలు కనిపిస్తున్నాయి. మంచి విషయం. కానీ చిత్రాన్ని చూసి చరిత్ర జ్ఞాపకం వస్తుంది కదా! అని బాప్‌దాదా అనుకుంటున్నారు. లేక రావటం లేదా? కేవలం చిత్రాన్నే చూస్తున్నారా? చిత్రాన్ని చూసి ప్రేరణ అయితే వస్తుంది కదా! అయితే బాప్‌దాదా మరేమీ చెప్పటంలేదు, కేవలం ఒకే మాట చెప్తున్నారు - అనుసరించండి చాలు. ఆలోచించకండి, ఇది కాదు అది చేద్దాం, ఇలా కాదు అలా చేద్దాం, అలా కాదు ఇలా చేద్దాం ఇలా ఎక్కువ ప్లాన్స్ తయారుచేయకండి. బాబా ఏదైతే చేసారో దానిని అనుసరించాలి అంతే. అనుసరించటం రావటం లేదా! ఈనాటి వైజ్ఞానికులు ఫోటోస్టాట్ మిషన్‌ని తయారుచేశారు కదా! ఇక్కడ ఫోటోస్టాట్ మిషన్ ఉంది కదా? బ్రహ్మాబాబా యొక్క చిత్రం పెట్టుకుంటున్నారు. భలేపెట్టుకోండి, బాగా పెట్టుకోండి, పెద్దపెద్దవి పెట్టుకోండి కానీ ఆ ఫోటోని అనుసరించటం అయినా చేయండి.

బాప్‌దాదా నలువైపుల చుట్టు తిరుగుతూ చూస్తున్నారు - చిత్రంతో ప్రేమ ఉందా లేక చరిత్రతో ప్రేమ ఉందా? సంకల్పం కూడా ఉంది, ఉల్లాసం కూడా ఉంది, లక్ష్యం కూడా ఉంది ఇంకేమి కావాలి? ఏ వస్తువుని అయినా బాగా గట్టిగా చేయాలంటే నాలుగు వైపుల నుండి పక్కాగా చేస్తారు, మూడు మూలలు మంచిగా ఉన్నాయి కానీ ఒకమూల మరింత పక్కా చేయవలసి ఉన్నట్లుగా బాప్‌దాదా చూశారు. అంటే సంకల్పం కూడా ఉంది, ఉల్లాసం కూడా ఉంది, లక్ష్యం కూడా ఉంది, ఏవిధంగా తయారవ్వాలి అని ఎవరిని అడిగినా; బాబా సమానంగా అవ్వాలి అని ప్రతి ఒక్కరు చెప్తారు. బాబా కంటే తక్కువగా అవ్వాలి అని ఎవరూ అనరు, సమానంగా అవ్వాలనే అంటారు. మంచి విషయం. ఒక మూల గట్టిగా చేసుకుంటున్నారు కానీ నడుస్తూ నడుస్తూ అది ఢీలా అయిపోతుంది. అది ఏమిటంటే - ధృఢత. సంకల్పం ఉంది, లక్ష్యం ఉంది కానీ ఏదైనా పరిస్థితి వస్తే, దానినే మీరు సాధారణ మాటలలో విషయాలు వచ్చేస్తున్నాయి అంటారు కదా అవి ధృఢత బలహీనం చేసేస్తున్నాయి. ధృఢత అంటే చనిపోయినా, తొలగిపోయినా కానీ సంకల్పం వదలకూడదు. ఒంగవలసి వచ్చినా, చనిపోవలసి వచ్చినా, జీవిస్తూ స్వయాన్ని మలుచుకోవలసి వచ్చినా, సహించవలసి వచ్చినా, వినవలసివచ్చినా కానీ సంకల్పం మాత్రం వదలకూడదు. దీనినే ధృఢత అని అంటారు. చిన్న, చిన్న పిల్లలు ఓంనివాస్‌కి వచ్చినప్పుడు బ్రహ్మాబాబా వారికి నవ్వుతూ, నవ్వుతూ స్మృతి ఇప్పించేవారు, పక్కాగా చేసేవారు - ఇన్ని నీళ్ళు త్రాగగలరా, ఇన్ని మిరపకాయలు తినగలరా? భయపడరు కదా! .... ఇలా అంటూ బ్రహ్మాబాబా చిన్న, చిన్న పిల్లలను పక్కా చేసేవారు ఇదేవిధంగా ఎన్ని సమస్యలు వచ్చినా కానీ సంకల్పం అనే నేత్రం చలించకూడదు. బాప్‌దాదా ఈరోజు కూడా పిల్లలను అడుగుతున్నారు - వారికయితే ఎండు మిరపకాయలు మరియు కుండతో నీళ్ళు ఇచ్చేవారు, ఎందుకంటే వారు చిన్న పిల్లలు కదా! ఇప్పుడైతే మీరందరు పెద్దవారు అయిపోయారు. కనుక బాప్‌దాదా అడుగుతున్నారు - మీకు సంకల్పం ధృఢంగా ఉందా? బాబా సమానంగా అవ్వవలసిందే అని సంకల్పంలో దృడత ఉందా? తయారవ్వాలి అని కాదు, తయారవ్వవలసిందే. మంచిది, దీనికి చేతులు ఊపారు, టి.వి వారు వీడియో తీయండి, టి.వి. ఉపయోగపడాలి కదా! పెద్దపెద్దగా చేతులు ఎత్తండి! మంచిది! మాతలు కూడా ఎత్తుతున్నారు. వెనుక ఉన్నవారు ఇంకా పెద్దగా చేతులు ఎత్తండి! మంచిది! చాలా మంచిది! క్యాబిన్‌లో ఉన్నవారు

Created by Universal Document Converter

ఎత్తడంలేదు. క్యాబిన్ వారు అయితే నిమిత్తులు. మంచిది! కొద్ది సమయానికి చేతులు ఎత్తి బాప్‌దాదాని సంతోషం చేసేసారు.

ఇప్పుడు బాప్‌దాదా ఒక విషయం పిల్లలచే చేయించాలనుకుంటున్నారు – చెప్పాలనుకోవటం లేదు, చేయించాలనుకుంటున్నారు. ఆ విషయం ఏమిటంటే మీ మనస్సులో కేవలం ధృఢత తీసుకురండి. చిన్న విషయానికి సంకల్పాన్ని బలహీనం చేసుకోకండి. ఎవరైనా అగౌరవపరిచినా, ఎవరైనా అసహ్యించుకున్నా, ఎవరైనా అవమానం చేసినా, నిందించినా, శుభభావన మాత్రం తొలగిపోకూడదు. ఎప్పుడైనా ఎవరైనా దు:ఖం ఇచ్చినా, మీరు ప్రతిజ్ఞ చేస్తున్నారు కదా – మేము మాయని, ప్రకృతిని పరివర్తన చేసే విశ్వ పరివర్తకులం అయితే మీ కర్తవ్యం స్మృతి ఉంది కదా? విశ్వపరివర్తకులు కదా! ఒకవేళ ఎవరైనా తమ సంస్కారానికి వశం అయ్యి, మీకు దు:ఖం ఇచ్చినా, దెబ్బతీసినా, చలింపచేసినా కానీ మీరు ఆ దు:ఖ విషయాలను సుఖంలోకి పరివర్తన చేసుకోలేరా? అగౌరవాన్ని సహించలేరా? గ్లానిని గులాబిగా చేసుకోలేరా? సమస్యని బాబా సమానంగా అవ్వాలనే సంకల్పంలోకి మార్చుకోలేరా? మీ అందరికి గుర్తు ఉండి ఉంటుంది, ఎప్పుడైతే మీరు బ్రాహ్మణజన్మలోకి వచ్చారో, మరియు నిశ్చయం చేసుకున్నారో, ఒక సెకను పట్టినా, ఒక నెల పట్టినా కానీ ఎప్పుడైతే నిశ్చయం ఏర్పడిందో, అప్పుడు మనస్సుతో అన్నారు – నేను బాబా వాడిని, బాబా నా వాడు అని సంకల్పం చేసారు, అనుభవం చేసుకున్నారు కదా! అప్పుడే మాయతో ప్రతిజ్ఞ చేసారు – నేను మాయాజీత్‌గా అవుతాను అని. మాయతో ఈ ప్రతిజ్ఞ చేసారా? మాయాజీత్‌గా అవ్వాలా, లేదా? మీరే మాయాజీత్‌లా లేక వచ్చేవారు ఎవరైనానా? మాయకి ప్రతిజ్ఞ చేసారు కనుక ఈ సమస్యలు, విషయాలు, అలజడి … ఇవన్నీ మాయ యొక్క రాయల్ రూపాలు. మాయ మరోరూపంలో ఏమీ రాదు. ఈ రూపాలలోనే వస్తుంది కనుక మాయాజీత్ అవ్వాలి. విషయాలు మారవు, సెంటర్ మారదు, స్థానం మారదు, ఆత్మలు మారరు, మనమే మారాలి. మార్చటం కాదు మారి చూపించాలి అని ఇతరుల కోసం అయితే చాలా మంచి స్లోగన్స్ పెడతారు. కానీ ఇది పాత స్లోగన్. మాయ మరిన్ని క్రొత్త, క్రొత్త రూపాలలో మరియు రాయల్ రూపంలో రానున్నది, భయపడకండి. బాప్‌దాదా అండర్‌లైన్ చేయిస్తున్నారు – మాయ ఇటువంటిది మరియు ఇలాంటి రూపాలలో రానున్నది మరియు వస్తున్నది కూడా! ఇది మాయ అని కూడా గుర్తించలేరు. దాదీ, మీకు అర్థం కావటం లేదు, ఇది మాయ కాదు అని అంటారు. ఇది నిజమే, ఇంకా రాయల్‌రూపంలో కూడా రానున్నది, భయపడకండి. ఎందుకు? శత్రువు ఓడిపోయి, మనం విజయం పొందే సమయంలో ఆ శత్రువు తన దగ్గర ఉన్న చిన్న, పెద్ద శస్త్రాలన్నింటినీ ఉపయోగిస్తారా, ఉపయోగించరా! ఉపయోగిస్తారు కదా! అదేవిధంగా మాయ కూడా అంతిమం అవ్వవలసిందే కానీ అంతిమం ఎంత సమీపంగా వస్తుందో అంతగా అది క్రొత్త,క్రొత్త రూపాలతో, తన యొక్క అస్త్ర,శస్త్రాలను ఉపయోగిస్తూ ఉంది మరియు ఉపయో గిస్తుంది కూడా. ఆ తర్వాత మీ పాదాలపై పడుతుంది. మొదట మిమ్మల్ని ఒంగింపచేయడానికి ప్రయత్నిస్తుంది, తర్వాత స్వయం తల వంచుతుంది. దీని కొరకు ఈరోజు బాప్‌దాదా ఒక మాటను మాటిమాటికి అండర్‌లైన్ చేయిస్తున్నారు – బాబా సమానంగా అవ్వాలి అని మీ లక్ష్యం కనుక దీని కొరకు స్వమానంలో ఉండండి మరియు సన్మానం (గౌరవం) ఇవ్వండి అంటే గౌరవం తీసుకోవటం. గౌరవం అనేది తీసుకోవటం ద్వారా లభించదు, ఇవ్వటం ద్వారా లభిస్తుంది. ఇవ్వటం అంటే తీసుకోవటం. ఇతరులు గౌరవం ఇవ్వాలి అనేది

Created by Universal Document Converter

యదార్థం కాదు. గౌరవం ఇవ్వటమే తీసుకోవటం, కనుక స్వమానంలో ఉండాలి, దేహాభిమానం యొక్క స్వమానం కాదు. బ్రాహ్మణజీవితం యొక్క స్వమానం, శ్రేష్ఠ ఆత్మ యొక్క స్వమానం, సంపన్నత యొక్క స్వమానంలో ఉండాలి. కనుక స్వమానం మరియు సన్మానం తీసుకోకూడదు, ఇవ్వాలి. ఇవ్వటమే తీసుకోవటం – ఈ రెండు విషయాలలో ధృఢత ఉంచుకోండి. మీ ధృఢతను ఎవరు ఎంత చలింపచేసినా కానీ ధృడతను బలహీనం చేసుకోండి. గట్టి చేసుకోండి, అచంచలంగా అవ్వండి. బాప్‌దాదాతో 6 నెలలు గురించి ప్రమాణం చేసారు కదా! ప్రమాణం స్మృతి ఉంది కదా! 15 రోజులు అయిపోయాయి అని అనుకోకండి, ఇంకా ఐదున్నర నెలలు ఉన్నాయి. ఆత్మిక సంభాషణ చేస్తున్నారు కదా అమృతవేళ అయితే చేస్తున్నారు, అప్పుడు బాప్‌దాదాకి చాలా మంచి, మంచి విషయాలు చెప్తున్నారు. మీ విషయాలు గురించి మీకు తెలుసు కదా? ధృఢతను ధారణ చేయండి. వ్యతిరేఖ విషయాలలో దృఢత పెట్టుకోకూడదు. కోప్పడాల్సిందే, దీనిలో నాకు ధృఢనిశ్చయం ఉంది అని అనకండి, ఇలా చేయకండి, ఎందుకు? ఎందుకంటే ఈరోజులలో బాప్‌దాదా దగ్గరకి క్రోధం గురించి రకరకాల రిపోర్ట్‌లు చేరుతున్నాయి. క్రోధం అనేది మహారూపంలో తక్కువగా ఉంది, కానీ అంశరూపంలో అయితే రకరకాలుగా ఎక్కువగా ఉంది.

క్రోధానికి ఎన్ని రూపాలు? అనే విషయంపై క్లాస్ చేస్కోండి. ఇది నా బావం కాదు, నా భావంలో అలా లేదు కానీ అనేసాను అని అంటున్నారు. దీని గురించి క్లాస్ చేసుకోవాలి. టీచర్స్ చాలామంది వచ్చారు కదా! (1200 మంది టీచర్స్ వచ్చారు) 1200 మంది ధృఢసంకల్పం చేస్తే రేపే పరివర్తన జరగవచ్చు. మరలా ఇన్ని ప్రమాదాలు జరగవు, అందరూ రక్షించబడతారు. టీచర్స్ అందరూ చేతులు ఎత్తండి. చాలామంది ఉన్నారు. టీచర్ అంటే నిమిత్త పునాది. ఒకవేళ పునాది గట్టిగా అంటే దృడంగా ఉంటే వృక్షం స్వతహాగానే సరి అయిపోతుంది. ఈరోజులలో ప్రపంచంలో అయినా, బ్రాహ్మణ ప్రపంచంలో అయినా ప్రతి ఒక్కరికీ ధైర్యం మరియు సత్యమైన ప్రేమ అవసరం, పై, పై ప్రేమ, స్వార్ధ ప్రేమ కాదు. 1. సత్యమైన ప్రేమ మరియు 2. ధైర్యం కావాలి. ఎవరైనా కానీ సంస్కారానికి వశమై, పరవశమై 95% పొరపాటు చేసి, 5% మంచి చేస్తే మీరు మీరు ఆ 5% మంచిని తీసుకుని మొదట వారిలో ధైర్యాన్ని నింపండి. ఇది చాలా మంచిగా చేసారు అని ధైర్యం ఇవ్వండి. ఆ తర్వాత ఈ విషయం సరిచేస్కోండి అని చెప్తే వారు ఫీల్ అవ్వరు. అంతే కానీ మీరు ఇది ఎందుకు చేసారు, ఇలా ఎవరైనా చేస్తారా, ఇలా చేయకూడదు, ఇలా చెప్తే వారు మొదటే తెలియకుండానే సంస్కారానికి వశం అయ్యి ఉన్నారు, బలహీనంగా ఉన్నారు కనుక నీరసం అయిపోతారు, ఉన్నతి చేసుకోలేరు. కనుక 5% మంచికి ధైర్యం ఇవ్వండి. ఈ విషయం మీలో మంచిగా ఉంది, ఇది మీరు చాలా మంచిగా చేయగలరు అని అనండి ఆ తర్వాత వారి సమయం మరియు స్వరూపం తెలుసుకుని విషయం చెప్తే పరివర్తన అయిపోతారు. ధైర్యం ఇవ్వండి ఎందుకంటే పరవశం అయిన ఆత్మలో ధైర్యం ఉండదు. బాబా మిమ్మల్ని ఎలా పరివర్తన చేసారు? మీ యొక్క లోపాలు వినిపించారా, మీరు వికారీలు, మీరు మురికివారు... అని అన్నారా? మీరు ఆత్మ అని స్మృతి ఇప్పించారు మరియు ఈ శ్రేష్ఠస్మృతితో మీలో సమర్ధత వచ్చింది, పరివర్తన చేసుకున్నారు. ధైర్యంతో స్మృతి ఇప్పించండి. స్మృతి అనేది సమర్ధతను స్వతహాగానే ఇప్పిస్తుంది.అర్ధమైందా! ఇప్పుడిక సమానంగా అయిపోతారు కదా? కేవలం ఒక పదాన్ని స్మృతి ఉంచుకోండి – తల్లి, తండ్రిని అనుసరించాలి. ఏదైతే బాబా చేసారో అదే చేయాలి అంతే.

Created by Universal Document Converter

అడుగులో అడుగు వేయాలి. అప్పుడు సమానంగా అవ్వటం సహజంగా అనుభవం అవుతుంది. డ్రామా చిన్న, చిన్న ఆటలు చూపిస్తూ ఉంటుంది, ఆశ్చర్యార్థకం పెట్టడం లేదు కదా? మంచిది!

చాలామంది పిల్లల యొక్క కార్డులు, ఉత్తరాలు, మనస్సు యొక్క పాట బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి. అందరు మా యొక్క ప్రియస్మృతులు చెప్పండి, మా యొక్క ప్రియస్మృతులు చెప్పండి అంటున్నారు. బాప్‌దాదా కూడా అంటున్నారు నా యొక్క ప్రియస్మృతులు కూడా చెప్పండి. స్మృతి అయితే బాబా కూడా చేస్తారు, పిల్లలు కూడా చేస్తారు, ఎందుకంటే ఈ చిన్న ప్రపంచంలోనే బాప్‌దాదా మరియు పిల్లలు మరి ఇక ఏ విస్తారం లేనేలేదు. కనుక ఎవరు స్మృతి వస్తారు? పిల్లలకు బాబా మరియు బాబాకి పిల్లలు గుర్తు వస్తారు. దేశ, విదేశాలలో ఉన్న పిల్లలకు కూడా బాప్‌దాదా చాలా, చాలా, చాలా, చాలా ప్రియస్మృతులు ఇస్తున్నారు.

మాతలు గుంపుగా చాలా మంచిగా వచ్చారు. వృద్ధ మాతలు అనుకుంటారు – ఇప్పుడు ఒకసారి కలుసుకుని వచ్చేద్దాము, తర్వాత మరలా చూద్దాము అని, ఇలా అనుకుంటూ, అనుకుంటూనే చాలాసార్లు వచ్చేసారు. మంచిగా చేస్తున్నారు. బాప్‌దాదా మాతల యొక్క ధైర్యం చూసి సంతోషిస్తున్నారు. చప్పట్లు మ్రోగించగానే హాజరు అవుతాను. (అందరు బాగా చప్పట్లు కొట్టారు) మంచిది, చప్పట్లు కొట్టడంలో సంతోషం అయిపోతున్నారు. మంచి వెలుగు ఉంది. మాతల యొక్క వెలుగు చాలా మంచిగా ఉంది. చూడండి! డ్రామాలో మాతలంటే పరివారానికి, బాబాకి ప్రేమ ఉంది అందువలనే మొదటి అవకాశం మాతలకే లభించింది. మాతల యొక్క టర్న్‌లో నీరు కూడా వచ్చేసింది. ఏదైనా కష్టం అనిపించిందా! లేదు కదా! పొదుపు చేసారా, లేదా! అందరి మనస్సు విశాలమైనది కదా! ఎప్పుడైతే మనస్సు విశాలంగా ఉంటుందో అప్పుడు అన్నీ సరిగ్గా జరుగుతాయి. చిన్న చిన్న గొడవలు అనేవి పెద్దవిషయం కాదు. మధువనం యొక్క, శాంతివనం యొక్క పాండవులు మంచిగా ఉన్నారు కదా! గట్టిగా ఉన్నారు కదా! దాదీ! నీళ్ళు లేకపోతే మేము బకెట్స్‌తో తెస్తాము అని అన్నారు. అప్పుడు నీరు హాజరు అవ్వకుండా ఎలా ఉంటుంది! ఇంతమంది పిల్లలు హాజరయినప్పుడు నీరు ఎందుకు హాజరవ్వదు! మంచిది!

**నలువైపుల ఉన్నటువంటి బ్రాహ్మణ ప్రపంచం యొక్క విశేష ఆత్మలకు, సదా ధృఢత ద్వారా సఫలత పొందే సఫలతా సితారలకు, సదా స్వయాన్ని సంపన్నంగా చేసుకుని సర్వ ఆత్మల పిలుపుని పూర్తి చేసే సంపన్న ఆత్మలకు, సదా నిర్భల ఆత్మలకు, పరవశం అయిన ఆత్మలకు ధైర్యం యొక్క వరదానం ద్వారా ధైర్యం ఇచ్చేవారికి, బాబా యొక్క సహాయానికి పాత్రులు అయ్యే ఆత్మలకు, సదా విశ్వ పరివర్తకులు అయ్యి స్వ పరివర్తన ద్వారా మాయ, ప్రకృతి మరియు బలహీన ఆత్మలను పరివర్తన చేసే పరివర్తక ఆత్మలకు, బాప్‌దాదా యొక్క నలువైపుల ఉన్నటువంటి చిన్న ప్రపంచం యొక్క సర్వ ఆత్మలకు సమ్ముఖంగా వచ్చిన శ్రేష్ఠ ఆత్మలకు కోటాను కోట్ల రెట్లు కంటే ఎక్కువ ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సాక్షాత్ బ్రహ్మాబాబా సమానంగా కర్మయోగి ఫరిస్తాగా అవ్వండి అప్పుడు సాక్షాత్కారాలు ప్రారంభం అవుతాయి ..... 16-12-2000

ఈరోజు బ్రాహ్మణ ప్రపంచం యొక్క రచయిత బాప్‌దాదా తన యొక్క బ్రాహ్మణ ప్రపంచాన్ని చూసి, చూసి సంతోషిస్తున్నారు. ఇది ఎంత చిన్న, ప్రియమైన ప్రపంచము! ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ యొక్క మస్తకంలో భాగ్యసితార మెరుస్తూ ఉంది, నెంబర్‌వారీ అయినా కానీ ప్రతి ఒక్క సితారలో భగవంతుని గ్రహించే మరియు భగవంతుని వారిగా అయ్యే శ్రేష్ఠ భాగ్యం యొక్క మెరుపు ఉంది. ఏ తండ్రినైతే ఋషులు, మునులు, తపస్వీలు తెలియదు, తెలియదు అంటూ వెళ్ళిపోయారో ఆ తండ్రిని బ్రాహ్మణ ప్రపంచం యొక్క అమాయక ఆత్మలు తెలుసుకున్నారు మరియు పొందారు. ఈ భాగ్యం ఏ ఆత్మలకి లభిస్తుంది? సాధారణ ఆత్మలకే లభిస్తుంది. బాబా కూడా సాధారణ తనువులోనే వస్తారు, సాధారణ ఆత్మలే గ్రహిస్తారు. ఈనాటి ఈ సభను చూడండి,ఈ సభలో ఎవరు కూర్చున్నారు? కోటీశ్వరులు ఎవరైనా కూర్చున్నారా? బాబా పేదల పాలిట పెన్నిధి అని సాధారణ ఆత్మల కోసమే మహిమ ఉంది. కోటీశ్వరుల పెన్నిధి అనే మహిమ లేదు. బుద్ధిమంతులకు బుద్ధిమంతుడైన బాబా కోటీశ్వరుల బుద్ధిని మార్చలేరా? బాబాకి అదేమైనా గొప్ప విషయమా ఏమిటి! కానీ డ్రామాలో చాలా మంచి కళ్యాణకారి నియమం తయారై ఉంది అది ఏమిటంటే పరమాత్మ కార్యంలో బిందువు, బిందువు కలిసి చెరువు అవ్వటం. అనేక ఆత్మల యొక్క భవిష్యత్తు తయారవ్వాలి. 10-20 మందిది కాదు, అనేకాత్మలది సఫలం అవ్వాలి. అందువలనే బిందువు, బిందువు ద్వారా చెరువు అనే మహిమ ఉంది. మీరందరు ఎంతెంత తనువు, మనస్సు, ధనాలను సఫలం చేసుకుంటారో అంతగానే సఫలతా సితారగా అయ్యారు. అందరు సఫలతా సితార అయ్యారా? అయ్యారా లేక ఇప్పుడు అవ్వాలా? ఆలోచిస్తున్నారా? ఆలోచించకండి. చేస్తాము, చూస్తాము, చేయవలసిందే.... ఇలా ఆలోచించడం అంటే సమయం పోగొట్టుకోవటం. భవిష్యత్తు మరియు వర్తమానం యొక్క ప్రాప్తిని పోగొట్టుకోవటం.

బయట వారు అయితే దీనులు కానీ బ్రాహ్మణాత్మలు అయితే దీనులు కాదు, తెలివైనవారు కానీ అప్పుడప్పుడు కొంతమంది పిల్లలలో ఒక బలహీన సంకల్పం వస్తుంది, అది ఏమిటో చెప్పనా! చెప్పమంటారా? చాలా మంచిగా చేతులు ఎత్తుతున్నారు. అప్పుడప్పుడు అనుకుంటున్నారు - అసలు వినాశనం అవుతుందా, అవ్వదా? 99 కూడా పూర్తయిపోయింది, 2000 కూడా పూర్తయిపోనున్నది. ఇంకా ఇప్పుడు ఎంత వరకు ఉంటుంది? అని అనుకుంటున్నారు. బాప్‌దాదా అనుకుంటున్నారు - ఇది నవ్వు వచ్చే విషయం, ఎందుకంటే వినాశనం గురించి ఆలోచించడం అంటే బాబాకి వీడ్కోలు ఇవ్వటం ఎందుకంటే వినాశనం అయిపోతే బాబా పరంధామానికి వెళ్ళిపోతారు కదా! సంగమయుగంతో అలసిపోయారా ఏమిటి? సంగమయుగాన్ని వజ్రతుల్యం అని అంటున్నారు కానీ బంగారుయుగాన్ని ఎక్కువగా జ్ఞాపకం చేస్తున్నారు, వినాశనం అయితే జరగవలసిందే కానీ దాని గురించి ఎందుకు ఎదురు చూస్తున్నారు? సఫలం చేసుకోవాలని కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు. కానీ రేపో, ఎల్లుండో వినాశనం అయిపోతే మేము చేసినది ఉపయోగపడకపోతే, సేవలో ఉపయోగపడకపోతే ఎలా అని ఆలోచిస్తూ; చేద్దామా, ఆలోచించి చేద్దాం, దీని గురించి లెక్కించి చేద్దాం, కొంచెం కొంచెం చేద్దాం... ఇలాంటి సంకల్పాన్ని

Created by Universal Document Converter

చేస్తున్నారు, అవన్నీ బాప్‌దాదాకి చేరుకుంటు న్నాయి. కానీ ఈరోజు మీరు మీ తనువును సేవలో సమర్పణ చేసారు, మనస్సుని నిరంతరం విశ్వపరివర్తన యొక్క వైబ్రేషన్స్ వ్యాపింపచేయటంలో నిమగ్నం చేశారు, మీ దగ్గర ఉన్న ధనం అంతా ఉపయోగించారనుకోండి; వాస్తవానికి ప్రాప్తి ముందు ఇదేమీ గొప్ప కాదు కానీ ఈరోజు మీరు అర్పణ చేసారు, రేపే వినాశనం అయిపోతే మీవి సఫలం అయినట్లా లేక వ్యర్ధం అయినట్లా? వాటిని సేవలో ఉపయోగించ లేదు అంటే సఫలం అయినట్లా? మీరు ఎవరి కోసం సఫలం చేసుకున్నారు? బాప్‌దాదా దగ్గర సఫలం చేసుకున్నారు కదా! బాప్‌దాదా అయితే అవినాశి, వినాశనం అవ్వరు. అవినాశి బాబా దగ్గర, అవినాశి ఖాతాలో ఈరోజు మీరు జమ చేసుకున్నారు, ఒక గంట ముందే జమ చేసుకున్నారు అయినా కానీ అవినాశి బాబా దగ్గర మీ ఖాతా ఒకటికి కోటానుకోట్లరెట్లు జమ అయిపోతుంది. ఒకటికి కోటానుకోట్ల రెట్లు ఇవ్వడానికి బాబా బంధించబడి ఉన్నారు. బాబా అయితే వెళ్ళిపోరు కదా! పాత సృష్టి మాత్రమే వినాశనం అవుతుంది కదా! కానీ మీరు మనస్ఫూర్తిగా చేయాలి. కష్టంగా చేసిన దానికి లేక ఒకరిని చూసి పోటీగా చేసిన దానికి మాత్రం పూర్తిగా లభించదు. లభించటం అయితే తప్పక లభిస్తుంది. ఎందుకంటే దాతకి ఇచ్చారు కనుక లభిస్తుంది కానీ పూర్తిగా లభించదు. అందువలన ఇప్పుడు వినాశనం అయితే 2001 వరకు కూడా కనిపించడం లేదు ఎందుకంటే ఇప్పుడు ప్రోగ్రామ్స్ తయారుచేస్తున్నారు, ఇళ్ళు కడుతున్నారు, పెద్ద పెద్ద ప్లాన్స్ తయారవుతున్నాయి కనుక 2001కి కూడా వినాశనం అయ్యేలా కనిపించడంలేదు అని అనుకోకండి. ఎప్పుడూ కూడా ఈ విషయాలను ఆధారంగా తీసుకొని సోమరిగా కాకూడదు. అకస్మాత్తుగా జరుగుతుంది. ఈరోజు ఇక్కడ కూర్చున్నారు, గంట తర్వాత అయినా జరగవచ్చు.అలాగని గంట తర్వాత ఏమి జరుగుతుందే అని భయపడకండి, అవ్వదు కానీ అలా అవ్వవచ్చు అని చెప్తున్నాను. ఇంత ఎవరెడీగా ఉండాలి. శివరాత్రి వరకు చేయాలని ఆలోచించకండి. సమయం గురించి ఆలోచించ కండి. సమయం గురించి ఎదురు చూడకండి. సమయం మీ రచన, మీరు మాస్టర్ రచయితలు. రచయిత; రచనకి ఆధీనం అవ్వరు. రచన అయిన సమయం మీ ఆజ్ఞానుసారం నడిచేది. మీరు సమయం కోసం ఎదురు చూడకండి. ఇప్పుడు సమయం మీ కోసం ఎదురుచూస్తుంది. బాబా 6 నెలలు సమయం ఇచ్చారు కనుక 6 నెలలు తప్పక ఉంటుంది అని కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు. ఉంటుంది కదా, కానీ బాప్‌దాదా చెప్తున్నారు – ఇలా హద్దు యొక్క విషయాలను ఆధారంగా తీసుకోకండి. ఎవరడీగా ఉండండి. నిరాధారంగా ఉండాలి. ఒక సెకనులో జీవన్ముక్తి పొందాలి. ఒక సెకనులో జీవన్ముక్తి వారసత్వం తీసుకోండి అని ప్రతిజ్ఞ చేస్తున్నారు కదా! మరయితే స్వయాన్ని ఒక సెకనులో జీవన్ముక్తులుగా చేసుకోలేరా. అందువలన వేచి చూడకండి, సంపన్నంగా అయ్యేటందుకు తయారీలు చేయండి.

పిల్లల యొక్క ఆట చూసి బాప్‌దాదాకి నవ్వు కూడా వస్తుంది. ఏ ఆట గురించి నవ్వు వస్తుంది? ఏమిటో చెప్పనా? ఈరోజు సమాచారం చెప్తున్నాను, మురళీ చెప్పటం లేదు. ఇప్పటికీ కూడా కొంతమంది పిల్లలకు ఆటబొమ్మలతో ఆడుకోవటం చాలా ఇష్టమనిపిస్తుంది. చిన్న చిన్న విషయాలనే ఆటబొమ్మలతో ఆడుకోవటం, చిన్న చిన్న విషయాలను పట్టించుకుని సమయాన్ని పోగొట్టుకుంటున్నారు. ఇవన్నీ మార్గమధ్య దృశ్యాలు. భిన్న భిన్న సంస్కారాల యొక్క విషయాలు లేదా నడవడిక అనేవి సంపూర్ణ గమ్యం మధ్యలో దృశ్యాలవంటివి. వీటిలో ఆగిపోవటం అంటే

Created by Universal Document Converter

వీటి గురించి ఆలోచించటం, వీటి ప్రభావంలోకి రావటం, సమయాన్ని పోగొట్టుకోవటం, ఆసక్తిగా వినటం, చెప్పటం, ఇటువంటి వాయుమండలాన్ని తయారు చేయటం.... ఇవే. ఇలా ఆగిపోవటం వలన సంపూర్ణత అనే గమ్యానికి దూరం అయిపోతున్నారు. శ్రమ ఎక్కువ, బాబా సమానంగా అవ్వవలసిందే అని కోరుకునేది ఎక్కువే, శుభ సంకల్పం, శుభ కోరిక ఉన్నాయి, శ్రమిస్తున్నా కానీ ఆటంకం వచ్చేస్తుంది. రెండు చెవులు, రెండు కళ్ళు, నోరు ఉన్నాయి కనుక చూడటం, వినటం, మాట్లాడటం జరుగుతుంది అంటున్నారు కానీ బాబా యొక్క ఒక పాత సూక్తిని గుర్తు ఉంచుకోండి – చూస్తూ కూడా చూడకండి, వింటూ కూడా వినకండి. వింటూ కూడా వాటి గురించి ఆలోచించకండి. వినినా కానీ లోపల ఇముడ్చుకోండి కానీ వ్యాపింప చేయకండి. ఈ పాత సూక్తిని గుర్తు ఉంచు కోవటం తప్పనిసరి. ఎందుకంటే రోజురోజుకీ అందరి యొక్క పాత శరీరం యొక్క ఖాతా పూర్తి అయిపోతూ ఉందో అదేవిధంగా అందరికీ పాత సంస్కారాలనే పాత జబ్బులు కూడా బయటికి వచ్చి సమాప్తి కానున్నవి, అందువలన ఇప్పుడు ఇంకా విషయాలు పెరిగిపోతున్నాయి ఏమిటో! మొదట్లో ఇలాంటివి లేవు అని భయపడకండి. ఒకప్పుడు లేనివి ఇప్పుడు బయటకి వస్తున్నాయి మరియు రావలసిందే. మీ ఇముడ్చుకునేశక్తికి, సహన శక్తికి, సర్దుకునేశక్తికి, నిర్ణయశక్తికి పరీక్షలు ఇవి. 10 సం॥ల క్రిందట వచ్చిన పరీక్షే వస్తుందా ఏమిటి! యమ్. ఎ చదువుకునే సమయంలో బి.ఎ పేపర్ వస్తుందా ఏమిటి? అందువలన ఏమేమి జరుగుతున్నాయో, అవి జరుగుతున్నాయి, ఇవి జరుగుతున్నాయి.... అని అనుకోకండి. ఆటని చూడండి. పరీక్షలో ఉత్తీర్ణులు అవ్వండి. పాస్‌విత్‌ఆనర్ అయిపోండి.

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు – ఉత్తీర్ణులయ్యేటందుకు అన్నింటికంటే సహజ సాధనం – బాప్‌దాదాకి దగ్గరగా ఉండండి. మీకు పనికిరాని దృశ్యాలను దాటవేయండి. అంటే బాబాకి దగ్గరగా ఉండండి, పనికిరాని దృశ్యాలను దాటవేయండి మరియు పరీక్షలో ఉత్తీర్ణులవ్వండి. కష్టమేముంది? టీచర్స్ చెప్పండి, మధువనం వారు చెప్పండి. మధువనం వారు చేతులెత్తండి. మధువనం వారు తెలివైనవారు, ముందుకి వచ్చి కూర్చుంటారు, సరే రండి. బాప్‌దాదాకి కూడా సంతోషం. మీ హక్కు మీరు తీసుకుంటారు కదా? మంచిది, ఈ విషయంలో బాబాకి కోపం లేదు, ముందే కూర్చోండి. మధువనంలో ఉంటున్నారంటే దగ్గరగా కూర్చునే మర్యాద దక్కాలి కదా! కానీ ఉత్తీర్ణులవ్వాలి అనే విషయాన్ని గుర్తు ఉంచుకోండి. మధువనంలో కొత్తకొత్త విషయాలు జరుగుతున్నాయి కదా! దొంగలు కూడా వస్తున్నారు. కొన్ని కొత్త కొత్త విషయాలు జరుగుతున్నాయి. ఇప్పుడు అందరి సమక్షంలో బాప్‌దాదా ఎలా చెప్పగలరు అందువలన కొంచెం గుప్తంగా ఉంచుతున్నారు కానీ అవి ఏమిటో మధువనం వారికి తెలుసు. కానీ వాటి ద్వారా మనోరంజనం చేస్కోండి కానీ అయోమయం అవ్వకండి. అయోమయం అవ్వటం ఒకటి, మనోరంజనంగా భావించి ఆనందంగా దాటేయటం మరొకటి. మరయితే అయోమయం అవ్వటం ఇష్టమా? మధువనం వారు చెప్పండి. అయోమయం అవ్వటం మంచిదా లేక వాటిని దాటేసి మజాగా ఉండటం మంచిదా? దాటేయాలి కదా! ఉత్తీర్ణులు అవ్వాలి కదా! కనుక వాటిని దాటేయండి. పెద్ద విషయమా? పెద్ద విషయం ఏమీ కాదు. విషయాన్ని పెద్దగా చేసుకోవటం అయినా, చిన్నగా చేసుకోవటం అయినా మీ బుద్ధిపైనే ఆధారపడి ఉంది. చిన్న విషయాన్ని పెద్దగా చేయటాన్ని త్రాడుని పాముగా చేయటం అని అజ్ఞాన కాలంలో కూడా అంటూ ఉంటారు. ఇలాంటి ఆటలు

Created by Universal Document Converter

ఆడకండి, ఈ ఆటలన్నింటినీ ఇప్పుడు సమాప్తి చేసేయండి. ఈరోజు విశేష సమాచారం వినిపించాను కదా, బాప్‌దాదా ఇప్పుడు ఒక సహజ పురుషార్థం వినిపిస్తున్నారు, కష్టమైనది కాదు. బాబా సమానంగా అవ్వవలసిందే అని అందరికీ ఇదే సంకల్పం ఉంది. ఉంటే కనుక ఒక చేతితో చప్పట్లు కొట్టండి. తయారవ్వవలసిందే, పక్కాయే కదా! విదేశీయులూ! తయారవ్వవలసిందే కదా! ఇంతమంది టీచర్స్ ఉన్నారు, ఓహో! టీచర్స్‌ది అద్భుతం. బాప్‌దాదా ఈరోజు టీచర్స్ యొక్క శుభవార్త విన్నారు. శుభవార్త ఏమిటో చెప్పండి! టీచర్స్‌కి ఈరోజు గోల్డ్ మెడల్ (స్వర్ణిమ పతకం) లభించింది. ఎవరికైతే గోల్డెన్ మెడల్ లభించిందో వారు చేతులు ఎత్తండి! ఇప్పుడు లభించిన వారు నిల్చోండి! పాండవులకి లభించలేదా! బాబాతో సమానమైన వారు మిగిలిపోకూడదు. పాండవులు బ్రహ్మాబాబాతో సమానమైనవారు, వీరికి మరోవిధమైన గోల్డెన్ లభించింది. వీరికి రాయల్ గోల్డ్ లభించింది. పాండవులకి రాయల్ గోల్డ్ మెడల్ లభించింది. గోల్డెన్ మెడల్ లభించిన వారికి బాబా యొక్క కోటానుకోట్ల సార్లు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

దేశవిదేశాలలో ఉండి వింటున్నారు, పాండవులు అయినా, శక్తులు అయినా, ఏ కార్యానికి నిమిత్తమైనవారికి అయినా పరివారంలో ఉండే ఎవరికైనా ఏదో విశేషత కారణంగా దాదీలు పతకం ఇస్తారు. కనుక ఎవరికి ఏ విశేషత ఆధారంగా లభించినా కానీ అంటే సమర్పణ అయినందుకు లేదా ఏదో ఒక సేవలో విశేషంగా ముందుకి వెళ్ళినటువంటి వారికి దాదీల ద్వారా స్వర్ణపతకం లభించింది. దూరంగా ఉండి వింటున్న వారికి కూడా చాలా చాలా శుభాకాంక్షలు, అలా స్వర్ణపతకాన్ని పొంది దూరంగా కూర్చున్న వారందరి కోసం మీరు ఒక చేతితో చప్పట్లు కొట్టండి, వారు చూస్తున్నారు. మీరు చప్పట్లు కొట్టడం వారు చూస్తున్నారు. వారు కూడా నవ్వుకుంటున్నారు, సంతోషిస్తున్నారు.

బాప్‌దాదా సహజ పురుషార్థం గురించి చెప్తున్నారు - ఇప్పుడు సమయం అకస్మాత్తుగా సమాప్తి కానున్నది, ఒక గంట ముందు కూడా బాప్‌దాదా ప్రకటించరు, ప్రకటించరు మరియు ప్రకటించరు. నెంబరు ఏవిధంగా తయారవుతుంది? అకస్మాత్తుగా జరగకపోతే అది పరీక్ష ఎలా అవుతుంది? అకస్మాత్తుగా జరిగినప్పుడే పాస్‌విత్‌ఆనర్ అనే అంతిమ సర్టిఫికెట్ లభిస్తుంది. అందువలన దాదీల యొక్క ఒక సంకల్పం బాప్‌దాదాకి చేరుకుంది, ఉంది కదా సంకల్పం! బాప్‌దాదా ఇప్పుడు సాక్షాత్కారాల తాళాన్ని తెరవాలి అని దాదీలు అనుకుంటున్నారు. వీరికి ఈ సంకల్పం ఉంది. ఇప్పుడు మీరందరు కూడా కోరుకుంటున్నారు కదా! తాళం బాప్‌దాదా తెరుస్తారా లేక మీరు నిమిత్తమవుతారా? మంచిది, బాప్‌దాదా తాళం తీస్తారు సరేనా! అలాగే అని బాప్‌దాదా అంటున్నారు. (చప్పట్లు కొట్టారు) మొదట పూర్తిగా వినండి. తాళం తీయడానికి బాప్‌దాదా యొక్క ఆలశ్యం ఏముంది? కానీ చేయించేది ఎవరి ద్వారా? ఎవరి ద్వారా చేయిస్తారు? ఎవరు ప్రత్యక్షమవ్వాలి? పిల్లలా లేక బాబాయా? పిల్లల ద్వారా బాబా ప్రత్యక్షమవ్వాలి. ఎందుకంటే జ్యోతిర్బిందు యొక్క సాక్షాత్కారం అయితే తెలివిలేని కొందరు అది ఏమిటో కూడా అర్థం చేసుకోలేరు. అంతిమంలో శక్తులు మరియు పాండవులైన పిల్లల ద్వారా బాబా ప్రత్యక్షం అవ్వాలి. అందువలన బాప్‌దాదా చెప్పేది ఏమిటంటే బాబా సమానంగా తయారవ్వవలసిందే అని పిల్లలందరి సంకల్పం ఒక్కటే అయినప్పుడు, ఈ విషయంలో మరో ఆలోచన లేదు కదా! అందరి ఆలోచన ఒక్కటే కదా! దీని గురించి ముందే చేయి ఎత్తారు. కనుక బ్రహ్మాబాబాను అనుసరించండి. అశరీరిగా, బిందువుగా

Created by Universal Document Converter

స్వతహాగానే అయిపోతారు. కానీ బ్రహ్మాబాబాపై అందరికీ ప్రేమ ఉంది కదా! ప్రేమ ఉన్నట్లుగా బాబా చూడటం జరిగింది. మామూలుగా అయితే అందరికీ ఉంది కానీ విదేశీయులకి బ్రహ్మాబాబాపై ఎక్కువ ప్రేమ ఉంది. కళ్ళ ద్వారా చూడలేదు కానీ అనుభవం అనే నేత్రం ద్వారా ఎక్కువమంది విదేశీయులు బ్రహ్మాబాబాని చూశారు మరియు ప్రేమ కూడా ఎక్కువ ఉంది. భారతదేశంలో కూడా ఇటువంటి గోపగోపికలు ఉన్నారు అయినా కానీ అప్పుడప్పుడు బాప్‌దాదా విదేశీయుల యొక్క అనుభవాలను వింటుంటారు. భారతవాసీయులు కొద్దిగా గుప్తంగా ఉంచుతారు కానీ వారయితే బ్రహ్మాబాబాతో తమ కథలన్నీ చెప్తారు. బాప్‌దాదా కూడా వింటూంటారు మరియు ఇతరులకు కూడా చెప్తున్నారు, విదేశీయులకు శుభాకాంక్షలు. లండన్, అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, ఆసియా, రష్యా, జర్మనీ... నలువైపుల ఉన్న విదేశీయులందరు దూరంగా ఉండి కూడా వింటున్నారు, వారికి కూడా బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. విశేషంగా బ్రహ్మాబాబా శుభాకాంక్షలు ఇస్తున్నారు. భారతీయులు కొద్దిగా గుప్తంగా ఉంచుతారు, అంతగా ప్రసిద్ధి చేయలేరు, గుప్తంగా ఉంచుతారు. ఇప్పుడు ప్రత్యక్షం చేయండి. భారతదేశంలో కూడా చాలా మంచి మంచి వారు ఉన్నారు. ఎటువంటి గోపికలు ఉన్నారంటే వారి అనుభవాన్ని ప్రధానమంత్రి లేదా ప్రెసిడెంట్ వంటివారు విన్నా కానీ వారి కళ్ళ నుండి కూడా నీళ్ళు వచ్చేస్తాయి. అటువంటి అనుభవం వారికి ఉంది కానీ గుప్తంగా ఉంచుతారు. హృదయాన్ని తెరవరు, అవకాశం కూడా తక్కువ లభిస్తుంది. బాప్‌దాదా చెప్తున్నారు – అందరికీ బ్రహ్మాబాబాపై ప్రేమ అయితే ఉంది అందువలనే మిమ్మల్ని మీరు ఏమని పిలుచుకుంటారు? బ్రహ్మాకుమారీ అనా లేక శివకుమారీ అనా? బ్రహ్మాకుమారీ అనే పిలిపించుకుంటారు కదా, అంటే బ్రహ్మాబాబా అంటే ప్రేమ ఉంది అనే కదా! అశరీరిగా అవ్వటంలో కొంచెం శ్రమ అనిపించవచ్చు కానీ బ్రహ్మాబాబా ఇప్పుడు ఏ రూపంలో ఉన్నారు? ఏ రూపంలో ఉన్నారు? చెప్పండి? (ఫరిస్తా రూపంలో ఉన్నారు) కనుక బ్రహ్మాతో ప్రేమ ఉండటం అంటే ఫరిస్తా రూపంతో ప్రేమ కలిగి ఉండటం. బిందువుగా అవ్వటం కష్టమనిపిస్తుంది కానీ ఫరిస్తా అవ్వటం అనేది దానికంటే సహజమే కదా! చెప్పండి, దానికంటే సహజమేనా? బిందురూపం కంటే ఫరిస్తా రూపంగా అవ్వటం సహజం కదా! బిందు రూపంలో ఉండాలంటే అప్పుడప్పుడు కర్మ చేస్తూ వ్యక్త శరీరంలో రావలసి ఉంటుంది కనుక కష్టమనిపించవచ్చు. వైజ్ఞానికులు కరెంట్ ఆధారంగా పనిచేసే రోబోట్‌ను తయారుచేశారని బాప్‌దాదా విన్నారు, చూడకపోయినా కానీ విన్నారు కదా! విన్నారా అందరూ! మాతలు విన్నారా! మీకు చిత్రాన్ని చూపిస్తారు. కరెంట్ ఆధారంగా రోబోట్ అన్ని పనులూ చేస్తుంది, వేగంగా కూడా చేస్తుంది, కరెంట్ ఆధారంగా పని చేస్తుంది. విజ్ఞానం యొక్క ప్రత్యక్ష రుజువు ఇది. అదేవిధంగా శాంతిశక్తి ద్వారా, శాంతి యొక్క ప్రకాశం ద్వారా మీరు కర్మ చేయలేరా? చేయలేరా? ఇంజనీర్‌లు మరియు వైజ్ఞానికులు కూర్చున్నారు కదా! చేతులెత్తండి! నిల్చోండి. మీరు కూడా ఒక ఆత్మిక రోబోట్ వలె స్థితిని తయారుచేస్కోండి. వీరినే ఆత్మిక కర్మయోగులు అని అంటారు. ఫరిస్తా, కర్మయోగి. ముందుగా మీరు తయారవ్వాలి. ఇంజనీర్‌లు, విజ్ఞానం వారు మొదట మీరు అనుభవం చేసుకోవాలి. చేసుకుంటారా? చేయగలరా? మంచిది, ఇటువంటి ప్లాన్ తయారుచేయండి. నడుస్తూ, తిరుగుతూ ఈవిధమైన ఆత్మిక కర్మయోగి ఫరిస్తాలుగా చూడాలని బాప్‌దాదా అనుకుంటున్నారు. అమృతవేళ మేల్కోండి, బాప్‌దాదాని కలుసుకోండి, ఆత్మిక సంభాషణ చేయండి, వరదానం తీస్కోండి. ఏది చేయాలంటే అది చేయండి కానీ రోబో

Created by Universal Document Converter

అమృతవేళ బాప్‌దాదా నుండి కర్మయోగి ఫరిస్తా భవ! అనే వరదానాన్ని తీసుకుని కార్యవ్యవహారాలలోకి రండి. ఇలా చేయగలరా? మీది బుద్ధి ఉపయోగించవలసిన విభాగం (అకౌంట్స్ విభాగం), ఇలా చేయగలరా?

మధువనం వారు చేతులెత్తండి. చేతులు పెద్దగా ఎత్తండి, చిన్నగా ఎత్తారు. మధువనంలో అక్కయ్యలు చేతులెత్తారు. మధువనం యొక్క తరంగాలు నలువైపులకి వ్యాపిస్తాయి. ఫరిస్తా రూపంలో, కర్మయోగియై, డబల్ లైట్‌గా, ప్రకాశమయ శరీరం ద్వారా తేలికయై కర్మ చేస్తున్నాను అని భావించాలి. మాట్లాడినా కానీ ఫరిస్తా రూపంలో, పని చేసినా కానీ ఫరిస్తా రూపంలో చేయండి. ఏ విషయంతో ఎవరికి పని ఉందో వారు ఒక్కరే వినాలి, ఇతరులు వినకూడదు.

వాతావరణం ఎందుకు తయారవుతుంది? ఏ చిన్న విషయం గురించి అయినా కానీ అటువంటి వాతావరణం ఎందుకు తయావుతుందంటే ఆ విషయం మాట్లాడేటప్పుడు ఆ విషయంతో సంబంధం లేనివారి చెవుల్లో కూడా పడేలా మాట్లాడతారు. అప్పుడు వారికి కూడా వ్యర్ధ సంకల్పాలు నడవటం ప్రారంభమవుతుంది. అందువలన ఫరిస్తా అంటే ఆ విషయంతో ఎవరికి పని ఉందో వారే వినాలి. ఎంత వరకు అవసరమో అంత వరకే మాట్లాడాలి, కథగా తయారుచేసి చెప్పకండి. విషయాన్ని కథగా చేయకండి. కథల్లో తప్పక కల్తీ ఉంటుంది మరియు కథలు పెద్దగా ఉంటాయి. బ్రహ్మాబాబా యొక్క ప్రేమకు బదులివ్వటం అంటే బ్రహ్మాబాబా సమానంగా కర్మయోగి ఫరిస్తా భవ!

బాప్‌దాదా చెప్పేది ఇదే – ఈ స్థితి యొక్క భూమిని తయారుచేయండి అప్పుడు బాప్‌దాదా పిల్లల ద్వారా సాక్షాత్ బబా యొక్క సాక్షాత్కారం తప్పక చేయిస్తారు. సాక్షాత్ బాబా మరియు సాక్షాత్కారం – ఈ రెండు మాటలను గుర్తు ఉంచుకోండి. కేవలం ఫరిస్తా అంతే. సేవ చేస్తున్నా కానీ ఉన్నత స్థితి నుండి ఫరిస్తాగా వచ్చారు, సందేశం ఇచ్చారు తిరిగి పైకి వెళ్ళిపోయారు అంటే ఉన్నత స్మృతిలోకి వెళ్ళిపోయారు.

ఇప్పటి సమయాన్ని అనుసరించి అక్కడక్కడ నీటి కోసం ఎలాగైతే దప్పికతో ఉన్నారో అలాగే వర్తమాన సమయంలో శుద్ధమైన, శాంతిమయ, సుఖమయ తరంగాల కోసం దప్పికగా ఉన్నారు. ఫరిస్తా రూపం ద్వారానే తరంగాలను వెదజల్లగలరు. ఫరిస్తా అంటే సదా ఉన్నత స్థితిలో ఉండేవారు. ఫరిస్తా అంటే పాత ప్రపంచం మరియు పాత సంస్కారాలతో సంబంధం లేదు. ప్రపంచ పరివర్తన అనేది మీ అందరి సంస్కార పరివర్తన గురించి ఆగి ఉంది. కనుక ఈ కొత్త సంవత్సరంలో సంస్కారాల పరివర్తన యొక్క లక్ష్యం పెట్టుకోండి. స్వయం యొక్క మరియు సహయోగం ద్వారా ఇతరుల యొక్క సంస్కారాలను కూడా పరివర్తన చేయాలి. ఎవరైనా బలహీనంగా ఉంటే సహయోగం ఇవ్వండి కానీ వర్ణించకండి, వాతావరణాన్ని తయారుచేయకండి. సహయోగమివ్వండి. ఈ సంవత్సరం యొక్క టాపిక్ – సంస్కారాల పరివర్తన. ఫరిస్తా సంస్కారాలు మరియు బ్రహ్మాబాబా సమాన సంస్కారాలు ఉండాలి. ఇది సహజ పురుషార్ధమేనా లేక కష్టమా? కొంచెం కొంచెం కష్టమా? కష్టం కాదా? ఎప్పుడూ కూడా ఏ విషయం కష్టంగా ఉండదు, మీ బలహీనతయే కష్టంగా చేస్తుంది. అందువలన బాప్‌దాదా చెప్తున్నారు – ఓ మాస్టర్ సర్వశక్తివంతులైన పిల్లలూ! ఇప్పుడు శక్తుల యొక్క వాయుమండలాన్ని వ్యాపింపచేయండి. వాయుమండలానికి ఇప్పుడు మీరు చాలా చాలా చాలా అవసరం. ఎలాగైతే ప్రపంచంలో [illegible] కాలుష్యం అనే

Created by Universal Document Converter

సమస్య ఉందో అదేవిధంగా విశ్వంలో ఒక ఘడియ అయినా మనస్సుకి శాంతి సుఖం యొక్క వాయుమండలం అవసరం ఎందుకంటే మనస్సు యొక్క కాలుష్యం ఎక్కువగా ఉంది. ఈ కాలుష్యం వాయుకాలుష్యం కంటే ఎక్కువగా ఉంది. మంచిది.

బాప్‌దాదా సమానంగా అవ్వవలసిందే అనే లక్ష్యం పెట్టుకున్న నలువైపుల ఉన్న వారందరికీ, నిశ్చయబుద్ధి విజయీ ఆత్మలకు, సదా పాత ప్రపంచాన్ని మరియు పాత సంస్కారాలను దృఢ సంకల్పం ద్వారా పరివర్తన చేసే మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మలకు, సదా ఏ కారణంగానైనా, పరిస్థితుల వలన అయినా, స్వభావ సంస్కారాల వలన అయినా కానీ బలహీనంగా ఉన్న మీ తోటి ఆత్మలకు సహయోగాన్ని ఇచ్చేవారికి, కారణాన్ని చూడకుండా నివారణ చేసే ధైర్యవంతులైన ఆత్మలకు, సదా బ్రహ్మాబాబా యొక్క స్నేహానికి బదులు ఇచ్చే కర్మయోగి ఫరిస్తా ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పొదుపు యొక్క ఖాతా జమ చేసుకుని అఖండ మహాదాని అవ్వండి ..... 31-12-2000

ఈరోజు నవయుగ రచయిత తన యొక్క నవయుగ అధికారి పిల్లలను చూస్తున్నారు. ఈరోజు పాత యుగంలో సాధారణమైనవారు మరియు రేపు క్రొత్త యుగంలో రాజ్యాధికారి పూజ్యులు. ఈరోజు మరియు రేపటి ఆట. ఈరోజు ఏమిటి మరియు రేపు ఏమిటి! అనన్య జ్ఞానీ ఆత్మల ఎదురుగా రాబోయే రేపు కూడా ఈరోజు వలె స్పష్టంగా కనిపిస్తుంది. మీరందరు క్రొత్తసంవత్సరాన్ని జరుపుకోవడానికి వచ్చారు కానీ బాప్‌దాదా క్రొత్తయుగాన్ని చూస్తున్నారు. క్రొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు తమతమ క్రొత్త ప్లాన్స్ తయారుచేసుకునే ఉంటారు. ఈరోజు పాత సంవత్సరం యొక్క సమాప్తి, సమాప్తిలో సంవత్సరమంతటి ఫలితం చూస్తారు. అదేవిధంగా ఈరోజు బాప్‌దాదా కూడా ప్రతి ఒక బిడ్డ యొక్క ఫలితం చూసారు. బాప్‌దాదాకి అయితే చూడడానికి సమయం పట్టదు. ఈరోజు విశేషంగా పిల్లలందరి యొక్క జమఖాతా చూసాను. పురుషార్ధం అయితే పిల్లలందరు చేసారు, స్మృతిలో కూడా ఉన్నారు, సేవ కూడా చేసారు, లౌకిక అలౌకిక పరివారం యొక్క సంబంధ, సంపర్కాలను కూడా నిలుపుకున్నారు. కానీ ఈ మూడు విషయాలలో జమఖాతా ఎంత ఉంది? ఈరోజు బాప్‌దాదా వతనంలో జగదాంబ మాతని ప్రత్యక్షం చేసారు. (దగ్గు వచ్చింది) ఈరోజు బాజా (డప్పు) కొద్దిగా పాడయింది కానీ మ్రోగించాలి కదా! బాప్‌దాదా మరియు మమ్మా కలిసి పిల్లల యొక్క జమాఖాతాను చూసారు. పొదుపు చేసి ఎంత జమ చేసుకున్నారు? అని చూశారు. చూసినది ఏమిటి? అందరూ నెంబర్‌వారీయే కానీ ఎంత జమ ఖాతా ఉండాలో అంత లేదు, తక్కువగా ఉంది. అప్పుడు జగదాంబ మాత ప్రశ్నించారు - స్మృతి అనే సబ్జక్టులో కొంతమంది పిల్లల యొక్క లక్ష్యం మంచిగా ఉంది, పురుషార్ధం కూడా మంచిగా ఉంది అయినప్పటికీ జమఖాతా ఎంత ఉండాలో అంత లేకుండా తక్కువగా ఎందుకు ఉంది?

Created by Universal Document Converter

ఇలా ఆత్మికసంభాషణ జరిగి, జరిగి ఇదే ఫలితం ఏమి వచ్చిందంటే యోగాభ్యాసం అయితే చేస్తున్నారు కానీ యోగస్థితి యొక్క శాతం సాధారణంగా ఉన్న కారణంగా జమా ఖాతా కూడా సాధారణంగానే ఉంటుంది, యోగం చేసుకోవాలి అనే లక్ష్యం మంచిగా ఉంది, కానీ యోగానికి ఫలితం- యోగయుక్త, యుక్తీయుక్త మాట మరియు నడవడిక; దీనిలో లోపం ఉన్న కారణంగా యోగం చేసే సమయంలో మంచిగా ఉంటున్నారు కానీ యోగి అనగా యోగం యొక్క ప్రభావం జీవితం అంతా ఉండాలి. అందువలనే సమయం అంతా జమా ఇవ్వటం లేదు, అప్పుడప్పుడు మాత్రమే అవుతుంది. నడుస్తూ నడుస్తూ స్మృతి శాతం సాధారణం అయిపోతుంది. అప్పుడు చాలా తక్కువ జమ అవుతుంది.

రెండవది – సేవ గురించి ఆత్మిక సంభాషణ జరిగింది. సేవ అయితే చాలా చేస్తున్నారు, రాత్రి పగలు బిజీగా కూడా ఉంటున్నారు. చాలా మంచి మంచి ప్లాన్స్ తయారు చేస్తున్నారు మరియు సేవ యొక్క వృద్ధి కూడా బాగా జరుగుతుంది. అయినా కానీ ఎక్కువమంది యొక్క జమా ఖాతా తక్కువగా ఎందుకు ఉంది? ఆత్మిక సంభాషణలో తేలిన విషయం ఏమిటంటే సేవ అయితే అందరూ చేస్తున్నారు, స్వయాన్ని బిజీగా ఉంచుకునే పురుషార్థం కూడా బాగా చేస్తున్నారు. అయినా కానీ జమా ఖాతా తక్కువగా ఉండటానికి కారణం ఏమిటి? ఆత్మికసంభాషణలో కారణం ఏమి వచ్చింది అంటే – సేవ ద్వారా బలం కూడా లభిస్తుంది మరియు ఫలం కూడా లభిస్తుంది. బలం అంటే స్వయం యొక్క హృదయం యొక్క సంతుష్టత, ఫలం అంటే సర్వుల సంతుష్టత. సేవ చేసారు, కష్టపడ్డారు, సమయాన్ని వినియోగించారు కానీ సేవ ద్వారా మనస్సు యొక్క సంతుష్టత, సర్వుల సంతుష్టత అనుభవం అవ్వాలి. మీతో పాటు ఉన్నవారికి, ఎవరికి సేవ చేసామో వారి మనస్సులో సంతుష్టత అనుభవం చేసుకోవాలి అంతేకానీ చాలా బావుంది, చాలా బావుంది అనేసి వెళ్ళిపోకూడదు. వారి మనస్సుకి సంతుష్టత యొక్క అల అనుభవం కావాలి. చాలా మంచిగా విన్నాం అనటం వేరే విషయం కానీ ఏదో లభించింది, ఏదో పొందాము అని వారికి అనిపించాలి. దీని గురించి బాప్‌దాదా గతంలో చెప్పారు – 1. బుద్ధి వరకు బాణం వేయటం. 2. మనస్సుకి బాణం వేయటం. చాలా బాగా జరిగింది, చాలా బాగా జరిగింది అని మిమ్మల్ని మీరు సంతోషం చేసుకునే సంతుష్టత కాదు, స్వయం మరియు సర్వుల యొక్క మనస్సు అంగీకరించాలి. మరోవిషయం ఏమిటంటే సేవ చేశారు మరియు దాని యొక్క ఫలితాన్ని మీరు స్వీకరించారు అంటే నేను చేశాను, నేను చేశాను అని స్వీకరించారంటే సేవాఫలాన్ని తినేసినట్లే. జమ కాలేదు. బాప్‌దాదా చేయిచారు అని ధ్యాస బాప్‌దాదా వైపుకి ధ్యాస ఇప్పించాలి కానీ ఈ అక్కయ్య చాలా మంచివారు, ఈ అన్నయ్య చాలా మంచివారు అని మీ ఆత్మ వైపుకి కాదు. బాప్‌దాదా వీరిని చాలా మంచిగా తయారు చేశారు అని అనుభవం చేయిచటమే జమ ఖాతాను పెంచుకోవటం. అందువలనే ఫలితం మొత్తంలో చూసింది ఏమిటంటే శ్రమ ఎక్కువ, సమయం మరియు శక్తి ఎక్కువ జమ ఖాతా తక్కువ. జమఖాతాను పెంచుకునే తాళంచెవి చాలా సహజమైనది. అది వజ్ర తాళంచెవి, స్వర్ణిమ తాళంచెవిని ఉపయోగిస్తున్నారు కానీ జమ చేసుకునే తాళంచెవి వజ్రాలది. అది ఏమిటంటే నిమిత్త భావం మరియు నిర్మాన భావం. ముందు వెనుక అనుకోవటం కాదు, సేవ చేసే సమయంలో నిమిత్తభావం, నిర్మాణభావం ఉండాలి మరియు ప్రతీ ఆత్మ పట్ల, వారు మీ సహయోగులు అయినా లేదా మీరు ఎవరికి సేవ చేస్తున్నారో వారి పట్ల అయినా, ఇద్దరి

Created by Universal Document Converter

పట్ల నిస్వార్ధ శుభభావన మరియు శుభస్నేహం ఉండాలి. ఈ విధి ద్వారా సేవ చేసేవారి జమఖాతా ఎలా పెరిగిపోతుందో బాప్‌దాదా జగదాంబ మాతకు చూపించారు. ఎలా పెరుగుతుందంటే కేవలం ఒక్క సెకనులో అనేక గంటల జమా ఖాతా తయారయిపోతుంది. వేగంగా టిక్,టిక్,టిక్ అన్నట్లుగా యంత్రంలో వచ్చేస్తుంది. ఇది చూసి జమ చేసుకోవటం చాలా సహజం అని జగదాంబ మాత చాలా సంతోషపడుతున్నారు. బాప్‌దాదా మరియు జగదంబ సరస్వతి ఇద్దరి యొక్క సలహా ఏమిటంటే ఇప్పుడు క్రొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది కనుక జమాఖాతాను పరిశీలించుకోండి – రోజంతటిలో పొరపాట్లు చేయలేదు కానీ సమయం, సంకల్పం, సేవ, సంబంధ, సంపర్కంలో స్నేహం మరియు సంతుష్టత ద్వారా ఎంత జమ చేసుకున్నాను? కొంతమంది పిల్లలు కేవలం ఈరోజు ఏమి చెడు చేయలేదు కదా, ఎవరికి దు:ఖం ఇవ్వలేదు అని పరిశీలించుకుంటున్నారు కానీ మొత్తం రోజంతటిలో శ్రేష్ఠ సంకల్పాల ఖాతా ఎంత జమ చేసుకున్నాను? అని పరిశీలించుకోండి. శ్రేష్ఠ సంకల్పం ద్వారా సేవాఖాతా ఎంత జమ అయ్యింది? ఏదోక కార్యంతో ఎంతమంది ఆత్మలకు సుఖానిచ్చాను? యోగం చేసారు కానీ యోగం యొక్క శాతం ఏవిధంగా ఉంది? ఈరోజు ఆశీర్వాదాల ఖాతాను ఎంత జమ చేసుకున్నాను?... ఇలా పరిశీలించుకోండి.

ఈ క్రొత్త సంవత్సరంలో ఏమి చేయాలి? మనస్సు ద్వారా, వాచా ద్వారా, కర్మణా ద్వారా ఏది చేస్తున్నా కానీ సమయం అనుసరించి మనస్సులో ఏమి ధ్యాస ఉండాలంటే నేను అఖండ మహాదానిగా అవ్వాల్సిందే. మహాదాని కాదు, అఖండ మహాదాని అవ్వాలి. అఖండంగా అవ్వాలి. మనస్సుతో శక్తుల దానం, వాచాతో జ్ఞాన దానం మరియు మీ కర్మ ద్వారా గుణదానం చేయాలి. ఈనాటి ప్రపంచంలో బ్రాహ్మణపరివారం అనే ప్రపంచంలో అయినా, అజ్ఞానీల ప్రపంచంలో అయినా వినడానికి బదులు చూడాలనుకుంటున్నారు, చూసి చేయాలనుకుంటున్నారు. మీ అందరికి సహజంగా ఎందుకు అనిపిస్తుంది? బ్రహ్మాబాబాని కర్మలో గుణదానమూర్తిగా చూసారు. జ్ఞానదానం అయితే చేస్తునే ఉంటారు కానీ ఈ సంవత్సరం విశేషంగా ప్రతి ఆత్మకు గుణదానం అంటే మీ జీవితం యొక్క గుణాల ద్వారా సహయోగం ఇవ్వాలి అనే ధ్యాస పెట్టుకోండి. బ్రాహ్మణులకు అయితే దానమివ్వరు కదా, సహయోగమివ్వాలి. ఏది ఏమైపోయినా, ఎవరు ఎంత అవగుణాలతో ఉన్నవారు అయినా కానీ నేను నా జీవితం ద్వారా, కర్మ ద్వారా, సంపర్కం ద్వారా గుణదానం అంటే సహయోగిగా అవ్వాలి అని అనుకోవాలి. దీనిలో ఇతరులను చూడకూడదు – వీరు చేయకపోతే నేను ఎలా చేయను, వీరు కూడా ఇలాగే ఉన్నారు అని అనకండి. బ్రహ్మాబాబా శివబాబాను చూసారు. కనుక ఒకవేళ మీరు చూడాలనుకుంటే బ్రహ్మాబాబాని చూడండి. దీనిలో ఇతరులను చూడకుండా; ఎవరు చేస్తారో వారే అర్జునులు అనే లక్ష్యం పెట్టుకోండి అంటే ఎవరైతే స్వయం నిమిత్తం అవుతారో వారే నెంబర్‌వన్ అర్జునునిగా అవుతారు. బ్రహ్మాబాబా నెంబర్‌వన్ అర్జునుడిగా అయ్యారు. ఒకవేళ ఇతరులను చూసి చేస్తే నెంబర్‌వారీలోకి వస్తారు కానీ నెంబర్‌వన్ అవ్వరు. చేతులు ఎత్తండి అని అంటే అందరు నెంబర్‌వన్‌లోనే ఎత్తుతున్నారా లేక నెంబర్‌వారీలో ఎత్తుతున్నారా? మరయితే ఏ లక్ష్యం పెట్టుకుంటారు? అఖండ మహాదాని మరియు స్థిరంగా అవ్వాలి. ఎవరు ఎంత చలింపచేసినా చలించకూడదు. అందరూ ఇలాగే ఉన్నారు, నిన్ను నీవు చంపుకోవటం ఎందుకు, అందరిలో కలిసిపో అని ఒకరికొకరు చెప్పుకుంటారు. ఇలా మనల్ని బలహీనంగా చేసే సహయోగులు చాలామంది దొరుకుతారు. కానీ ధైర్యాన్ని, ఉల్లాసాన్ని పెంచే

Created by Universal Document Converter

సహయోగులు బాప్‌దాదాకి కావాలి. ఏమి చేయాలో అర్థమైందా! సేవ చేయండి, ఇంకా బాగా చేయండి కానీ జమా ఖాతా పెంచుకునే విధంగా చేయండి. మొదట స్వసేవ తర్వాత సర్వుల సేవ. మరో విషయాన్ని కూడా బాప్‌దాదా గమనించారు, చెప్పనా?

ఈరోజు చంద్రుడు మరియు సూర్యుని యొక్క మిలనం కదా! జగదంబ మాత బాప్‌దాదాకి చాలా నెమ్మదిగా, మంచి పద్ధతితో ఒక విషయం చెప్పారు, జగదంబ అన్నారు - ఎడ్వాన్స్ పార్టీ వారు ఎంతవరకు ఎదురుచూడాలి? ఎందుకంటే మీరు ఎడ్వాన్స్‌స్థితిలోకి వెళ్తే ఎడ్వాన్స్‌పార్టీ వాళ్ళ కార్యం పూర్తయిపోతుంది. అయితే జగదంబ మాత ఏ విషయం చెప్పారు? బాప్‌దాదాకి అయితే తెలుసు అయినా కానీ ఈరోజు ఆత్మికసంభాషణ కదా! జగదంబ అన్నారు - నేను కూడా మధువనం మరియు సేవాకేంద్రాలు అన్నీ తిరుగుతాను. ఆమె నవ్వుతూ నవ్వుతూనే సైగ చేసినట్లు చెప్పేవారు, డైరెక్టుగా చెప్పేవారు కాదు, జగదాంబను చూసిన వారికి ఈ విషయం తెలుసు. అదేవిధంగా ఇప్పుడు కూడా అన్నారు - ఈరోజుల్లో ఒక విశేషత కనిపిస్తుంది, ఏ విశేషత? ఈరోజుల్లో అనేక రకాలైన సోమరితనం వచ్చేసింది. ఒకొక్కకరికి ఒక్కోవిధమైన సోమరితనం ఉంది. అయిపోతుంది, చేసేస్తాము .... వారయితే చేస్తున్నారు కదా, మేము కూడా చేస్తున్నాము .... ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది, నడుస్తూనే ఉంటుంది... భాష ఈవిధంగా ఉంది. సోమరితనం అనేది సంకల్పంలో అయితే ఉండనే ఉంది కానీ మాటల్లో కూడా ఉంది. ఈ క్రొత్త సంవత్సరంలో దీని కొరకు ఏదైనా యుక్తి పిల్లలకి చెప్పమని బాప్‌దాదా అన్నారు. జగదంబ మాత సదా ఒక సూక్తిని ధారణ చేసేవారు జ్ఞాపకం ఉందా? ఎవరికి జ్ఞాపకం ఉంది? (యజమాని యొక్క ఆజ్ఞ నన్ను నడిపిస్తుంది.) అప్పుడు జగదంబ అన్నారు - మమ్మల్ని బాప్‌దాదా నడిపిస్తున్నారు, ఆయన ఆజ్ఞానుసారం ప్రతీ అడుగు వేస్తున్నాను, మమ్మల్ని నడిపించేవారు స్వయం బాబా అని సదా ఈ ధారణ చేస్తే, ఈ స్మృతి ఉంటే ఇక దృష్టి ఎక్కడికి వెళ్తుంది? నడిచేవారికి నడిపించేవారిపైనే దృష్టి ఉంటుంది, మరోవైపు ఉండదు. చేసిచేయించేవారు నన్ను నిమిత్తం చేసి చేయిస్తున్నారు, నడిపిస్తున్నారు. భాద్యత చేయించేవానిది. అప్పుడు సేవలో ఏదైతే తల బరువు అనిపిస్తుందో అది తేలిక అయిపోయి సదా ఆత్మిక గులాబీ పుష్పం వలె అయిపోతారు. ఏమి చేయాలో అర్థమైందా? అఖండ మహాదాని అవ్వాలి. క్రొత్త సంవత్సరం జరుపుకోవడానికి అందరూ పరుగు పరుగున వచ్చారు, మంచిది, హౌస్‌ఫుల్ అయిపోయింది. మంచిది నీళ్ళు దొరుకుతున్నాయి కదా! నీళ్ళు లభించాయా? అయినప్పటికీ నీరు గురించి శ్రమ చేసినవారికి శుభాకాంక్షలు. ఇన్ని వేల మందికి నీరు చేర్చటం అంటే సామాన్య విషయం కాదు, రెండు, నాలుగు బకెట్లు కాదు కదా! రేపు అయితే అందరూ వచ్చిపోయే మేళాలో ఉంటారు. అందరు విశ్రాంతిగా ఉన్నారు కదా! తుఫాను కొద్దిగా పరీక్ష పెట్టింది. కొద్దిగా చలిగా అనిపించింది కానీ అందరు బాగానే ఉన్నారా? పాండవులు మంచిగా ఉన్నారా? మంచిది, కుంభమేళా కంటే బాగుంది కదా! మంచిది, మూడు అడుగుల స్థలం అయితే లభించింది కదా! మంచాలు లభించలేదు కానీ మూడు అడుగుల స్థలం అయితే లభించింది కదా!

క్రొత్త సంవత్సరంలో నలువైపుల ఉన్న పిల్లలు; దేశంలో మరియు విదేశాలలో కూడా క్రొత్త సంవత్సర మహోత్సవాన్ని చూస్తున్నారు. బుద్ధి ద్వారా చూస్తున్నారు, చెవుల ద్వారా వింటున్నారు. మధువనంలో కూడా చూస్తున్నారు. మధువనం వారు కూడా యజ్ఞ రక్షకులై సేవా పాత్రను

Created by Universal Document Converter

అభినయించారు, చాలా మంచిది! బాప్‌దాదా దేశ, విదేశీయులతో పాటు సేవకు నిమిత్తమైన మధువన నివాసీయులకి కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిది! గ్రీటింగ్‌కార్డులు చాలా వచ్చాయి. గ్రీటింగ్‌కార్డులు గొప్పేమీ కాదు కానీ వీటిలో మీ మనస్సు యొక్క స్నేహం దాగి ఉంది. కనుక బాప్‌దాదా కార్డ్‌ల అందాన్ని చూడటం లేదు, ఎంతో విలువైన మనస్సు యొక్క స్నేహం నిండి ఉందో అని చూస్తున్నారు. అందరు తమతమ మనస్సు యొక్క స్నేహాన్ని పంపారు. ఇటువంటి స్నేహి ఆత్మలకు విశేషంగా ఒక్కొకరి పేరు చెప్పటం కుదరదు కదా కానీ బాప్‌దాదా మీ కార్డ్‌కి బదులుగా అలాంటి పిల్లలకు స్నేహంతో నిండిన గౌరవాన్ని (రిగార్డ్) ఇస్తున్నారు. స్మృతి ఉత్తరాలు, టెలిఫోన్, కంప్యూటర్స్, ఈ మెయిల్ ఇలా సాధనాలు ఏవైతే ఉన్నాయో ఆ సాధనాలన్నింటి ద్వారా కంటే ముందుగా సంకల్పమే మొదట బాప్‌దాదా దగ్గరికి చేరుతుంది. ఆ తర్వాత మీ కంప్యూటర్‌లో ఈ మెయిల్ రూపంలో వస్తుంది. పిల్లల యొక్క స్నేహం బాప్‌దాదా దగ్గరికి ప్రతి సమయం చేరుతూనే ఉంటుంది. కానీ ఈరోజు విశేషంగా కొంతమంది క్రొత్త సంవత్సరం యొక్క ప్లాన్స్ కూడా వ్రాసారు, ప్రతిజ్ఞలు కూడా చేసారు, జరిగిపోయిందేదో జరిగిపోయినదిగా భావించి ముందుకు వెళ్ళే ధైర్యం కూడా పెట్టుకున్నారు. అందరికీ బాప్‌దాదా ఏమి చెప్తున్నారంటే చాలా, చాలా శభాష్ పిల్లలూ! శభాష్!!

మీరందరూ కూడా సంతోషిస్తున్నారు కదా! వారు కూడా సంతోషి స్తున్నారు. ఇప్పుడు బాప్‌దాదా మనస్సులో ఆశ ఏమిటంటే దాత పిల్లలైన ప్రతీ ఒక్కరూ దాత అవ్వండి. ఇది కావాలి, ఇది జరగాలి, ఇది చేయాలి అని అడగకండి. దాతగా అవ్వండి, ఒకరినొకరు ముందుకి తీసుకువెళ్ళటంలో విశాలహృదయులు అవ్వండి. మాకు పెద్దవాళ్ళ ప్రేమ కావాలి అని చిన్నవారు బాప్‌దాదాతో అంటున్నారు  మరయితే పెద్దవారికి గౌరవం ఇవ్వండి అని చిన్నవారికి బాప్‌దాదా చెప్తున్నారు. అప్పుడు మీకు ప్రేమ లభిస్తుంది. గౌరవం ఇవ్వటమే గౌరవం తీసుకోవటం, గౌరవం అనేది మామూలుగా లభించదు. ఇవ్వటమే తీసుకోవటం. మీ జడ చిత్రాలు ఇస్తున్నాయి కదా! దేవత అంటేనే ఇచ్చేవారు అని అర్ధం. దేవీ అంటే కూడా ఇచ్చేవారే. చైతన్య దేవీదేవతలైన మీరు దాత అవ్వండి, ఇవ్వండి. అందరూ దాతగా  ఇచ్చేవారిగా అయిపోతే తీసుకునేవారు ఇక ఉండరు కదా! అప్పుడు నలువైపులా సంతుష్టత యొక్క ఆత్మిక గులాబీల సువాసన వ్యాపిస్తుంది, విన్నారా.

కనుక క్రొత్త సంవత్సరంలో పాత బాష మాట్లాడకూడదు. కొందరు పాత బాష మాట్లాడతారు, అది బావుండటం లేదు. పాత మాట, పాత నడవడిక, పాత ఏ అలవాటుతో బలహీనం అవ్వకండి. ప్రతీ విషయం కొత్తగా ఉందా అని మిమ్మల్ని మీరు అడగండి. ఏమి క్రొత్తదనం చేశారు? కేవలం 21వ శతాబ్ధం జరుపుకోవటమేనా? ఈ 21 వ శతాబ్ధంలో 21 జన్మల సంపూర్ణ వారసత్వం పొందాల్సిందే. పొందాలి కదా!

**నలువైపులా ఉన్నటువంటి నవయుగ అధికారి శ్రేష్ట ఆత్మలకి, పిల్లలందరికీ, సదా ప్రతి అడుగులో కోటానుకోట్ల సంపాదన చేసుకునే ఆత్మలకు, సదా స్వయాన్ని బ్రహ్మాబాబా సమానంగా సర్వులకి ఒక ఉదాహరణగా, సాధారణంగా తయారుచేసుకునేవారికి, సదా స్వయం యొక్క జీవితంలో గుణాలను ప్రత్యక్షం చేసి ఇతరులను గుణవంతులుగా తయారుచేసేవారికి, సదా అఖండ మహాదాని, మహా సహయోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter